VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దిన పత్రిక
హైదరాబాద్
మంగళవారం 28.04.2026
సంపుటి: 07 సంచిక: 323
పేజీలు: 12 వెల: రూ. 5/
Velthuru Newspaper
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA I ANDHRA PRADESH



## యుద్ధంపై భిన్న ప్రకటనలు

- ఇరాన్‌పై సైనికంగా పైచేయి సాధించామని అమెరికా ప్రకటన
- అమెరికాకూ గణనీయ నష్టం జరిగినట్లు అంతర్జాతీయ కథనాలు
- గల్ఫ్ ప్రాంతంలో అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతీకార దాడులు
- రాడార్ వ్యవస్థలు, రన్‌వేలు, కమాండ్ కేంద్రాలపై లక్ష్యంగా దాడులు
- పాత యుద్ధ విమానాలతో ఇరాన్ దాడులు చేయడం తో భారీ నష్టం
- నష్టాల వివరాలపై అమెరికా పారదర్శకతపై విమర్శలు
- యుద్ధ ఖర్చులు భారీగా పెరుగుతున్నట్లు అంచనాలు
- కాల్పుల విరమణ తాత్కాలికమేనా అన్నదానిపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన

2

# బెంగాల్‌లో అధికారంలోకి వస్తున్నాం

- చివరి ప్రచార సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- మళ్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి వస్తానని ప్రకటన
- మే 4న ఫలితాల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు
- ప్రజల అపూర్వ స్పందనపై ఆనందం వ్యక్తం
- రెండు కిలోమీటర్ల దూరం వరకూ ప్రజల తరలివచ్చిన తీరుపై వ్యాఖ్యలు
- పార్టీ కార్యకర్తగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని స్పష్టం
- మహిళల భద్రత, అభివృద్ధి అంశాలపై హామీలు

పశ్చిమ బెంగాల్ వెలుతురు ఏప్రిల్ 27:

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారానికి నేడు ముగింపు పలికిన సందర్భంగా నిర్వహించిన భారీ సభలో పాల్గొన్న ఆయన, ప్రజల స్పందనను చూస్తుంటే విజయం తమదేనని స్పష్టంగా తెలుస్తోందన్నారు. మళ్లీ ఈ రాష్ట్రానికి వచ్చేది భాజపా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికేనని ఆశాభావం వ్యక్తం చేశారు. బెంగాల్‌లోని బ్యారక్ పోర్ లో నిర్వహించిన సభలో మాట్లాడిన ప్రధానమంత్రి, మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటామని తెలిపారు. ప్రజలందరికీ మిఠాయిలు పంచుతూ విజయోత్సవాలు ..మిగతా 2లో



2

# సంక్షోభంలో వ్యవసాయ రంగం



- రైతుల పరిస్థితి దిగజారింది
- ధాన్యం కొనలేని స్థితిలో ప్రభుత్వం: కేసీఆర్
- ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శ
- మార్కెట్ యార్డుల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యాఖ్య
- తెలంగాణపై విమర్శలు వస్తున్నా ఎంపీలు స్పందించడం లేదని ఆగ్రహం
- తేజస్వి సూర్య వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ మౌనం దురదృష్టకరం
- బీఆర్ఎస్ ఎంపీలు ఉంటే లోక్‌సభలో రణరంగం

వెలుతురు, హైదరాబాద్ ఏప్రిల్ 27:

రాష్ట్రంలో రైతుల పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన పార్టీ నాయకులతో మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు ఆందోళనకరంగా ఉన్నాయని పేర్కొన్న కేసీఆర్, రైతులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన సమయంలో చేతులు ఎత్తేసిందని ఆరోపించారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని అమలు చేయలేకపోతుందని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మార్కెట్ యార్డుల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోయినా కొనుగోలు ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండటంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణపై ఇతర రాష్ట్రాలకు చెందిన నాయకులు అనవసర వ్యాఖ్యలు చేస్తున్నా అధికార పార్టీలకు చెందిన ఎంపీలు స్పందించడం లేదని కేసీఆర్ మండిపడ్డారు. ముఖ్యంగా తేజస్వి సూర్య తెలంగాణపై ..మిగతా 2లో



## తెలంగాణలో పెట్రోల్ కష్టాలు

11

- బంకుల వద్ద వాహనదారుల బారులు
- నో స్టాక్ బోర్డులతో భయాందోళనలు
- హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో తీవ్ర కొరత
- పెట్రోల్, డీజిల్ కోసం గంటల తరబడి క్యూ
- వ్యవసాయ పనులపై డీజిల్ కరువు ప్రభావం
- సిఎన్‌జి కోసం ఆటో డ్రైవర్ల తిప్పలు
- నిల్వలు ఉన్నాయంటున్న పౌర సరఫరాల శాఖ
- అపోహలు నమ్మవద్దని అధికారుల విజ్ఞప్తి
- సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:

తెలంగాణ వ్యాప్తంగా ఇంధన కొరత సామాన్య ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో గత రాత్రి నుంచి పెట్రోల్, డీజిల్ నిల్వలు నిండుకున్నాయి. ముఖ్యంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన రహదారులపై ఉన్న బంకులు 'నో స్టాక్' బోర్డులు పెట్టడంతో వాహనదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, అత్యవసర పనులపై బయటకు వచ్చే వారు ఇంధనం దొరకక సతమతమవుతున్నారు. స్టాక్ ఉన్న ఒకట్రెండు బంకుల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. గంటల తరబడి ..మిగతా 2లో

## బీజేపీలోకి ఏడుగురు ఆప్ ఎంపీలు

11

- రాజ్యసభ ఛైర్మన్ కీలక నిర్ణయం
- బీజేపీ గూటికి రాఘవ్ చడ్డా బృందం
- 113కు పెరిగిన కమలం బలం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

# బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు

- కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ కోరతామని ప్రకటన
- కోర్టు తీర్పు ప్రతిపక్షాలకు ఊరట కాదు.. ప్రభుత్వానికే విజయం
- రాష్ట్రంలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీబీఆర్ఎస్ కూటమి మధ్యే పోరు
- ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్ కేసుల్లో దోషులెవరైనా వదిలేది లేదు
- కొత్త పార్టీలకు చోటు లేదు.. ఉన్న పార్టీలే కనుమరుగవుతున్నాయి
- పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం అభివృద్ధికి ఆదేశాలు
- కేసీఆర్ విశ్రాంతి తీసుకుంటున్న నేత.. వ్యక్తిగత ద్వేషం లేదు

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:

తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శాసనమండలిలో నూతన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం అనంతరం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్ చాట్‌లో ఆయన ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీ ఉనికిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆ పార్టీని ఒక 'సచ్చిన శవం'తో పోల్చారు. ఏ లక్ష్యంతోనైతే ఆ పార్టీ పుట్టిందో ఆ అవసరం ఇప్పుడు తీరిపోయిందని, ఇకపై దానికి రాజకీయ భవిష్యత్తు లేదని స్పష్టం చేశారు. పదేళ్ల అధికార గర్వంతో కల్వకుంట్ల కుటుంబం ప్రజలకు దూరమైందని, అందుకే ప్రజలు వారిని తిరస్కరించారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కొత్త పార్టీ పెట్టాల్సిన అవసరం లేదని, అసలు ఉన్న బీఆర్ఎస్ పార్టీనే నిలబడుతుందా లేదా అనే స్థితిలో ఉందని సెటైర్లు వేశారు. భవిష్యత్తులో తెలంగాణ రాజకీయం కాంగ్రెస్ కూటమి మరియు బీజేపీబీఆర్ఎస్ అంతర్గత కూటమి మధ్యే సాగుతుందని జోస్యం చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణను అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నాలను ముఖ్యమంత్రి తిప్పికొట్టారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు ద్వారా ప్రభుత్వ విధానం సరైనదేనని వెల్లడైందని ఆయన పేర్కొన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నియామకాన్ని చట్టవిరుద్ధమని చెప్పడానికి కోర్టు నిరాకరించిందని, ప్రభుత్వం ..మిగతా 2లో



2

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

తెలంగాణ భవన్‌లో పార్టీ జెండా ఎగురవేసిన కేటీఆర్

- కేసీఆర్ పదేళ్ల పాలనపై కేటీఆర్ ప్రశంసలు
- 14 ఏళ్ల ఉద్యమ ఫలితమే ప్రత్యేక రాష్ట్రం అని వెల్లడి
- కాంగ్రెస్, బీజేపీ పాలనపై తీవ్ర విమర్శలు
- రాష్ట్ర అభివృద్ధి దెబ్బతింటోందని ఆరోపణలు

## నేడే గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన

- విశాఖ సాగర తీరంలో రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడి
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన

11



## ఆయిల్ కంపెనీలు నిరంతరం పని చేయాలి

- సీఎం చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు
- బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు
- పెట్రో ఉత్పత్తుల సరఫరాపై సమీక్షకు టెలీకాన్ఫరెన్స్
- ప్రతి మూడు గంటలకు నివేదిక ఇవ్వండి
- అపోహలు రాకుండా చర్యలు తీసుకోండి
- మీడియా, సామాజిక మాధ్యమాల వార్తలపై స్పందన అవసరం
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా సరఫరా

11




## ఇందిరమ్మ ఇండ్లు మరింత వేగవంతం చేసే దిశగా

- జిల్లా కలెక్టర్లకు మరిన్ని అధికారాలు
- దరఖాస్తు ఎప్పుడు చేసుకున్నాఅర్హత ఉంటే ఇల్లు ఇస్తాం
- ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ
- ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులు
- సాదాబైనామాలపై ఆర్డీవోలదే తుది నిర్ణయం

11

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

- మండలిలో కోదండరాం, అజారుద్దీన్‌ల ప్రమాణం
- ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చేతుల మీదుగా కార్యక్రమం

11





## అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి జూపల్లి

11

- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి
- రవాణాకు లారీల కొరత లేకుండా చూడాలని అధికారులకు ఆదేశం




## మిజోరాం అభివృద్ధిపై ప్రతిపాదనలు పంపండి

- సరిహద్దుల వద్ద నిఘాను మరింత కట్టుదిట్టం చేయండి
- డ్రగ్స్, ఆయుధ ఆక్రమ రవాణాను పూర్తిగా నియంత్రించండి
- ఆయిల్ పాం, టూరిజం రంగాలపై ద్రుష్టి సారించండి
- రోడ్డు, రైల్వే, ఎయిర్, టెలికమ్యూనికేషన్ కనెక్టివిటీ పెంపు ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి

2

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:
తెలంగాణ రాజకీయాల్లో మరోసారి బీఆర్ఎస్ శక్తిసామర్థ్యాలను ప్రదర్శించేలా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పదేళ్లపాటు సాగిన బీఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టారని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పుట్టుక తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఆ ఉద్యమ స్ఫూర్తిని మళ్లీ ప్రజల్లో నింపాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**ఉద్యమం నుంచి అధికారానికి**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు 14 సంవత్సరాలపాటు కేసీఆర్ నిరంతర పోరాటం చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ సాధన కోసం అనేక త్యాగాలు జరిగాయని, వేలాది మంది ఉద్యమకారుల కృషి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆ ఉద్యమ స్ఫూర్తినే బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి దిశగా మలిచామని వివరించారు.పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం, పారిశ్రామిక రంగం, ఐటీ, మౌలిక వసతుల అభివృద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని కేటీఆర్ చెప్పారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయని ఆయన తెలిపారు.

**కాంగ్రెస్, బీజేపీపై విమర్శలు**

ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై స్పందించిన కేటీఆర్ కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ రెండు పార్టీల పాలనలో తెలంగాణ అభివృద్ధి దెబ్బతింటోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అదే విధంగా బీజేపీ రాష్ట్ర ప్రయోజనాలను విస్మరిస్తోందని విమర్శించారు. తెలంగాణకు స్వయంప్రతిపత్తి, అభివృద్ధి సాధించాలంటే బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాల్సిందేనని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకునే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు.

**మళ్లీ అధికారమే లక్ష్యం**

భవిష్యత్తు రాజకీయ కార్యాచరణపై కేటీఆర్ స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమని ప్రకటించారు. ఇందుకోసం గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలు సూచించాలని సూచించారు. పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.

**పార్టీ పునరంకిత భావం**

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ పునరంకిత భావంతో ముందుకు సాగుతుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు.తెలంగాణను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పార్టీ మరింత శక్తివంతంగా పనిచేస్తుందని తెలిపారు.

**కార్యకర్తలకు దిశానిర్దేశం**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. సోషల్ మీడియా నుంచి గ్రామస్థాయి సమావేశాల వరకు అన్ని వేదికల్లో పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను పరిష్కరించే విధంగా పని చేయాలని చెప్పారు. పార్టీపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత పెంచేందుకు కృషి చేయాలని కోరారు.

**అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి**

తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టేందుకు బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన ప్రాజెక్టులను కేటీఆర్ ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డాయని పేర్కొన్నారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించాలంటే బీఆర్ఎస్‌కు మరో అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్ మాత్రమే సరైన ప్రత్యామ్నాయం అని ఆయన అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు పార్టీ భవిష్యత్తు కార్యాచరణకు దిశానిర్దేశం చేసినట్లుగా భావించవచ్చు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రజల్లో నింపుతూ, అభివృద్ధి అజెండాతో ముందుకు సాగాలని పార్టీ నిర్ణయించుకున్నట్లు ఆయన ప్రసంగం స్పష్టం చేసింది.రాష్ట్ర రాజకీయాల్లో మళ్లీ బీఆర్ఎస్ కీలక పాత్ర పోషించాలనే సంకల్పాన్ని కేటీఆర్ స్పష్టంగా వెల్లడించారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలపై విమర్శలు చేస్తూనే ప్రజల మద్దతుతో తిరిగి అధికారంలోకి రావాలన్న లక్ష్యాన్ని ఆయన ముందుంచారు.ఈ నేపథ్యంలో తెలంగాణ రాజకీయాల్లో రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కార్యాచరణ, వ్యూహాలు ఎలా ఉండబోతాయన్నది ఆసక్తికరంగా మారింది.

# మిజోరాం అభివృద్ధిపై ప్రతిపాదనలు పంపండి

మిజోరాం వెలుతురు ఏప్రిల్ 27:
పర్వత వాసుల నిలయమైన మిజోరాం రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు సిద్దంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం నిధులను ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా రోడ్డు, రైల్వే, ఎయిర్, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదనలు పంపాలని కోరారు. ముఖ్యంగా బంగ్లాదేశ్, మయన్మార్ దేశాలతో మిజోరాం 722 కి.మీల సరిహద్దు కలిగి ఉన్నందున, ఆయా దేశాల సరిహద్దుల నుండి మిజోరాం మీదుగా డ్రగ్స్, అక్రమ ఆయుధాల సరఫరా జరుగుతున్నట్లు సమాచారం ఉందన్నారు. డ్రగ్స్, అక్రమ ఆయుధాలు దేశం లోపలికి రాకుండా ఉక్కుపాదం మోపేలా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా మిజోరాం విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తొలుత మిజోరాం రాష్ట్ర సచివాలయానికి వెళ్లి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీజీపీతోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో హోంసహా కేంద్ర మంత్రిత్వ శాఖలకు సంబంధించి అమలవుతున్న కార్యక్రమాలపై ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలు తీరు, ఎదురవుతున్న అడ్డంకులు, అధిగమించేందుకు కేంద్రం పక్షాన చేపట్టాల్సిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. 10 లక్షలకుపైగా జనాభా కలిగిన మిజోరాం స్థూల జాతీయోత్పత్తిలో 0.1 శాతం మాత్రమే వాటా కలిగి ఉందని, రాష్ట్రంలో 85.41 శాతం అటవీ భూమితో దేశంలో అత్యధిక అటవీ కలిగిన ప్రాంతమని, రాష్ట్ర భౌగోళిక ప్రాంతంలో 57 శాతం వెదురు అడవులతో కప్పబడి ఉందని అధికారులు తెలిపారు. 98.02 శాతం అక్షరాస్యతతో ముందంజలో ఉందన్నారు. రోడ్డు, రైలు కనెక్టివీటీ ఆశించిన



స్థాయిలో లేకపోవడంతో వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, పర్యాటకుల రాక ఇబ్బందిగా మారిందని తెలిపారు. ప్రకృతి అందాలు, సాంస్కృతిక మిజోరాం సొంతమని, రోడ్డు, రవాణా సౌకర్యాలు మెరుగుపరిస్తే పర్యాటక రంగం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా ద్వారా ఆదాయాన్ని సమకూర్చవచ్చని వివరించారు. ఆయిల్ పాం, సరిహద్దు గ్రామాల అభివృద్ధి, విద్య, వైద్యం, హోం శాఖలపై కేంద్ర మంత్రి ప్రత్యేకంగా ఆరా తీశారు. 2026 నాటికి మొత్తం 3.28 లక్షల హెక్టార్లలో ఆయిల్ పాంను సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ నేటి వరకు 2400 హెక్టార్లలో మాత్రమే సాగవుతుండటంప్ల కేంద్ర మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వెదురు, ఆయిల్ పాం, హ్యాండ్లూం ఉత్పత్తులతో చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని ఎంతో మందికి ఉపాధి కల్పించడంతోపాటు రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలున్నప్పటికీ... ఆ దిశగా ఆశించిన స్థాయిలో పురోగతి కన్పించడం లేదని తెలిపారు. అధికారుల విజ్ఞప్తి మేరకు మిజోరాంలో రోడ్డు, రైలు, ఎయిర్, టెలికమ్యూనికేషన్ కనెక్టివిటీ పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని చెప్పిన కేంద్ర మంత్రి అందుకోసం శాస్త్రీయ ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సూచించారు. సమీక్ష అనంతరం మిజోరాం గవర్నర్ లెఫ్టినెంట్ కల్నల్ వీకే సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మిజోరాం అభివృద్ధి, కేంద్ర పథకాల అమలు తీరుపై కాసేపు చర్చించారు. అంతకుముందు మిజోరాం రాష్ట్ర పోలీసులకు డీజీపీ ఇచ్చిన తేనీటి విందులో పాల్గొన్నారు.

# బెంగాల్‌లో అధికారంలోకి వస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తామని పేర్కొన్నారు. అదే ఉత్సాహంతో నేడు తాను ఇక్కడి నుంచి వెళ్తున్నానని, ప్రజల ఆశీర్వాదమే తమకు బలమని అన్నారు.ప్రచారానికి చివరి రోజు ప్రజల నుంచి వచ్చిన స్పందన తనను ఎంతో ఆనందానికి గురిచేసిందని మోదీ తెలిపారు. తాను హెలిప్యాడ్ వద్ద దిగినప్పటి నుంచి దాదాపు రెండు కిలోమీటర్ల దూరం వరకూ రహదారి ఇరువైపులా ప్రజలు నిలబడి స్వాగతం పలికారన్నారు. వేలాదిమంది తనను ఆశీర్వదించడానికి వస్తారని తాను ఊహించలేదని, ఈ ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత భాజపాలో ఒక సాధారణ కార్యకర్తగా పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా నిర్వర్తించానని ప్రధాని వివరించారు. ఎన్నికల బాధ్యతలు స్వీకరించడం కూడా అదే క్రమంలో భాగమని చెప్పారు. తనకు వ్యక్తిగతంగా కుటుంబం అంటూ ఏదీ లేదని, దేశ ప్రజలే తన కుటుంబమని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలే తనకు ప్రేరణగా ఉంటాయని పేర్కొన్నారు.గత నాలుగు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నానని మోదీ చెప్పారు. ప్రతి రాష్ట్రం, ప్రతి ప్రాంతం తనకు ప్రత్యేక అనుభూతిని కలిగించిందన్నారు. ఎన్నికల సందర్భంగా నిర్వహించే రహదారి ప్రదర్శనలను తాను పుణ్యయాత్రలుగా భావిస్తానని పేర్కొన్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలు తెలుసుకోవడం తనకు ఒక ఆధ్యాత్మిక అనుభూతిలా ఉంటుందని తెలిపారు. ఇదే సమయంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తృణముల్‌పై ప్రధాని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చిన ఈ పార్టీ ఇప్పుడు తన అసలు సిద్ధాంతాలను విస్మరించిందని ఆరోపించారు. "మామాటిమనుష్" అనే నినాదంతో ప్రజలను ఆకర్షించిన నేతలు ఇప్పుడు ఆ నినాదాన్నే ప్రస్తావించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి తృణమూల్ నేతలు వ్యక్తిగత దూషణలు, బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని మోదీ మండిపడ్డారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం ఇప్పుడు విమర్శలతో తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళల భద్రత అంశంపై ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. తృణమూల్ పాలనలో మహిళలపై దాడులు పెరిగాయని, నేరస్థులు నిర్భయంగా తిరుగుతున్నారని అన్నారు. ఇది అత్యంత ఆందోళనకర పరిణామమని, సమాజంలో భయభ్రాంతులను కలిగిస్తోందన్నారు. భాజపా అధికారంలోకి వచ్చిన వెంటనే నిందితులపై కఠిన చర్యలు తీసుకుని శిక్షిస్తామని హామీ ఇచ్చారు.అలాగే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు మోదీ తెలిపారు. పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ప్రధాని వ్యాఖ్యానించారు. ఈసారి ఎన్నికల్లో వారు స్పష్టమైన తీర్పు ఇస్తారని, భాజపాకు అవకాశం కల్పిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో పారదర్శక పాలనను అందిస్తామని తెలిపారు.మొత్తంగా బెంగాల్ ఎన్నికల ప్రచారానికి ముగింపు పలికిన నేపథ్యంలో ప్రధాని మోదీ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఫలితాలపై ఉత్కంఠ నెలకొన్న ఈ సమయంలో ఆయన వ్యక్తం చేసిన ధీమా, విమర్శలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# సంక్షోభంలో వ్యవసాయ రంగం

(మొదటి పేజీ తరువాయి)

చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు. అలాంటి వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఒక్కమాట మాట్లాడకపోవడం విచారకరమని అన్నారు. "తెలంగాణ గౌరవం దెబ్బతింటుంటే మౌనం పాటించడం సరికాదు" అని ఆయన వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని కేసీఆర్ పేర్కొన్నారు. "మా ఎంపీలు ఉంటే సభలోనే రణరంగం సృష్టించేవాళ్లు. తెలంగాణపై ఎవరైనా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేవాళ్లం కాదు" అని స్పష్టం చేశారు. రాష్ట్ర గౌరవాన్ని కాపాడటంలో తమ పార్టీ ఎప్పుడూ రాజీ పడలేదని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై వచ్చిన విమర్శలపై కూడా కేసీఆర్ స్పందించారు. రాజ్యసభలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. ఆ వ్యాఖ్యలకు స్పందిస్తూ మాజీ మంత్రి సురేష్‌రెడ్డి గట్టిగా ఖండించారని పేర్కొన్నారు. కాళేశ్వరం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును రాజకీయ విమర్శలకు గురి చేయడం సరికాదని అన్నారు.
రాష్ట్ర విభజన సమయంలో హైదరాబాద్ విషయంలో తాను ఎలాంటి రాజీ పడలేదని కేసీఆర్ మరోసారి స్పష్టం చేశారు. ఆ సమయంలో సోనియా గాంధీ పలుమార్లు రాజీ ప్రతిపాదనలు చేసినా తాను అంగీకరించలేదని చెప్పారు. "హైదరాబాద్ విషయంలో రాజీ పడాలని ఎన్నో సార్లు చెప్పారు. కానీ నేను ఎప్పుడూ ఒప్పుకోలేదు. అది నా చిత్తశుద్ధి, తెలంగాణపై ఉన్న ప్రేమ" అని ఆయన పేర్కొన్నారు.
తెలంగాణ రాష్ట్రం సాధనలో బీఆర్ఎస్ పార్టీ పోషించిన పాత్రను గుర్తుచేసిన కేసీఆర్, రాష్ట్ర గౌరవాన్ని కాపాడటం తమ బాధ్యతగా భావించామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే ధోరణిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీకి తావు లేదని ఆయన అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని సూచించారు. అలాగే మార్కెట్ యార్డుల్లో సరైన సౌకర్యాలు కల్పించాలని, మద్దతు ధరలు అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో పాలన గందరగోళంగా మారిందని కేసీఆర్ విమర్శించారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టకుండా రాజకీయ ప్రచారాలకే పరిమితమైందని అన్నారు. రైతులు, పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి దిశలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడంలో విఫలమైందని కేసీఆర్ పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో తీసుకున్న నిర్ణయాలు రైతులకు నష్టంగా మారుతున్నాయని చెప్పారు. రైతు బంధు, రైతు బీమా వంటి పథకాల అమలు విషయంలో కూడా స్పష్టత లేదని విమర్శించారు. మొత్తంగా రాష్ట్రంలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే మార్పు తీసుకురావాలని కేసీఆర్ సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ గౌరవాన్ని కాపాడటంలో ఎప్పుడూ ముందుండే పార్టీగా బీఆర్ఎస్ నిలుస్తుందని ఆయన తెలిపారు.

# బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసిన జీవో యధాతథంగా కొనసాగుతుందని గుర్తు చేశారు. కేవలం నిబంధనల ప్రకారం నోటీసులు ఇవ్వాలని మాత్రమే కోర్టు సూచించిందని, ఇది కేసీఆర్ లేదా హరీష్ రావుకు లభించిన విజయం కాదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై తక్షణమే సీబీఐ విచారణ జరగాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తాము త్వరలోనే ఢిల్లీకి వెళ్లి సీబీఐ డైరెక్టర్‌ను కలిసి పూర్తి వివరాలు అందజేస్తామని, కేంద్రం స్పందించకపోతే తదుపరి కార్యాచరణ సిద్ధం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్ కేసులపై ముఖ్యమంత్రి నిక్కచ్చిగా మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రస్తుతం హైకోర్టు పర్యవేక్షణలో ఉందని, బాధ్యులైన ప్రతి ఒక్కరి స్టేట్‌మెంట్లను రికార్డ్ చేస్తున్నామని తెలిపారు. ఈ విచారణలో ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, త్వరలోనే అన్ని విషయాలు బయటకు వస్తాయని వెల్లడించారు. ఫార్ములా ఈ రేస్ నిధుల మళ్లింపులో నిబంధనలు ఉల్లంఘించినందుకే ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌పై చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. అలాగే హైడ్రా ద్వారా అక్రమ కట్టడాల కూల్చివేతలో ప్రభుత్వం వెనక్కి తగ్గదని, ఐలాపూర్‌లో బీఆర్ఎస్ నాయకుడి అక్రమ కట్టడాన్ని కూల్చడమే తమ చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌తో లోపాయికారీ ఒప్పందాలు పెట్టుకుని కాళేశ్వరంపై ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని, బండి సంజయ్ వంటి వారు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ శాసనసభ ప్రాంగణాన్ని దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం తరహాలో అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ కేవలం కార్యాలయంగా మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధుల హుందాతనాన్ని ప్రతిబింబించేలా ఉండాలని సూచించారు. సభ్యులకు తగినంత ప్రైవసీ, భద్రత కల్పించడంతో పాటు పబ్లిక్ గార్డెన్‌లో వారి కోసం ప్రత్యేకంగా క్లబ్, వాకింగ్ ట్రాక్, క్రీడల సదుపాయాలు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల నాటికి సెంట్రల్ హాల్ పనులు పూర్తి కావాలని డెడ్‌లైన్ విధించారు. చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం కలగకుండా ఆధునిక మార్పులు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. కేసీఆర్ తన రాజకీయ ప్రత్యర్థి మాత్రమేనని, ఆయనపై వ్యక్తిగత ద్వేషం లేదని చెబుతూనే.. కేసీఆర్ విశ్రాంతి తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.



# యుద్ధంపై భిన్న ప్రకటనలు

- **ఇరాన్‌పై సైనికంగా పైచేయి సాధించామని అమెరికా ప్రకటన**
- **అమెరికాకూ గణనీయ నష్టం జరిగినట్లు అంతర్జాతీయ కథనాలు**
- **గల్ఫ్ ప్రాంతంలో అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతీకార దాడులు**
- **రాడార్ వ్యవస్థలు, రన్‌వేలు, కమాండ్ కేంద్రాలపై లక్ష్యంగా దాడులు**
- **పాత యుద్ధ విమానాలతో ఇరాన్ దాడులు చేయడం తో భారీ నష్టం**
- **నష్టాల వివరాలపై అమెరికా పారదర్శకతపై విమర్శలు**
- **యుద్ధ ఖర్చులు భారీగా పెరుగుతున్నట్లు అంచనాలు**
- **కాల్పుల విరమణ తాత్కాలికమేనా అన్నదానిపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన**

అమెరికా వెలుతురు ఏప్రిల్ 27:
అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న సైనిక ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలకు కారణమవుతున్నాయి. ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతున్నప్పటికీ, ఈ పరిస్థితి ఎంతకాలం కొనసాగుతుందన్నదానిపై స్పష్టత కనిపించడం లేదు. యుద్ధం పూర్తిగా ముగిసే అవకాశాలున్నాయా, లేక మళ్లీ ఘర్షణలు చెలరేగుతాయా అన్న ప్రశ్నలకు ఇంకా ఖచ్చితమైన సమాధానం లభించలేదు. దౌత్య చర్చలు ప్రారంభమవుతాయా అన్న అనుమానాలు కూడా కొనసాగుతున్నాయి.ఈ యుద్ధంలో తాము సైనికంగా పైచేయి సాధించామని అమెరికా వర్గాలు ప్రకటిస్తున్నాయి. ఇరాన్‌పై జరిగిన దాడులతో వారి రక్షణ వ్యవస్థలను గణనీయంగా దెబ్బతీశామని, దాంతో వారు చర్చలకు రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని అగ్రరాజ్యం చెబుతోంది. అయితే దీనికి భిన్నంగా అంతర్జాతీయ మాధ్యమాల్లో వెలువడుతున్న కథనాలు మరో కోణాన్ని చూపిస్తున్నాయి. అమెరికాకు కూడా గణనీయమైన నష్టం జరిగినట్లు, అధికారికంగా వెల్లడిస్తున్న దానికంటే పరిస్థితి తీవ్రమైందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై సంయుక్తంగా దాడులు ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ దాడులు ప్రధానంగా ఇరాన్ సైనిక స్థావరాలు, వ్యూహాత్మక కేంద్రాలు, ఆయుధ నిల్వ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని జరిగాయి. దీనికి ప్రతీకారంగా ఇరాన్ గల్ఫ్ ప్రాంతంలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలపై దాడులు ప్రారంభించింది. టెహ్రాన్ వ్యూహాత్మకంగా స్పందిస్తూ కమాండ్ కేంద్రాలు, ఆయుధ నిల్వ కేంద్రాలు, యుద్ధ విమానాలు నిల్వ చేసే ప్రదేశాలు, రన్‌వేలు, రాడార్ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుంది.ప్రత్యేకంగా గమనించదగ్గ అంశం ఏమిటంటే, అమెరికాకు అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలు ఉన్నప్పటికీ, ఇరాన్ తన వద్ద ఉన్న పాత తరహా ఎఫ్5 యుద్ధ విమానాలను వినియోగించి దాడులు జరిపినట్లు సమాచారం. ఈ పరిణామం అమెరికా రక్షణ వ్యవస్థల సామర్థ్యంపై ప్రశ్నలు రేకెత్తించింది. సాంకేతికంగా అధునాతనమైన దేశం అయినప్పటికీ, ఇలాంటి దాడులను పూర్తిగా అడ్డుకోలేకపోవడం వ్యూహాత్మక లోపాలపై చర్చకు దారి తీసింది. ఇరాన్ దాడుల్లో అమెరికాకు జరిగిన నష్టంపై పూర్తి వివరాలు ఇంకా వెలుగులోకి రాలేదు. అధికారికంగా ప్రకటించిన సమాచారం పరిమితంగానే ఉంది. ఈ నేపథ్యంలో అమెరికా అంతర్గత రాజకీయాల్లో కూడా చర్చలు మొదలయ్యాయి. ముఖ్యంగా మాజీ అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వంలోని వర్గాలు ఈ అంశంపై పూర్తి పారదర్శకత లేకపోవడంపై విమర్శలు ఎదుర్కొంటున్నాయి. సొంత పార్టీకి చెందిన కొంతమంది నేతలు కూడా ఈ విషయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి.కొన్ని వారాలుగా అమెరికా రక్షణ శాఖను పూర్తి వివరాలు వెల్లడించాలని కోరుతున్నప్పటికీ, ఇప్పటివరకు సమగ్ర నివేదిక బయటకు రాలేదు. ఇది పరిస్థితి తీవ్రతను దాచిపెట్టే ప్రయత్నమా అన్న అనుమానాలకు దారితీస్తోంది. మరోవైపు, యుద్ధ ఖర్చులు భారీగా పెరుగుతున్నాయని స్పష్టమవుతోంది. యుద్ధం ప్రారంభమైన మొదటి వారంలోనే అమెరికా సుమారు 11 బిలియన్ డాలర్ల మేర ఖర్చు చేసినట్లు అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఇది యుద్ధ తీవ్రతను సూచించే సూచికగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రక్షణ అవసరాల కోసం అదనంగా 200 బిలియన్ డాలర్లకు పైగా నిధులు కేటాయించాలని అమెరికా రక్షణ శాఖ పార్లమెంట్‌ను కోరినట్లు సమాచారం. ఇది సుమారు లక్షల కోట్ల రూపాయల సమానంగా ఉండటం గమనార్హం.ఇదిలా ఉండగా, యుద్ధానికి ముందుగానే అమెరికా రక్షణ వ్యయాన్ని గణనీయంగా పెంచే నిర్ణయం తీసుకుంది. ట్రంప్ ప్రతిపాదించిన 1.5 ట్రిలియన్ డాలర్ల రక్షణ బడ్జెట్ గత ఏడాదితో పోలిస్తే దాదాపు 50 శాతం ఎక్కువగా ఉంది. ఈ పెంపు యుద్ధ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నదేనని విశ్లేషకులు భావిస్తున్నారు.యుద్ధం కొనసాగించడానికి అయ్యే ఖర్చు ఒకవైపు ఉండగా, ఇప్పటికే జరిగిన నష్టాన్ని పూడ్చుకోవడానికి కూడా భారీగా నిధులు అవసరం అవుతాయని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. దెబ్బతిన్న సైనిక స్థావరాలు, రన్‌వేలు, రాడార్ వ్యవస్థలు, ఆయుధ నిల్వ కేంద్రాలను పునరుద్ధరించడానికి మరిన్ని బిలియన్ డాలర్లు అవసరమయ్యే అవకాశముంది. ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపే అంశంగా భావిస్తున్నారు.ఇక ఇరాన్ విషయానికి వస్తే, తాము కూడా అమెరికాకు గట్టి ప్రతిస్పందన ఇచ్చామని ప్రకటిస్తోంది. తమపై జరిగిన దాడులకు తగిన విధంగా ప్రతీకారం తీర్చుకున్నామని టెహ్రాన్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ సైనిక సామర్థ్యంపై అంతర్జాతీయ వేదికలపై చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతున్నప్పటికీ, ఇది తాత్కాలికమా లేక శాశ్వతమా అన్నది ఇంకా స్పష్టంగా తెలియడం లేదు. రెండు దేశాల మధ్య దౌత్య చర్చలు ప్రారంభమవుతాయా అన్నది కూడా అనిశ్చితిగానే ఉంది. అయితే అంతర్జాతీయ సమాజం మాత్రం ఈ ఘర్షణ మరింత విస్తరించకుండా ఉండాలని కోరుకుంటోంది.మొత్తంగా చూస్తే, అమెరికా-ఇరాన్ ఘర్షణ తాత్కాలికంగా నిశ్శబ్దంగా ఉన్నప్పటికీ, అంతర్గతంగా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. సైనిక, ఆర్థిక, రాజకీయ పరంగా ఈ యుద్ధం ప్రభావం విస్తృతంగా కనిపిస్తోంది. భవిష్యత్తులో పరిస్థితి ఏ దిశగా మారుతుందన్నది ప్రపంచ దేశాలు ఆతురతగా గమనిస్తున్నాయి.

# ఆ రోడ్డు పై ...నరకయాతనే...

- పెద్ద బావి నుండి మాటూరు వరకు పూర్తిగా ధ్వంసమైన బీటీ రోడ్డు..
- రోడ్డంతా బీటీ లేచిపోయి, కంకర తేలి భారీ రంధ్రాలు , గోతులు
- రోడ్డుపై అక్కడక్కడ ప్రమాదకరమైన భారీ రంధ్రాలు..
- ఈ రోడ్డుపై తరచుగా జరుగుతున్న ప్రమాదాలు... రాత్రిపూట మరి ఎక్కువగా ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు
- అనేక గ్రామాల ప్రజలు, రైతులు, చిరు వ్యాపారులు ప్రతినిత్యం ఈ రోడ్డుమీదు గానే ప్రయాణించక తప్పని పరిస్థితి...
- ఈ రోడ్డుపై ప్రయాణించాలంటేనే హడలిపోతున్న వాహనదారులు
- తరచుగా ప్రమాదాల బారిన పడుతున్న ఆటోలు , టూ వీలర్స్
- ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా పట్టించుకొని నూతన రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలని కోరుతున్న స్థానికులు





**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 27,(వెలుతురు న్యూస్ ):**

యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం మాటూరు గ్రామానికి వెళ్లే సుమారు రెండున్నర కిలోమీటర్ల బీటీ రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా పూర్తిగా ధ్వంసమై గ్రామస్తులకు ప్రయాణికులకు ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తోంది... రోడ్డుపై బీటీ లేచిపోయి, కంకర తేలి ఈ రోడ్డుపై భారీగా గోతులు పడడంతో తరచుగా పెద్ద ఎత్తున ప్రమాదాలు జరుగుతు న్నాయి. దాదాపు పూర్తిగా ధ్వంసమైన ఈ రోడ్డు పై ప్రయాణించే చుట్టుపక్కల గ్రామాల ప్రయాణికులు స్థానికులు , ఆయా గ్రామాల ప్రజలు ప్రతినిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు . ఈ రోడ్డుపై ప్రయాణించాలంటేనే హడలిపోతున్నారు . అనేక సంవత్స రాలుగా ఈ రోడ్డు పూర్తిగా దెబ్బతిని గ్రామస్తులు ప్రయాణికులు అవస్థలు పడుతున్న అధికారులు పట్టించుకో వడం లేదనే విమర్శలు ఉన్నాయి . స్థానిక మాటూరు, పెద్దబావి తదితర గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు అనేకమార్లు ఉన్నతాధికారుల దృష్టికి ఈ రోడ్డు దుస్థితి ని తీసుకెళ్లినా ఈ రోడ్డును బాగు చేసే ప్రయత్నం చేయ లేదని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్టూరు గ్రామం దాటిన తర్వాత పెద్దబావి గ్రామం ప్రా రంభానికి ముందు నుండి మొదలు మాటూరు గ్రామం వరకు సుమారు రెండున్నర కిలోమీటర్ల వరకు ఉన్న ఈ బీటీ రోడ్డు దాదాపుగా తునా తునకలైపోయింది. గతంలో మోట కొండూరు , వర్టూరు వరకు, అటు ఆలేరు నుండి వచ్చే మార్గంలో పలు గ్రామాల వరకు నూతనంగా బిటి రోడ్డు పనులు చేశారు. కానీ మూ టకొండూర్ మార్గం నుండి వచ్చే పె ద్దబావి గ్రామం మొదలు మాటూరు వరకు ఉన్న సుమారు రెండున్నర కిలోమీటర్ల వరకు ధ్వంసమైన రోడ్డుకు మాత్రం ఏళ్ల తరబడి మోక్షం లభించడం లేదు. గతంలో ఈ రోడ్డు నూతన నిర్మాణానికి అప్పట్లో సుమారు ఒక కోటి 35 లక్షల వరకు నిధులు మంజూరైనప్పటికీ అనివార్య కారణాల వల్ల టెండర్ నిర్వహించలే కపోవడం ఇతర అనేక కారణాల వల్ల ఆ నిధులు వెనక్కి వెళ్లి పోయాయి . దీంతో మళ్లీ ఈ రోడ్డును నూతనంగా వేయాలంటే ప్రభుత్వం నిధులు మంజూరు చేసి టెండర్ వేయాల్సి ఉంటుంది. గతంలో సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డు వరకు రెన్యువల్ చేసినప్పటికీ ప్రస్తుతం అది కూడా పూర్తిగా దెబ్బతింది. గతంలో దాదాపు 17 సంవత్సరాల క్రితం ప్ర స్తుత సర్పంచ్ జన్నె సిద్ధులు అప్పట్లో సర్పంచ్ గా ఉన్న సమయంలో వేసిన రోడే నేటికీ ఉంది. ఆ రోడ్డు ఇప్పటి వరకు తిరిగి మరమ్మతులకు గాని, నూతన రోడ్డు నిర్మాణానికి గాని నో చుకోవడం లేదు. ఇప్పటికైనా అధికా రులు ప్రభుత్వం స్పందించి పెద్దబావి నుండి మాటూరు వరకు ధ్వంసమైన సుమారు రెండున్నర కిలోమీటర్ల రోడ్డు స్థానంలో నూతన బిటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి , త్వరితగతిన నూతన బీటీ రోడ్డు వేయాలని స్థానికులు కోరుతున్నారు .

**అనేక గ్రామాలకు ఇదే దారి :**

మోటకొండూర్ వర్టూరు మీదుగా ఇటు పెద్ద బావి, శాకంపల్లి మాటూరు శర్బనాపురం ఇక్కుర్తి తదితర గ్రామాల మీదుగా ఆలేరుకు ప్రతినిత్యం రాకపోకలు కొనసాగి స్తుంటారు . ఇటువైపున మాటూరు, శాకంపల్లి, గొలనుకొండ, జీడికల్ , జనగాం వరకు వెళ్లే ప్రయాణికులు ఈ రోడ్డు మీదుగానే ప్రయాణిస్తుం టారు. ఇక్కడ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జీడికల్ రామాలయానికి వెళ్లాలంటే ఈ రోడ్డు మీదుగానే ప్రయాణించాల్సి ఉంటుంది. జీడికల్ రామాలయం ఉత్సవాలు జరిగినప్పుడు రామా లయానికి వెళ్లే మూటకొండూరు పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు ఈ రోడ్డు వెంట పెద్ద ఎత్తున ప్రయా ణిస్తుంటారు. దీంతో ఆ సమయంలో ఈ రోడ్ అంతా రద్దీగా ఉంటుంది. రోడ్డు పెద్ద ఎత్తున డామేజ్ కావడంతో ఆ సమయంలో గ్రామస్తులు భక్తులు అవస్థలు పడుతుంటారు. ఇటు యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరుకు, అటు జనగాం జిల్లా కేం ద్రానికి దారి తీసే ఈ రోడ్డు గత 17 సంవత్సరాలుగా మరమ్మతులకు నో చుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

**కనీస మరమ్మతులకు నోచుకోలేక :**

నూతన రోడ్డుకు నిధులు మంజూరు చేసి టెండర్లు పిలిచి రోడ్డు నిర్మాణం జరిగే వరకు చాలా సమయం పడుతుంది. కనీసం అప్పటివర కు అయినా తాత్కాలికంగా ఈ రోడ్డుకు మరమ్మతులు చేసి రెన్యువల్ చేయాలని పలువురు కోరుతున్నారు. కనీసం మరమ్మతులు కూడా చేయ లేకపోవడంతో ఈ రోడ్డుపై ఉన్న గోతులు, రంధ్రాలలో వాహనాలు అదుపుతప్పి పడిపోయి తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక సంవత్సరాలుగా ఈ రోడ్డు పూర్తిగా దెబ్బతిని ఉన్నా కనీస మరమ్మతులు చేసేందుకు కూడా అధికారులు ముందుకు రాలేదని పలువురు విమర్శిస్తున్నారు. పలుచోట్ల చాలా లోతుగా రంధ్రాలు, గొయ్యిలు పడి ఉండగా అక్కడ స్థానికులే చిన్నపాటి కర్రలు నాటి వాహనదారులు అటువైపు వెళ్ళకుం డా ప్రమాద హెచ్చరిక సంకేతాలు ఏర్పాటు చేశారు . నూతన రోడ్డు నిర్మాణం జరిగే వరకు ప్రస్తుతం ఈ రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులైన చేయాలని స్థానికులు కోరుతున్నారు. సాధ్యమైనంత త్వరగా ఇక్కడ నూతన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి టెండర్లు పిలవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రధాన గ్రామాల రోడ్లే ఇలా ఉంటే:**

అటువైపున ఆలేరు మున్సిపాలిటీ, మరోవైపున జనగాం జిల్లా కేంద్రం, కూత వేటు దూరంలో ప్రముఖ పుణ్య క్షేత్రం జీడికల్ రామాలయం ఇలా ప్రధాన గ్రామాలు, మేజర్ గ్రామపం చాయతీ మోటకొండూర్ తదితర పెద్ద గ్రామాలు ఉన్న ప్రాంతాలలోని రోడ్లు ఇలా అధ్వానంగా ఉంటే ఎలా ? అని పలువురు ప్రశ్నిస్తున్నారు . ఏళ్ల తరబడి రోడ్ల పరిస్థితి ఇలాగే కొనసా గుతోంది అని వారు ఆవేదన వ్యక్తం చే స్తున్నారు. నిత్యం వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు, ఆయా గ్రామాల కు వెళ్లే స్థానికులు ఇతర ప్రాంతాల ప్ర యాణికులతో రద్దీగా ఉండే ఈ రోడ్లు ఇలాగే దెబ్బతిని అస్తవ్యస్తంగా ఉంటే మునుముందు సమస్య మరింతగా ముదిరిపోయే ప్రమాదం లేకపోలేదు. ప్రధాన ప్రాంతాలకు దారి తీసే ఈ రోడ్లను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తూ, రెన్యువల్ చేస్తూ అవసరమైన చోట నూతన రోడ్లను నిర్మాణం చే యాల్సిన అవసరం ఉంది . ఇప్పటికై నా వర్టూర్ మాటూరు మధ్యలో ఉన్న రోడ్డు మరమ్మతులకు నోచుకుంటుం దని, ఇందుకోసం వెంటనే ప్రజా ప్రతి నిధులు అధికారులు నడుం బిగించా లని పలువురు కోరుతున్నారు.

**ఈసారైనా రోడ్డు నిర్మాణం జరిగేనా ? :**

గతంలో వర్టూరు, పెద్దబావి , మాటూరు మధ్యలో ఉన్న రోడ్డు మరమ్మతులకు, నూతన నిర్మా ణానికి నోచుకోలేదని, ప్రస్తుత ప్ర భుత్వం లోనైనా ఈ రోడ్డు నూతన రోడ్డుగా మారేనా ? అని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ ప్రాంత గ్రామాల జనాభా రోజురోజుకు పెరుగుతుంది. అందుకు తగ్గట్లుగా రోజంతా ఇక్కడి గ్రామాల రోడ్లు ప్రయాణికులతో రద్దీగా ఉంటున్నాయి. అందుకు అనుకూలంగా రోడ్డు సౌకర్యాలు కూడా ఆ స్థాయిలో పెరగాల్సి ఉన్న ప్పటికీ ఇంకా మారుమూల కుగ్రా మాలకు ఉన్నట్లుగానే సాదాసీదా రోడ్లు ఉండడం సరైనది కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. బాగా దెబ్బతిని కంకర లేచి గుంతలు పడి ఉన్న రోడ్లపైనే నేటికీ అనేక గ్రామాల ప్రజలు ప్రతినిత్యం ప్రయాణాలు చేయాల్సిన రావడంతో వారు ప్రతిరోజు పడరాని పాట్లు పడు తున్నారు. ఆయా గ్రామాల ప్రజలు వివిధ పనులు, వ్యాపారాల నిమిత్తం ఇటు మూటకొండూరు అటు ఆలేరు, జనగాం యాదగిరిగుట్ట , భువనగిరి ప్రాంతాలకు ఈ గ్రామాల నుండి ప్రతినిత్యం పెద్ద ఎత్తున ప్రజలు నిత్యం రాకపోకలు కొనసాగిస్తుం టారు. ప్రధానంగా టూ వీలర్స్, ఆటోలు, కార్లు, ట్రాలీల ద్వారా ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. చిరు వ్యాపారులు వ్యవసాయ ఉత్ప త్తులను అమ్ముకునేందుకు, ఇతర పనుల నిమిత్తం ప్రతినిత్యం ఇక్కడి గ్రామాల నుండి ఉదయం నుండి రాత్రి వరకు ప్రయాణాలు చేసే గ్రా మస్తులు పూర్తిగా దెబ్బతిన్న రోడ్లపై ప్రతిరోజు ప్రయాణాలు చేయలేక అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు , చిన్న పిల్లలు, గర్భిణీలు ఈ రోడ్లపై ప్రయాణించే సమయంలో నరకయాతన అనుభవిస్తున్నారు. వారి బాధను ఆవేదనను పట్టించు కునే వారే లేరని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ రోడ్ల దుస్థితిపై దృష్టి కేంద్రీకరించి నూతన రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకో వాలని పలువురు కోరుతున్నారు.

**ఎమ్మెల్యే సహకారంతో నూతన రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తా :**

పెద్దబావి నుండి మాటూరు వరకు సుమారు రెండున్నర కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా దెబ్బతింది. దాదాపు 17 సంవత్సరాల క్రితం నేను సర్పంచ్ గా ఉన్నప్పుడు వేసిన రోడే ప్రస్తుతం ఉంది. గతంలో ఈ రోడ్డుకు నిధులు మంజూరు అయినప్పటికీ టెండర్లు నిర్వహించక నిధులు వెనక్కి వెళ్ళాయి. ప్రస్తుతం ఈ రెండున్నర కిలోమీటర్ల రోడ్డు బీటీ , కంకర లేచిపోయి గుంతలు తేలి ప్రమాదకరంగా మారింది . ఈ సమస్యను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లి నూతన రోడ్డు నిర్మా ణానికి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తా. ప్రస్తుతానికి ఈ రోడ్డు తాత్కాలిక మరమ్మతుల కోసం అధికారులతో మాట్లాడి సమస్యను



జన్నె సిద్ధులు ( మాటూరు గ్రామ సర్పంచ్ )

ఎమ్మెల్యే సహకారంతో నూతన రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తా

పెద్దబావి నుండి మాటూరు వరకు సుమారు రెండున్నర కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా దెబ్బతింది. దాదాపు 17 సంవత్సరాల క్రితం నేను సర్పంచ్ గా ఉన్నప్పుడు వేసిన రోడే ప్రస్తుతం ఉంది. గతంలో ఈ రోడ్డుకు నిధులు మంజూరు అయినప్పటికీ టెండర్లు ని ర్వహించక నిధులు వెనక్కి వెళ్ళాయి. ప్రస్తుతం ఈ రెండున్నర కిలోమీట ర్ల రోడ్డు బీటీ , కంకర లేచిపోయి గుంతలు తేలి ప్రమాదకరంగా మారింది . ఈ సమస్యను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లి నూతన రోడ్డు నిర్మా ణానికి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తా. ప్రస్తుతానికి ఈ రోడ్డు తాత్కాలిక మరమ్మతుల కోసం అధి



**పుట్ట హనుమంత్ ( సీనియర్ జర్నలిస్టు )**

# భూగర్భ జల డ్రిల్లింగ్ డేటాపై ప్రాంతీయ వర్క్ షాప్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**

కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఉన్న కేంద్ర భూగర్భ జలాల బోర్డు (సీజీడబ్ల్యూబీ) దక్షిణ ప్రాంత విభాగం ఆధ్వర్యంలో "భూగర్భ జలాల డ్రిల్లింగ్ డేటా ప్రామాణీకరణ, జాతీయ జల భౌగోళిక ఆస్తిగా బోరు బావులను (డ్రిల్లింగ్) సంస్థాగతీకరించడం, డేటా సేకరణ" అంశంపై 2026 ఏప్రిల్ 28న హైదరాబాద్‌లో ఒక రోజు ప్రాంతీయ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నారు. భూగర్భజల అభివృద్ధి, డ్రిల్లింగ్ కార్యకలాపాలు, జల వనరుల నిర్వహణలో అనుభవమున్న వివిధ కీలక భాగస్వాములందరినీ ఒక్క వేదికపైకి చేర్చి... డ్రిల్లింగ్ డేటాను ప్రామాణీకరించాల్సిన ఆవశ్యకతపై చర్చించడం, జాతీయ ఆస్తిగా దాని దీర్ఘకాలిక విలువను గుర్తించడం ఈ వర్క్ షాప్ లక్ష్యం. దేశవ్యాప్తంగా తాగునీరు, సాగునీరు, పారిశ్రామిక రంగాల నీటి అవసరాలను తీర్చడంలో భూగర్భ జలాలు కీలక పాత్ర పోషిస్తాయి. వివిధ సంస్థలు చేపట్టే డ్రిల్లింగ్ కార్యకలాపాల ద్వారా భూగర్భ శిలాశాస్త్రం, జలస్తర లక్షణాలు, బావుల నిర్మాణం, దిగుబడి సామర్థ్యం, నీటి నాణ్యతపై ఎంతో విలువైన సమాచారం లభిస్తుంది. అయితే ఈ డేటాను చాలా వరకూ వివిధ విభాగాల్లో, విభిన్న విధానాల్లో నమోదు చేస్తున్నారు. శాస్త్రీయ విశ్లేషణ, ప్రణాళిక కోసం దీనిని పూర్తిగా ఉపయోగించడం లేదు. ప్రామాణికమైన డేటా నియమావళి లేకపోవడం వల్ల... డ్రిల్లింగ్ ద్వారా లభించే సమాచారాన్ని సమగ్ర భూగర్భ జల డేటాబేస్‌లతో ఏకీకృతం చేయడంలో పరిమితులు ఏర్పడుతున్నాయి. దీంతో ఆధారాల ప్రాతిపదికన నిర్ణయాలు తీసుకోవడంలో ఈ సమాచారం అంత ప్రభావవంతంగా ఉండడం లేదు. ఈ నేపథ్యంలో భూగర్భ జలాల డ్రిల్లింగ్ డేటా సేకరణ, ప్రమాణీకరణ, రిపోర్టింగ్ ప్రక్రియల్లో ఏకరూప ప్రమాణాలను నెలకొల్పాల్సిన తక్షణ ఆవశ్యకతపై ఈ వర్క్‌షాప్ ప్రధానంగా దృష్టి సారిస్తుంది. ప్రతి బోరు బావినీ (బోర్ హోల్) దేశ జల భౌగోళిక ఆస్తిగా పరిగణించాలన్న భావననూ ఈ వర్క్‌షాప్ స్పష్టం చేస్తుంది. దీనిని ఒక శాశ్వత శాస్త్రీయ రికార్డుగా గుర్తించడం ద్వారా... దీర్ఘకాలిక భూగర్భ జల అంచనా, జలస్తర చిత్రణ, వనరుల సుస్థిర నిర్వహణకు అది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇలాంటి డేటాను సంస్థాగతీకరించడం ద్వారా... ప్రాంతీయ, జాతీయ స్థాయుల్లో ఒక కేంద్రీకృత, పరస్పరానుసంధాన భూగర్భ జల సమాచార వ్యవస్థను రూపొందించడం సులభతరమవుతుంది.కొన్ని కీలక అంశాలపై ఈ వర్క్‌షాప్ ప్రధానంగా దృష్టి సారిస్తుంది. శిలాస్తర సంబంధిత డేటా ప్రామాణీకరణ, బావుల నిర్మాణ వివరాలు, పంపింగ్ పరీక్షల డేటా, జలస్తర ప్రమాణాలు వాటిలో ముఖ్యమైనవి. ఇవే కాకుండా బోరుబావుల భూభౌతిక సమాచారాన్ని ఏకీకృతం చేయడం, కచ్చితమైన సమాచారాన్ని సేకరించడం కోసం డిజిటల్ సాధనాల వినియోగం, డేటా ధ్రువీకరణ, నాణ్యత నియంత్రణ నియమావళి అమలుపైనా చర్చలు జరుగుతాయి. సమర్థంగా సమాచార మార్పిడిని, పరస్పర అనుసంధానాన్ని పెంపొందించేలా... ఒక జాతీయ భూగర్భ జల డ్రిల్లింగ్ డేటాబేస్ ఏర్పాటు కోసం విధాన రూపకల్పనపై కూడా వివిధ భాగస్వాముల మధ్య ఈ సదస్సులో చర్చలు నిర్వహిస్తారు. రాష్ట్ర భూగర్భ జల విభాగాలు, జల్ జీవన్ మిషన్ ఇంజినీర్లు, ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగం (పీహెచ్ఈడీ) అధికారులు, నీటిపారుదల శాఖ, వ్యవసాయ శాఖ ప్రతినిధులు, పొరుగు సేవల డ్రిల్లింగ్ కాంట్రాక్టర్లు/ఏజెన్సీలు సహా విస్తృత స్థాయిలో భాగస్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. వివిధ రంగాల అవసరాల కోసం భూగర్భ జలాల డేటాను రూపొందించడంలో, నిర్వహించడంలో, వినియోగించడంలో వీరంతా కీలక పాత్ర పోషిస్తారు. అనుభవాలను పంచుకోవడానికి, సవాళ్లను పరిష్కరించేందుకు, ఏకీకృత డేటా నిర్వహణ విధానం దిశగా అందరి పనితీరునూ ఏకతాటిపైకి తెచ్చేందుకు ఒక ఉమ్మడి వేదికను ఈ వర్క్‌షాప్ అందిస్తుంది. దేశంలో భూగర్భజల డేటా వ్యవస్థల బలోపేతం దిశగా ఈ ప్రాంతీయ వర్క్‌షాప్ కీలక ముందడుగు. అలాగే విస్తృత లక్ష్యాలైన సుస్థిర జల నిర్వహణ, జల భద్రతకు


మన జనాభా గణన
మన అభివృద్ధి

गृह मंत्रालय
भारत सरकार

(జనాభా గణన 2027 మొదటి దశ)
స్వీయ గణన(SE)పై సాధారణ ప్రశ్నలు మరియు వాటి సమాధానాలు (భాగం-1)

స్వీయ గణన అంటే ఏమిటి?
స్వీయ గణన అనేది ఒక ఆన్‌లైన్ ప్రక్రియ. దీనిలో మీరు గణన అధికారి కోసం వేచి ఉండకుండా, SE పోర్టల్(se.census.gov.in)లో మీ కుటుంబ వివరాలను మీరే స్వయంగా పూర్తిచేసి సమర్పించాలి.



- స్వీయ గణన తప్పనిసరా?
లేదు, ఇది ఒక అదనపు సౌకర్యం. మీరు దీన్ని చేయకపోతే, క్షేత్ర పర్యటన సమయంలో ఒక గణన అధికారి డేటాను సేకరిస్తారు.
- నేను ఏ భాషలోనైనా స్వీయ గణన చేయగలనా?
ఈ సౌకర్యం హిందీ, ఇంగ్లీష్ మరియు 14 భారతీయ భాషలలో అందుబాటులో ఉంది.
- స్వీయ గణన కోసం ఇంటర్నెట్ అవసరమా?
అవును, పోర్టల్‌ను యాక్సెస్ చేయడానికి ఇంటర్నెట్ అవసరం.
- నా సమాచారం సురక్షితమేనా?
అవును, డేటా అంతా సురక్షితంగా, గోప్యంగా ఉంచబడి ప్రభుత్వ సర్వర్‌లలో నిల్వ చేయబడుతుంది.
- SE ID అంటే ఏమిటి మరియు దాని ఉపయోగం ఏమిటి?
సమాచారాన్ని సమర్పించిన తర్వాత, మీకు ఒక ప్రత్యేకమైన 11 అంకెల SE ID (SMS/ఇమెయిల్ ద్వారా కూడా) లభిస్తుంది, దీనిని మీ ఇంటికి వచ్చే గణన అధికారికి తప్పనిసరిగా చూపించాలి.
- SE IDని మరచిపోతే ఏమవుతుంది?
పోర్టల్‌లో నమోదు చేసుకున్న మొబైల్ నంబర్‌ను ఉపయోగించి దీనిని పొందవచ్చు.
- స్వీయ గణన తర్వాత గణన అధికారి వస్తారా?
అవును, గణన అధికారి మీ ఇంటికి వచ్చి SE IDని ఉపయోగించి మీ వివరాలను ధృవీకరిస్తారు.
- నేను ఏవైనా పత్రాలను అప్‌లోడ్ చేసే అవసరం ఉందా?
ఏ పత్రాలనూ అప్‌లోడ్ చేయవలసిన అవసరం లేదు
- పోర్టల్‌లో సహాయం అందుబాటులో ఉందా?
పోర్టల్‌లో యూజర్ గైడ్, ఫ్లోచార్ట్‌లు, ట్యుటోరియల్ వీడియోలు, తరచుగా అడిగే ప్రశ్నలు (FAQs) మరియు టూల్‌టిప్‌లు ఉన్నాయి.

టోల్ ఫ్రీ-1855

మన బాధ్యతను నెరవేరుద్దాం, జనగణనలో పాల్గొందాం
CensusIndia2027

# ఫైల్ కదలాలంటే కప్పం కట్టాలా?

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలో దోపిడీ వ్యవస్థ మారదా..!

భారతదేశం సర్వసత్తాక సార్వభౌను దేశంగా ఆవిర్భవించి 78 ఏళ్ళు అవుతున్నసందర్భంగా ఆజాద్ కా అమృఎక ఉత్సవాలు జరుపుకున్నాం. జాతి చరిత్రలో 78 సంవత్సరాలు తక్కువేమి కాదు. మరి ఈ 78 ఏళ్లలో మనం ఏమి సాధించాం అన్నది సమీక్షించదు కొంటె మిగిలేది నిరాశ, నిర్వేదమే. తెల్ల దొరలను తరిమి కొట్టి స్వయం పరిపాలన తెచ్చుకొన్న దేశ ప్రజల ఆకాంక్షలు ఈ 75 ఏళ్లలో నెరవేరాయా ?భారత జాతి సమున్నత జాతిగా ప్రపంచంలో తలెత్తుకొని నిలబడే పరిస్థితులు భారతదేశంలో ఉన్నాయా? సుమారు 200 ఏళ్ల తెల్ల దొరల పాలనలో జరగనంత అనర్థం, విలువల పతనం, అవినీతి, ఆక్రమాలు,కుల, మత, ప్రాంత వైషమ్యాలు ఈ 78 ఏళ్లలో ఎందుకింతగా పెరిగి పోయాయి? ఇందుకు కారణం ఎవ్వరు? దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తొలి రోజుల్లో జాతిని ఏక తాటి పై నడిపించిన అప్పటి నేతల దూరదృష్టి, నిజాయితీ, సమర్థత, విజ్ఞత, విరక్షణ కారణం. మహాత్మా గాంధీ,జవహర్ లాల్ నెహ్రు, సర్దార్ వల్లభాయి పటేల్, డాక్టర్ బి ఆర్ అంబ ద్కర్,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, బాబూ రాజేంద్రప్రసాద్, లాల్ బహదూర్ శాస్త్రి వంటి ఉద్దండులను తలదుకొంటేనే మన ఒళ్ళు పులకరిస్తుంది. నేడు జాతిని ఉత్తేజ పరచగల నాయకత్వం కొరవడింది. నీతి, నిజాయితీ, నిబద్ధత రాజనీతజ్ఞత వున్న నాయకులను గుర్తించి ఎన్నికల్లో గెలిపించి చట్టసభలకు పంపడంలో ఓటర్లలో నెలకొన్న ఉదాసీనతే ఇందుకు కారణం. నిజం చెప్పాలి. అంటే ప్రధాన లోపం మనలోనే వుంది. సమాజంలో ఏమి జరిగినా మనకెందుకులే, మనం బాగుంటే చాలు, నాలుగు రాళ్లు వెనకేసుకో గలిగితే, ఎవరెటు పోయినా, దేశం, రాష్ట్రం ఏమైనా ఫర్వాలేదనే ధోరణి ప్రజల్లో, అధికారులల్లో ప్రభబడం వల్లనే దేశానికి, జాతికి ఈ దుస్థితి పట్టింది. ఒకప్పుడు అవినీతిపరుల ముఖం కూడా చూడటానికి సమాజం ఇష్టపడేది కాదు. నేడు నిజాయితీగా ఉండేవారిని అసమర్థుడు, చేతకాని దూసే పరిస్థితి ఏర్పడింది. లక్షల కోట్లు దోచుకొన్నా అడిగే వారు, ప్రశ్నించే వారు లేదు. విద్యావంతులు, మేధావులు కూడా అవినీతి అతి సాధారణ విషయంగా తెచ్చేయ్యడం విషాదకరం. ఎవరెంత దోచుకొన్నా ఎన్నికల్లో ప్రజలు గెలిపించి అందలాలు ఎక్కిస్తున్నా రు. అవినీతి పరులంతా శాసన నిర్మాతలై వెలిగిపోతున్నారు. అధికారులు ఇష్టం వచ్చినట్టుగా అవినీతికి పాల్పడుతున్నారు, ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన తర్వాత ఇష్టారాజ్యంగా అందిన కాడికి దండుకుంటున్నారు రోజు టీవీ మాధ్యంలో పత్రికలలో అవినీతికి పాల్పడ్డ కొంతమంది అధికారు లు 100 కోట్లు 200 కోట్లు ఆస్తులు సంపాదిస్తున్నట్టు వార్తాపత్రికలలో ప్రధాన ఎడిషన్ లో చూస్తూనే ఉన్నాం.

ఇక ప్రభుత్వ వ్యవస్థలో ప్రతి శాఖకు ఒక నిర్దిష్ట బాధ్యత ఉంటుంది. కానీ కొన్ని శాఖలు ప్రజల జీవితాలకు నేరుగా, లోతుగా అనుసంధానమై ఉంటాయి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అలాంటి కీలక వ్యవస్థ. ఒక కుటుంబం జీవితాంతం కష్టపడి సంపాదించిన ఆస్తిని చట్టబద్ధంగా నమోదు చేయించుకునే ప్రదేశం అదే. ఆ రిజిస్ట్రేషన్ పత్రం కేవలం కాగితం కాదు, అది భవిష్యత్తుకు భరోసా, పిల్లల చదువుకు అండ, అవసర సమయంలో ఆర్థిక రక్షణ. అలాంటి పవిత్ర ప్రక్రియలో అవినీతి వ్యవస్థీకృతంగా వేర్లు విస్తరించిందన్న ఆరోపణలు బయటపడటం ప్రజాస్వామ్యానికి ఒక హెచ్చరిక. తాజాగా వెలుగులోకి వచ్చిన తనిఖీలు, దాడులు ఒక చేదు వాస్తవాన్ని మన ముందుంచాయి. కొన్ని గంటల తనిఖీల్లోనే కోట్ల రూపాయల అక్రమ సంపాదన ఆనవాళ్లు కనిపించడం చిన్న విషయం కాదు. ఇది ఒక వ్యక్తి దుర్వినియోగం కాదు, ఒక నెట్వర్క్. అధికారుల నుంచి కార్యాలయ సిబ్బంది వరకు, అక్కడి నుంచి డాక్యుమెంట్ రైటర్లు, దళారులు, స్థానిక రాజకీయ అండదండలు వరకు విస్తరించిన గొలుసు. ఈ గొలుసు రోజుకు లక్షల్లో వసూళ్లు చేస్తోందన్న ఆరోపణలు ప్రజల్లో తీవ్ర అసహనాన్ని రేకెత్తిస్తున్నాయి.




సాధారణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియకు చట్టబద్ధమైన ఫీజులు ఉన్నాయి. స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు, ఇతర అధికారిక రుసుములు. ఇవి ప్రభుత్వ ఖజానాకు చేరాలి. కానీ అదే ప్రక్రియలో "సర్దుబాటు", "సులభతరం", "ఫైలు కదలాలి" అనే పేర్లతో అదనపు వసూళ్లు జరగడం నేరం మాత్రమే కాదు, అది ప్రభుత్వంపై నమ్మకాన్ని దెబ్బతీసే చర్య. ఒక వివాదం లేని భూమి రిజిస్ట్రేషన్‌కే వేల రూపాయలు లంచం ఇవ్వాల్సిన పరిస్థితి ఉంటే, అది వ్యవస్థ వైఫల్యం.

ఈ దందా ఎలా సాగుతోంది? ఆరోపణల ప్రకారం, ముందుగానే రేట్లు నిర్ణయించబడుతున్నాయి. కార్యాలయ బయట కూర్చునే కొందరు ప్రైవేట్ వ్యక్తులే లోపల జరిగే లావాదేవీలను నియంత్రిస్తున్నారు. పత్రాలు అన్నీ సరిగా ఉన్నా "కొంత ఇవ్వాలి" అనే నిబంధన అమలవుతోంది. ఇవ్వకపోతే ఫైలు నిలిపివేత, చిన్న అభ్యంతరాలు, అదనపు ప్రశ్నలు. ఒక సాధారణ పౌరుడు ప్రభుత్వ కార్యాలయంతో వాదనకు దిగలేడు. అతని లక్ష్యం పని త్వరగా పూర్తవ్వడం మాత్రమే. అదే బలహీనత తను దోపిడీ వ్యవస్థ ఆయుధంగా మార్చుకుంది.

ఇది కేవలం డబ్బు సమస్య కాదు,ఇది న్యాయం సమస్య. చట్టం అందరికీ సమానమైతే, ఎందుకు కొందరు డబ్బుతో నియమాలను మలచగలుగుతున్నారు? ఒక చిన్న లిటిగేషన్ ఉన్న భూమి విషయంలో లక్షల్లో లంచం తీసుకుని చట్టాన్ని పక్కన పెట్టి రిజిస్ట్రేషన్ చేయడం జరిగితే, అది కేవలం అవినీతి కాదు, భవిష్యత్తులో పెద్ద వివాదాలకు బీజం. ఇలాంటి రిజిస్ట్రేషన్లు తర్వాత కోర్టుల్లో తలెత్తే సమస్యలకు కారణమవుతాయి. బాధితులు మళ్లీ సంవత్సరాల తరబడి న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి వస్తుంది.

మరో ముఖ్యాంశం – దళారుల ఆధిపత్యం. అధికారిక వ్యవస్థలో భాగం కాని వ్యక్తులు కార్యాలయాలపై ప్రభావం చూపడం ఒక ప్రమాదకర ధోరణి. రిజిస్ట్రేషన్ పత్రం తయారీ నుంచి సంతకాలు పూర్తయ్యే వరకు ప్రతి దశలో వారు కీలక పాత్ర పోషిస్తే, అధికారుల పాత్ర ఏమిటి? ప్రభుత్వ ఉద్యోగం ప్రజాసేవ కోసం. కానీ అదే ఉద్యోగం కొందరి చేతుల్లో వ్యక్తిగత లాభాల సాధనంగా మారితే, ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనపడుతుంది.

కొందరు ఉద్యోగులు తనిఖీలు కొనసాగితే మూకుమ్మడిగా సెలవుపై వెళ్తామని హెచ్చరించడం మరింత ఆందోళనకరం. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ, విచారణకు సహకరించాల్సిన సమయంలో ప్రభుత్వానికే హెచ్చరికలు చేయడం బాధ్యతారాహిత్యం. ప్రజల పన్నుల డబ్బుతో జీతాలు తీసుకుంటూ, అదే ప్రజలను బెదిరించడం ఎలాంటి నైతికతకు సరిపోతుంది?

ఇక్కడ ప్రశ్న కేవలం వ్యక్తులపై కాదు, వ్యవస్థపై. ఎందుకు ఇలాంటి పరిస్థితి ఏర్పడింది? పారదర్శకత లోపం ఒక కారణం. మార్కెట్ విలువ నిర్ధారణలో స్పష్టత లేకపోవడం మరో కారణం. డిజిటల్ పర్యవేక్షణ బలహీనంగా ఉండటం, ఫైల్ ట్రాకింగ్ వ్యవస్థ సక్రమంగా అమలు కాకపోవడం, ఫిర్యాదు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం లేకపోవడం, ఇవన్నీ కలిసి అవినీతి పెరగడానికి అనుకూల వాతావరణం కల్పించాయి.

ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొనాలి. కేవలం దాడులు సరిపోవు. దాడులు భయం కలిగిస్తాయి, కానీ సంస్కరణలు మార్పు తీసుకువస్తాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేయాలి. అపాయింట్‌మెంట్ వ్యవస్థ, మార్కెట్ విలువ గణన, పత్రాల పరిశీలన – అన్నీ ఆన్‌లైన్‌లో పారదర్శకంగా ఉండాలి. ప్రతి దశకు గడువు నిర్ణయించి, గడువు దాటితే ఆటోమేటిక్ అనుమతి విధానం అమలు చేయాలి. సీసీటీవీ పర్యవేక్షణ కఠినంగా ఉండాలి. అధికారిక గుర్తింపు లేని వ్యక్తుల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించాలి.

అంతకంటే ముఖ్యంగా, ఫిర్యాదు చేసే పౌరులకు రక్షణ కల్పించాలి. విసిల్‌బ్లోయర్ వ్యవస్థ బలపడాలి. లంచం అడిగిన అధికారిపై వెంటనే చర్య తీసుకునే స్పష్టమైన యంత్రాంగం ఉండాలి. ఆస్తుల తనిఖీలు క్రమానుగతంగా జరగాలి. రాజకీయ అండదండలు ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టం అందరికీ సమానం అనే సందేశం బలంగా వెళ్లాలి.

సమాజం కూడా తన పాత్ర పోషించాలి. "పని త్వరగా పూర్తవ్వాలి" అనే కారణంతో లంచం ఇవ్వడం ద్వారా మనమే వ్యవస్థను బలహీనపరుస్తున్నామనే అవగాహన అవసరం. మీడియా బాధ్యతగా వ్యవహరించి వాస్తవాలను వెలుగులోకి తేవాలి. పౌర సంఘాలు పర్యవేక్షణలో భాగస్వాములు కావాలి.

ఒక రిజిస్ట్రేషన్ ముద్ర వెనుక ఉన్న నమ్మకం కోల్పోతే, ఆర్థిక వ్యవస్థకే దెబ్బ. భూమి లావాదేవీలు పారదర్శకంగా లేకపోతే పెట్టుబడులు తగ్గుతాయి. పెట్టుబడులు తగ్గితే అభివృద్ధి మందగిస్తుంది. అవినీతి కేవలం వ్యక్తిగత నష్టం కాదు, అది రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది.

ప్రభుత్వం ఈ అవకాశాన్ని ఒక మలుపుగా మార్చుకోవాలి. అవినీతి ఆరోపణలను కప్పిపుచ్చే ప్రయత్నం కాకుండా, అవే సంస్కరణలకు పునాది కావాలి. వ్యవస్థను శుద్ధి చేయాలి. పారదర్శకతను స్థాపించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజల నమ్మకాన్ని తిరిగి గెలుచుకోవాలి.

అవినీతి రహిత రిజిస్ట్రేషన్ వ్యవస్థ ఒక కల కాదు, అది సాధ్యమే. సంకల్పం, రాజకీయ చిత్తశుద్ధి, పరిపాలనా క్రమశిక్షణ ఉంటే మార్పు సాధ్యమే. ఒక పౌరుడు తన ఆస్తిని నమోదు చేయించుకునే సమయంలో భయపడకుండా, అదనపు డబ్బు ఇవ్వకుండా, గౌరవంతో పని పూర్తవ్వాలి. అదే నిజమైన ప్రజాస్వామ్యం.

ముద్ర అనేది నమ్మకానికి ప్రతీక. అది కేవలం కాగితంపై పడే గుర్తు కాదు; ప్రజల విశ్వాసం, ప్రభుత్వ బాధ్యత, చట్టబద్ధతకు నిలువెత్తు నిదర్శనం. ఆ ముద్ర విలువ కోల్పోతే వ్యవస్థ పట్ల గౌరవం దెబ్బతింటుంది. ముసుగులు, అవినీతి, అలక్ష్యం కొంతకాలం నిజాలను దాచవచ్చు కానీ శాశ్వతంగా కాదు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో వెలుగులోకి వచ్చిన అంశాలు మన పరిపాలనలో ఉన్న లోపాలను స్పష్టంగా చూపిస్తున్నాయి. ఈ ఘటనలు వ్యక్తుల తప్పిదాలుగా మాత్రమే చూడకుండా, వ్యవస్థలో సంస్కరణలకు అవకాశంగా తీసుకోవాలి. పారదర్శకత, బాధ్యతాయుత చర్యలు, సాంకేతిక పర్యవేక్షణ, కఠిన నియంత్రణలు అమలు చేయాలి. ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రతి ఉద్యోగి గుర్తుంచుకోవాలి. హెచ్చరికను విస్మరిస్తే నష్టం ప్రభుత్వానికే కాదు, ప్రజాస్వామ్యానికి. కాబట్టి మార్పు కోసం ఇదే సరైన సమయం. నిజాయితీని బలపరిచి, నమ్మకాన్ని పునర్నిర్మించడమే శాశ్వత పరిష్కారం.



మన్నారం నాగరాజు
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

# రక్తసంబంధం వర్సెస్ ఆస్తిపాస్తులు



నేటి ఆధునిక సమాజంలో ఒక విచారకరమైన, హృదయ విదారకమైన దృశ్యం మన కళ్ళ ముందు నిరంతరం కదులుతోంది. ఒకే గర్భంలో పుట్టి, ఒకే తల్లిపాలు తాగి, ఒకే ఇంటి నీడలో ఒకరి చెయ్యి ఒకరు పట్టుకుని పెరిగిన అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ళు నేడు ఆస్తి పంపకాల దగ్గర పక్కా శత్రువులుగా మారిపోతున్నారు. చిన్నప్పుడు బొమ్మల కోసం గొడవపడిన అదే చేతులు, నేడు భూమి పత్రాల కోసం కోర్టు మెట్లెక్కుతున్నాయి. అన్నతమ్ముళ్ళు మాట్లాడుకోవడం మానేస్తున్నారు, అక్కాచెల్లెళ్ళు ఒకే పందిట్లో కూర్చోవడానికి ఇష్టపడటం లేదు. ఇదంతా ఎందుకు? ఆస్తి కోసం, కొంత భూమి కోసం, కొన్ని లక్షల రూపాయల కోసం ప్రాణం కంటే మిన్నగా ప్రేమించాల్సిన రక్తసంబంధాలు ముక్కలవుతున్నాయా? ఈ విషయంపై లోతైన విశ్లేషణ ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తుంది. కుటుంబాల మధ్య చిచ్చు పెట్టే అంశాలు పైకి ఆర్థికంగా కనిపించినా, వాటి వెనుక మానసిక, సామాజిక కారణాలు అనేకం ఉన్నాయి.

అసమాన పంపకం ,వాస్తవమా, భ్రమా? చాలామంది పిల్లలు తమ తల్లిదండ్రులు ఒకరికి ఎక్కువ ఇచ్చారు, ఒకరికి తక్కువ ఇచ్చారు అని బహిరంగంగా ఆరోపిస్తారు. కానీ ఇక్కడ ఒక సూక్ష్మమైన సత్యం దాగుంది. తల్లిదండ్రులు తమ జీవితకాలం పొడవునా ప్రతి పిల్లవాడికి ఖర్చు చేసిన మొత్తాన్ని, అందించిన వనరులను, భరించిన బాధ్యతలను పిల్లలు ఎప్పుడూ లెక్కించరు. ఉదాహరణకు, ఒక అబ్బాయి చదువు కోసం లేదా విదేశీ ప్రయాణం కోసం లక్షలు ఖర్చు చేసిన తల్లిదండ్రులు, ఆ తర్వాత ఆస్తిలో అతనికి కొంత తక్కువ భాగం కేటాయించడం అన్యాయం కాదు, అది ఒక రకమైన సమతుల్యత. కానీ ఆ కోణం నుండి చూడటానికి పిల్లలు సిద్ధంగా ఉండరు. కేవలం కళ్ళ ముందున్న స్థిరాస్తిని మాత్రమే ప్రాతిపదికగా తీసుకుని గొడవలకు దిగుతారు.నేడు గ్రామాల నుండి పట్టణాలకు వలస వెళ్ళిన అబ్బాయిలు, అమ్మాయిలు తమ విలాసవంతమైన జీవనశైలిని నిలబెట్టుకోవడానికి అదనపు ఆదాయాన్ని కోరుకుంటున్నారు. అదే సమయంలో, ఊళ్ళోనే ఉండి వ్యవసాయం చేస్తూ, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకునే సోదరుడి శ్రమను ఎవరూ లెక్కించరు. పట్నంలో ఉన్న సోదరుడు పండక్కి వచ్చినప్పుడు నేను కూడా ఈ ఇంటి బిడ్డనే, నాకు సమాన వాటా కావాలి అని అడగడం ఆచరణలో ఒక అన్యాయమైన సమీకరణగా మారుతోంది. బాధ్యతను పంచుకోని వారు ఆస్తిని మాత్రం పంచుకోవాలని చూడటం వివాదాలకు ఆజ్యం పోస్తోంది. సమాజం గమనించని ఒక కీలకమైన అంశం ఏమిటంటే చాలాసార్లు అన్నదమ్ముల మధ్య గొడవలు వారి స్వయంకృతాపరాధం కాదు. వారి జీవిత భాగస్వాముల ప్రభావం ఇందులో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. కోడలు చెవిన వేసిన మాటలు, అల్లుడు రెచ్చగొట్టిన భావాలు ఇవి నేరుగా అన్నదమ్ముల మధ్య అభేద్యమైన గోడలు నిర్మిస్తాయి. పెళ్ళికి ముందు ఒకే పరుపు పై పడుకున్న అన్నదమ్ములు, పెళ్ళయిన కొన్ని సంవత్సరాలకు కోర్టుల్లో ఒకరిపై ఒకరు కేసులు వేసుకుంటున్నారంటే, అది బయటి వ్యక్తుల నుండి అందిన మానసిక విషం వల్లనే అని చెప్పక తప్పదు.ఇప్పుడు అందరూ అడిగే ప్రధాన ప్రశ్న తల్లిదండ్రులు నిజంగా పిల్లల మధ్య వివక్ష చూపుతారా? ఈ ప్రశ్నకు సమాధానం వెతకడం అంత సులభం కాదు.తమ ముసలి తనంలో తోడుగా నిలిచిన పిల్లవాడికి తల్లిదండ్రులు కొంచెం ఎక్కువగా ఆస్తి రాసిస్తే ఇది వివక్ష కాదు, ఇది ఒక కృతజ్ఞతా భావం. వ్యాధితో మంచానికి అంటుకుపోయిన తల్లిని నెలల తరబడి సేవ చేసిన కూతురికి లేదా కొడుకుకు కొంత ఎక్కువ వాటా ఇవ్వడం న్యాయబద్ధమే. కానీ దూరంగా ఉండి కేవలం పండుగలకు మాత్రమే పలకరించే పిల్లలు దీనిని వివక్షగా ముద్ర వేస్తారు. గ్రామీణ కుటుంబాల్లో అన్నదమ్ముల్లో అందరూ చదువుకునే ఆర్థిక స్తోమత ఉండకపోవచ్చు. పెద్ద కొడుకును చదివించడం కోసం చిన్న తమ్ముడు పొలం పనులకు వెళ్ళిన సందర్భాలు మన సమాజంలో కోకొల్లలు. ఆ తమ్ముడి త్యాగానికి గుర్తింపుగా ఆస్తిలో కొంచెం ఎక్కువ భాగం ఇవ్వడం ఆ జీవితకాల నష్టానికి ఇచ్చే చిన్న పరిహారం మాత్రమే.మానవ సహజంగా తల్లిదండ్రులకు ఒక పిల్లవాడిపై ప్రత్యేకమైన అనుబంధం ఉండవచ్చు. తల్లి తన చిట్టచివరి బిడ్డను ఎక్కువగా ముద్దు చేయవచ్చు, లేదా తండ్రి తనలాగే కష్టపడే కొడుకుపై ప్రత్యేక అభిమానం చూపవచ్చు. ఇది ఇతర పిల్లలకు మానసిక వేదన కలిగించినా, అది ఆస్తిని దోచుకోవాలనే ఉద్దేశంతో చేసేది కాదు, కేవలం అది ఒక సహజమైన భావోద్వేగం మాత్రమే. చాలాసార్లు తల్లిదండ్రులు మనసులో ఏ పిల్లవాడికి ఆర్థిక అవసరం ఎక్కువగా ఉందో గమనిస్తారు. ఈ కొడుకు సెటిల్ అయ్యాడు, ఈ కూతురికి ఇబ్బందులు ఉన్నాయి అని ఆలోచించి తీసుకునే నిర్ణయాలను పిల్లలతో చర్చించరు. ఈ పారదర్శకత లేకపోవడమే తర్వాత గొడవలకు దారి తీస్తుంది.కుటుంబ వ్యవస్థను రక్షించుకోవడానికి తల్లిదండ్రులు మరియు పిల్లలు ఇద్దరూ బాధ్యతగా వ్యవహరించాలి.తల్లిదండ్రులు చేయాల్సినవి, తమ జీవితకాలంలోనే, శారీరక మానసిక ఆరోగ్యం బాగున్నప్పుడే పిల్లలందరినీ ఒకే చోట కూర్చోబెట్టి ఆస్తి పంపకాల గురించి పారదర్శకంగా మాట్లాడాలి. నేను ఎవరికి ఎందుకు ఇస్తున్నాను అనే కారణాలు స్పష్టంగా వివరించాలి. రహస్యంగా రాసే వీలునామాలు కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తాయి. పారదర్శకత అనే చిన్న దీపం పెద్ద కుటుంబ కలహాలను ఆర్పేయగలదు.పిల్లలు చేయాల్సినవి,ఆస్తి అనేది కేవలం జీవన గమనానికి ఒక సాధనం మాత్రమే, అది జీవిత పరమార్థం కాదు. సోదర, సోదరీ సంబంధాలు తల్లిదండ్రులు ఇచ్చిన అత్యంత విలువైన ఆస్తులు. భూమిని మళ్ళీ కొనవచ్చు, కానీ పోయిన అన్నదమ్ముల అనుబంధాన్ని కోట్లు ఇచ్చినా తిరిగి పొందలేము. పెద్దలు నిర్ణయాల్లో ఏదైనా తప్పు చేసినా, వారిని క్షమించి ప్రేమని నిలబెట్టుకోవడం పిల్లల బాధ్యత. సమాజం చేయాల్సినవి,కుటుంబ వివాదాలు పోలీస్ స్టేషన్లు లేదా కోర్టులకు వెళ్ళే ముందే పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలి. నేడు ప్రతి జిల్లాలో అందుబాటులో ఉన్న మేడియేషన్ కేంద్రాలు, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సేవలను వినియోగించుకోవడం వల్ల సంబంధాలు దెబ్బతినకుండా సమస్యలు పరిష్కారమవుతాయి.పూర్వం ఒక పెద్దాయన తన కొడుకులకు ఐదు కర్రల కట్టను ఇచ్చి విరవమని చెప్పాడు. విడివిడిగా ఉన్నప్పుడు కర్రలు సులభంగా విరిగాయి, కానీ కట్టగా ఉన్నప్పుడు ఎవరూ విరవలేకపోయారు. మీరు కలిసి ఉంటేనే బలం అని ఆయన చెప్పిన పాఠం నేడు మనం మర్చిపోయాం. ఆస్తి కోసం విడిపోతున్న పిల్లలు ఒక్కొక్కరుగా బలహీనపడి, సమాజంలో ఒంటరి అవుతున్నారు.నేటి ఆర్థిక ఒత్తిళ్ళు, పెరిగిన అంచనాలు కుటుంబ బంధాలను పరీక్షిస్తున్నాయి. కానీ ఈ పరీక్షలో విఫలమవడం సంస్కారం అనిపించుకోదు. ఆలోచించండి తల్లిదండ్రుల అంత్యక్రియల వేళ ఒకే శ్మశానంలో నిలుచున్న అన్నదమ్ములు, ఆ తర్వాతి రోజు నుండి ఒకరి ముఖం ఒకరు చూసుకోలేనంత ద్వేషాన్ని పెంచుకోవడం ఎంతటి దౌర్భాగ్యం? ఇది మీ తల్లిదండ్రులకు మీరు ఇచ్చే గౌరవమా?భారతీయ చట్టాల ప్రకారం, ముఖ్యంగా 2005 హిందూ వారసత్వ చట్ట సవరణ తర్వాత కూతుళ్ళకు కూడా పిత్రార్జిత ఆస్తిలో సమాన హక్కు ఉంది. చట్టం హక్కులను ఇస్తుంది కానీ అనుబంధాలను ఇవ్వదు. హక్కు కోసం పోరాడి ఆత్మీయులను కోల్పోవడం తెలివైన పని కాదు.ఈ సమాజంలో లోతైన విశ్లేషణ చేస్తే అర్థమయ్యే సత్యం ఒక్కటే,ఆస్తి పోయినా సంపాదించుకోవచ్చు, కానీ అనుబంధం పోతే తిరిగి రాదు. తల్లిదండ్రులు మీకు జన్మనిచ్చి, సమాజంలో ఒక గౌరవప్రదమైన స్థానాన్ని ఇచ్చారు. వారి నిర్ణయాల్లో పొరపాట్లు ఉండవచ్చు కానీ, వారి ప్రేమలో ఎప్పుడూ స్వార్థం ఉండదు." రక్తం నీటికంటే చిక్కనిది" అనే సామెతను మన పూర్వీకులు అనుభవంతో చెప్పారు. ఆ సామెత కేవలం పుస్తకాలకే పరిమితం కాకూడదు, మన రక్తసంబంధాల్లో ప్రతిబింబించాలి. తల్లిదండ్రులు ఉన్నప్పుడు వారిని గౌరవించండి, వారు వెళ్ళాక వారు వదిలి వెళ్ళిన మనుషులను (సోదర సోదరీమణులను) ప్రేమించండి. ఆస్తిని పంచుకోండి కానీ ఆస్తితో పాటు ప్రేమని, గౌరవాన్ని కూడా పంచుకోండి. అదే మీరు మీ తర్వాతి తరానికి ఇచ్చే నిజమైన వారసత్వం.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# మంచాలలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


మంచాల మండల కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తున్న మండలం అధ్యక్షుడు చీరాల రమేష్


ఆరుట్ల గ్రామంలో బి అర్ ఎస్ జెండా ఎగరవేస్తున్న గ్రామ శాఖ అధ్యక్షుడు పున్నం రాము

- **తెలంగాణ రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసింది బిఅర్ ఎస్ పార్టీ ప్రభుత్వం మంచాల మం డలం బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్**

మంచాల వెలుతురు ఏప్రిల్ 26:

మంచాల మండలం బిఅర్ ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకల సందర్భంగా మంచాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ జెండాఎగురవేసిన మంచాల మండలం అధ్యక్షుడు చీరాల రమేష్ ఈసంద ర్భంగా మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రని అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ పార్టీ మానాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు ప్రతిఇంటికి మిషన్ భగీరథ త్రాగునీరు రైతులకు 24 గంటలు విద్యుత్ సరఫరా ఆడబిడ్డ లకు కళ్యాణలక్ష్మిషాదిముబారక్ రైతులకు రైతు బంధు పథ కంరైతు బీమా వృద్ధులకు పింఛన్లు పెంపు ఇంకెన్నోసంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టినా పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల ఘనత మానాయ కుడు మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ దే బిఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమపథకాలు గురించి ప్రజలు ఇప్పటికీ గుర్తుచేస్తూ కెసిఆర్ గారిని గుర్తు చేస్తు న్నారన్నారు రాబోయే ప్రభుత్వం మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నా రు ఈకార్యక్రమంలో మంచాల మండలం బిఅర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్ నాయక్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రాజేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య మంచాల సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ బస్సుపుల్లారెడ్డి మాజీ ఎంపీపీ ఇందిరా ఆరుట్లగ్రామ సర్పంచ్ మానిపాటి శోభ కుమార్ నాయకులు చిందం రఘుపతి సత్యనారాయణ పున్నం రాము రావుల శంకర్ఆవులశ్రీను మల్లేష్ పెద్ది రాజు అమరేంద ర్ రెడ్డి బుస్సుప్రవీణ్ స తీష్ జల్దీప్ ప్రవీణ్ తదిత రులు పాల్గొన్నారు

(ఆరుట్ల గ్రామంలో బిఅర్ పార్టీ గ్రామశాఖ అధ్య క్షులు పున్నం రాము ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు)

ఆరుట్ల గ్రామంలోబిఅర్ ఎస్ పార్టీ ఆవిర్భావిం చి 26వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు రాము బిఅర్ ఎస్ పార్టీ జెండాను ఎగురవేశారు ఈసందర్భంగా గ్రామ శాఖ అధ్య క్షుడు పున్నం రాము మాట్లాడుతూ బిఆర్ ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి పాలనలో రైతులకు 24గంటలు విద్యుత్ సరపరాచేసి రైతుబంధు పథకం ప్రవేశ పెట్టి బీమా ప్రవేశ పెట్టి రైతుల కండ్లలో ఆనందం చూశాడు అన్నారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతుల కండ్లలో కన్నీళ్లుచూ స్తున్నాం అనిఅన్నారు గత బిఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలకు ఈనాటి కాంగ్రెస్ ప్రభు త్వం అన్ని పథకాలకు కోతలు విధిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచే స్తుంది అన్నారు పేద ప్రజ ల కు అండ బిఆర్ఎస్ పార్టీ జెండానే అని అన్నారు కార్యక్రమంలో మంచాల మండల బిఅర్ ఎస్ అ ధ్యక్షుడు చీరాల రమేష్ మరియు గ్రామసర్పంచ్ మానిపాటి శో భాకుమార్ లు ముఖ్యఅతిథిలు గా పాల్గొన్నారు మరియు వార్డు సభ్యులు మణెమ్మ,సత్యం పార్టీ పెద్ద లు చిందం రఘుపతి మొర్రి ఐల య్య మహ మ్మద్ జానీపాషా చిందం జంగయ్య మంకు వినోద్ తలారి సతీష్ రావుల ఐలయ్య చిం దం శ్రీశైలం మహమ్మద్ సద్దాం గోరిగే పాండు బర్మాల వెంకటేశ్ బుచ్చిరాములు కె లక్ష్మణ్ జిలమోని జంగయ్య మంకు అంజయ్య రావుల రామచంద్ర య్యబుడిగల దానయ్య శేఖర్ రెడ్డి బైండ్ల రాము లు చిందం రమేష్ మానిపాటి ఎల్లయ్య యువకులు నీళ్ల శివ బాహుబలి శివ డబ్బికార్ బబ్లూ రా వుల గణేష్ బాలంమహేష్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులకు పింఛన్లు ఇవ్వాలి

## : కూకట్vపల్లి జోనల్ కార్యాలయం ముందు సీపీఎం ధర్నా



కూకట్ పల్లి ఏప్రిల్ 27 వెలుతురు:

కూకట్ పల్లి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కూకట్పల్లి జోనల్ కమిషనర్ కా ర్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఐలాపురం రాజశేఖర్, కూకట్ప ల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్, మహిళా సంఘం మండల కార్యదర్శి ఏ. విజయ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా బస్తీలలో పాదయాత్రలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలను గుర్తిస్తున్నామని, వాటికి పరిష్కారం కోరుతూ ఈ ధర్నా చేపట్టామ ని తెలిపారు. అర్హులైన పేదలకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కూకట్పల్లి ప్రాంతంలో దోమల సమస్య తీవ్రంగా ఉందని, ప్రజలు అనారోగ్య సమస్యల తో బాధపడుతున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజూ దోమల మందు పిచికారీ చేయాలని, అయితే ప్రస్తుతం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని ఆరోపించారు. ఇక స్థానిక సమస్యలైన బోర్వెల్ల త్రవ్వకం, హైదర్ నగర్లోని స్మశాన వాటికలకు ప్రహరీ గోడల నిర్మాణం, డ్రైనేజీ సమస్యల పరిష్కారం వంటి అంశాలను తక్షణ మే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సీపీఎం నాయకులు కూకట్పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ను కలిసి విన తిపత్రం సమర్పించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ సానుకూ లంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ధర్మారావు, ఎంవీఎస్ సత్య వరప్రసాద్, రాములు, సుగుణ, యాదగిరి, శ్రీనివాస్, నర్సమ్మ, సునీతతో పాటు బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల గుండెల్లో రగిలిన జ్వాల నుంచి పుట్టిన పార్టీ బిఆర్ఎస్

### : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్.



కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 27:

సోమవారం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యాలయం లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పాల్గొని బిఆర్ఎ స్ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... అడుగడుగునా అవ మానాలకు గురైన తెలంగాణ ప్రజల గుండెల్లో రగిలిన జ్వాల నుంచి పుట్టిన పార్టీ బిఆర్ఎస్. ఎక్కడ నీ తెలంగాణ అని ప్రశ్నించిన వారికి తన సంకల్ప దీక్షతో చావు నోట్లో తలపెట్టి ఢిల్లీకి తెలంగాణ సెగ తగిలేలా కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత దీక్షా దక్షుడు పెద్దలు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఎన్నటికైనా బీఆర్ఎస్ పార్టీయే కొండంత అండ. రానున్న రోజుల్లో తిరిగి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాల న్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, వనం శ్రీనివాస్, నార్ల కంటి బాలయ్య, సుదర్శన్, రమణా రెడ్డి, మధుకర్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణ, ఐక్యతే లక్ష్యంగా భవ్య హిందూ మహా సమ్మేళనం

రాజేంద్రనగర్ వెలుతురు ఏప్రిల్ 27:

ఆధ్యాత్మిక చైతన్యంతో ,హిందూ ధర్మ పరిర క్షణ, సాంస్కృతిక ఐక్యతే లక్ష్యంగా ఉప్పరపల్లిలోని హైందవనగర్వేదికగానిర్వహించిన 'భవ్యహిందూ మహాసమ్మేళనం' అత్యంత వైభవంగా, విజయవం తంగాజరిగింది.ఆదివారంసాయంత్రంజరిగినఈ సభకుభారీసంఖ్యలోభక్తులు,హిందూబంధువులు తరలివచ్చి ఆధ్యాత్మిక చైతన్యాన్ని చాటారు.ముఖ్య అతిథులప్రసంగాలుధర్మప్రబోధం.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖుల ప్రసంగాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి . డా. గరికపాటి నరసింహ రావు (మహా సహస్రావధాని)పద్మశ్రీ పురస్కార గ్రహీత) మాట్లాడుతూ. ధర్మం అంటే కేవలం పూజలు మాత్రమే కాదని, అది జీవన విధానమని పేర్కొన్నారు. హిందూ సంస్కృతిని కాపాడుకో వాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. కొరిగింజ రాంచంద్రయ్య ఆర్ఎ స్ఎస్ వనవాసి కళ్యాణ ఆశ్రమ్ విద్యా ప్రముఖ్ మాట్లాడుతూ మన మూలాలను, గ్రామీణ కళలను, సాంప్రదాయాలను గౌరవించినప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందని వివరించా రు. గోవర్ధన్ పసన లక్ష్మి RSS భాగ్యనగర్ విభాగ్ కార్యవాహిక మహిళా చైతన్యం గురించి ప్రసం గిస్తూ, ప్రతి ఇల్లు ఒక ధర్మ పాఠశాల కావాలని, పిల్లలకు చిన్నతనం నుంచే భారతీయ సంస్కృ తిని అలవాటు చేయాలని ఉద్బోధించారు.ఈ మహాసభ విజయవంతం కావడంలో ఉప్పరపల్లి గ్రామస్తుల ఐక్యత స్పష్టంగా కనిపించింది. సమ్మే ళన కార్యక్రమానికి హైలెట్గా నిలిచిన అంశాలు.

1. మహిళా శక్తి: భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళలు తమ సాంప్రదాయ వేషధారణ తో సభకు శోభను తెచ్చారు.
2. యువత అంకితభావం: వందలాది మంది యువకులు వాలంటీర్లుగా మారి క్రమశిక్ష ణతో సభను నడిపించారు.
3. నిర్వాహకుల కృషి: నిర్వాహక కమిటీ సభ్యులు అహర్నిశలు శ్రమించి చేసిన ఏర్పాట్లు ప్రతి ఒక్కరి ప్రశంసలు అందుకు న్నాయి.కృతజ్ఞతా పూర్వక ముగింపు.



అతిథులకు సాంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికి, సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. "హిందూ ఐక్యతే మా బలం. ఇలాంటి సభలు సమాజంలో సామర స్యాన్ని, ధర్మ చైతన్యాన్ని మరింత బలపరుస్తాయి" అని పేర్కొన్నారు. విచ్చేసిన ప్రతి ఒక్కరికి, సహక రించిన పోలీసు మరియు మున్సిపల్ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం...



కూకట్ పల్లి ఏప్రిల్ 27 వెలుతురు:

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని మాధవరం నగర్ కాలనీ పార్టీ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొ రేటర్ మాధవరం రంగారావు పార్టీ నాయకులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్దభాస్కర్ రావు స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొని పార్టీ విజయాలు,అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేసుకు న్నారు.రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలపడేలా కలిసి పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఒక్కసారి రక్తదానం...

### మీ కుటుంబం 'రక్తదాత కుటుంబం'గా గుర్తింపు: జనసేన నేత ప్రేమ కుమార్



కూకట్ పల్లి, ఏప్రిల్ 27 వెలుతురు:

తలసీమియా బాధితులకు అండగా నిలుస్తూ కేపీహెచ్బీ 1వ రోడ్ లో చత్రపతి ధర్మ రక్షణ సేన ఆధ్వర్యంలోసోమవారం ఘనంగారక్తదాన శిబిరం నిర్వహించారు. వేసవి కాలంలో రక్తం కొరతను దృష్టిలో ఉంచుకుని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరానికి ముఖ్య అతిథిగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై రక్తదాతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రపంచంలో తయారు చేయలేని ఏకైకది రక్తమే అన్నారు. ఒక్కసారి రక్త దానం చేస్తే ఒక ప్రాణాన్ని కాపాడినట్లే. అలా చేసే ప్రతి కుటుంబం 'రక్తదాత కుటుంబం'గా గుర్తింపు పొందుతుంది" అని పేర్కొన్నారు. తలసీమియా రహితతెలంగాణసాధనకోసం యువతముందుకు రావాలని పిలుపునిచ్చారు.

చత్రపతి ధర్మ రక్షణ సేన అధ్యక్షుడు కర్ర వే ణుగోపాల్ మాట్లాడుతూ, తలసీమియా బాధి తులకు నెలకు ఒకసారి లేదా రెండు నెలలకు ఒకసారి రక్త మార్పిడి అవసరం అవుతుందని, ఈ నేపథ్యంలో రక్తదాన శిబిరం ద్వారా 122 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. రక్తదాతలు, సహకరించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్రి బాలసుబ్రమణ్యం, గాలి అనిత, తాండూర్ సునీత, జి. నాగేంద్ర ప్రసాద్, నాగేశ్వర్ గుప్తా, ఎస్. పవన్, కర్ర లక్ష్మీ ప్రసన్న, కే. లక్ష్మి, పి. పవన్, వినోద్, హరిబాబు తదితరులతో పాటు జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలెబోయిన శ్రీనివా స్, సలాది శంకర్, దాసరి వెంకట్ పాల్గొన్నారు.

## ఆదిభట్ల బీరప్పస్వామి జాతర ఉత్సవాలో పాల్గొని ప్రత్యేక పూజలు



- **ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 27:

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల గ్రామంలో భక్తి శ్ర ద్ధలతో, వైభవంగా నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ అఖిలాండకోటి బ్ర హ్మాండ నాయకుడు శ్రీ బీరప్పస్వామి కామరాతిదేవి కళ్యాణ మహోత్సవం అ త్యంత వైభవంగా జరిగింది నిన్నభక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించగా ఈరోజు కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఈమహోత్సవానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు ఈ కా ర్యక్రమంలో స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు ఈసీ శేఖర్ గౌడ్ మామ కొత్త కురుమ సత్త య్య కొత్త కురుమ శివ కుమార్ భూపతిగల్లా మహిపాల్ పలు గ్రామాల నుండి భక్తులు పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు

## ఆరుట్ల శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో శివస్వాముల



- **గురుస్వామి లొంగరీ యాదగిరి ఆధ్వర్యంలో 8వ సోమవారం అన్నదాన కార్యక్రమం**
- **అన్నదాన ప్రభువు దొడ్డి జంగయ్య (మేస్త్రి)**

మంచాల వెలుతురు ఏప్రిల్ 27:

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాల యంలో 8వ సోమవారం రోజు గౌడ సంఘంపెద్దలు దాతల సహకారంతో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్ర మం నిర్వహి స్తున్న శివస్వాముల గు రుస్వామి లొంగరి యాదగిరి ఈసోమ వారం అన్నదాన ప్రభువు దొడ్డి జంగ య్య(మేస్త్రి) సహకారంతో ముందుగా కంఠమహేశ్వరస్వామికి శివలింగానికి ప్రత్యేకపూజలు చేసిన శివస్వాముల గు రుస్వామి లొంగరీ యాదగిరి అన్నదాన ప్రభువు దొడ్డి జంగయ్య గౌడ సంఘం అ ధ్యక్షుడు తంగడిపల్లి నరేందర్ గౌడ్ వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్ శివభక్తులు అనంతరం అన్నదాన కార్య క్రమం నిర్వహించారు భక్తులకు దగ్గర ఉండి అన్నప్రసాదం వట్టించిన భక్తులు బోద్ర మోని అంజయ్య ముదిరాజ్ ఎన్ను దుల మహేష్ పాశం చిత్తాగౌడ్ దొడ్డి జంగయ్య కుటుంబ సభ్య లు కార్య క్రమంలో అంతటి రాజుగౌడ్ చెరుకు నరసింహగౌడ్ ఎన్నుదుల సురేష్ పల్లె శ్రీనివాస్ గౌడ్ సుంకరి ప్రవీణ్ గౌడ్ పంబల శివకుమార్ గడ్డం భాస్కర్ గౌడ్ ట్రిప్ శేఖర్ బూర రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ తెలంగాణ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తొండ రవి నియామకం



శంకర్పల్లి, వెలుతురు ఏప్రిల్ 27 :

బీజేపీ తెలంగాణ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని గోపులారం గ్రామానికి చెందిన తొండ రవిని నియమిస్తూ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్య క్షుడు కాంతి కిరణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి గౌతమ్రావు చేతుల మీదుగా సోమవారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా తొండ రవి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాం తాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని, ఎస్సీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకముంచి ఈ బాధ్యత ను అప్పగించిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు, స్థానిక పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదిభట్ల గ్రామంలో బీరప్ప జాతర ఉత్సవాల్లో పాల్గొని బీరప్ప స్వామి కి ప్రత్యేక పూజలు



- **ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 27:

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల గ్రామంలో బీరప్ప జాతర ఉత్సవాలు 11 సంవత్సరాల తర్వాత ఆదిభట్ల గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన బీరప్ప కామరాతిపండుగ బోనా లు ఊరేగింపు కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బీరప్పస్వామి దీవెన లతో ప్ర జలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని వేడు కున్నారు ఈకార్యక్రమంలోఆదిభట్ల కురుమ బంధుమిత్రులు కుల పెద్దలు వివిధ పార్టీల నాయకు లు వివిధ గ్రామాల బంధుమిత్రులు ,తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# బోడుప్పల్లో కొనసాగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/మేడిపల్లి (వెలుతురు):



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా 53 వ రోజు బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఫిర్జాదిగూడ డివిజన్ రామకృష్ణ నగర్, బోడుప్పల్ డివిజన్ ఇందిరానగర్ కాలనీల యందు మాస్సివ్ వెక్టార్ కంట్రోల్ యాక్టివిటీస్ ని విజయవంతంగా నిర్వహించినట్లు బోడుప్పల్ సర్కిల్ ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ చైతన్య కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ హాజరై పట్టణ ప్రజలందరూ రానున్న వర్షాకాలం ని దృష్టి ఉంచుకొని ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారంలో ఒకరోజు డ్రైడే గా పాటించాలని కోరారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా పట్టణ పరిధిలోని చెరువులలో గుర్రపు డెక్క తొలగించడం, ఆయిల్ బాల్స్ వేయడం, దోమల లార్వా నివారణ మందులను పిచికారి చేయడం ,కాలనీలలో ఫాగింగ్ చేయడం వంటి కార్యక్రమాలు నిరంతరం జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శైలజ తో పాటు డాక్టర్ చైతన్య కుమార్, డి ఇ ఇ జాహ్నవి శశాంక్, ఏ ఇ మహేష్, అసిస్టెంట్ ఎంటమాలజిస్టులు రాంబాబు, నరేష్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పిర్జాదిగూడలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ మేడిపల్లి (వెలుతురు):




బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్ల నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా తెలంగాణ తల్లి,అమరవీరుల స్థూపాల చిత్రపటాలకు పుష్పాంజలి గటించి నివాళులు అర్పించిన అనంతరం జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన అపారమైన త్యాగాలు, పోరాట స్ఫూర్తి, బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు, అభివృద్ధి దిశగా పార్టీ తీసుకున్న నిర్ణయాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, సీనియర్ నాయకులు జావీద్ ఖాన్, ఆకుల మధుకర్, కిరణ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్‌నగర్‌లో 'ప్రవేహ' ఇంటిగ్రేటివ్ మెడికల్ సెంటర్ ప్రారంభం..

- **లక్షణాలకు మాత్రమే కాదు మూల కారణాలకు చికిత్సే లక్ష్యం**
- **సమగ్ర వైద్యంతో ఆరోగ్యానికి నూతన మార్గం..**



హైదరాబాద్, వెలుతురు ఏప్రిల్ 27:

నగరంలోని హిమాయత్‌నగర్‌లో సమగ్ర వైద్య సేవలను అందించేందుకు "ప్రవేహా ఇంటిగ్రేటివ్ మెడికల్ సెంటర్" ప్రారంభమైంది. ఆధునిక వైద్యం, జీవనశైలి మార్పులు, మానసిక ఆరోగ్యం, ప్యానిక్ హీలింగ్ కలిపి ఒకే వేదికపై చికిత్స అందించాలనే ఉద్దేశంతో ప్రముఖ డాక్టర్ ప్రత్యూష నేరెళ్ళ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

ప్రవేహా అభివృద్ధి చేసిన "ఇంటిగ్రేటివ్ అప్రోచ్ (పీఐఏ)" విధానం ప్రత్యేకతగా నిలుస్తోంది. ఈ విధానంలో కేవలం లక్షణాలను తగ్గించడం కాకుండా, సమస్యల మూల కారణాలను గుర్తించి పరిష్కరించే దిశగా వైద్య సేవలు అందించనున్నారు. ప్రతి రోగికి వారి శారీరక స్థితి, మానసిక పరిస్థితి, భావోద్వేగ స్థితి, జీవశక్తి (ఎనర్జీ) ఆధారంగా వ్యక్తిగత చికిత్స ప్రణాళిక రూపొందించడం ఈ కేంద్రం ప్రత్యేకతగా నిలవనుంది.

**ఆరు విభాగాల ద్వారా సేవలు..**

కేంద్రంలో ఆరు ప్రధాన విభాగాల ద్వారా సేవలు అందించనున్నారు. పోషకాహారం అండ్ సప్లిమెంట్స్, సైకాలజికల్ కౌన్సెలింగ్, ప్రాణిక్ హీలింగ్, తక్కువ మందులతో చికిత్స, ఫిజియోథెరపీ అండ్ నొప్పి నివారణ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ & ఎన్ ఎల్ పీ వంటి విభాగాలు ఒకే చోట అందుబాటులో ఉండడం విశేషం.

**ఈ సందర్భంగా**

ప్రవేహ డా. ప్రత్యూష నేరెళ్ళ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి ఆరోగ్యం అనేది కేవలం శరీరానికి మాత్రమే సంబంధించినది కాదు. మనసు, భావోద్వేగాలు, జీవనశైలి, కలిసి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అందుకే సంపూర్ణ దృష్టితో చికిత్స అందించేందుకు ఈ కేంద్రాన్ని ప్రారంభించాం" అని తెలిపారు.

**10వేలమందికిపైగాచికిత్స..**

12 సంవత్సరాల పరిశోధన, 10,000కు పైగా రోగుల అనుభవంతో ఈ విధానాన్ని అభివృద్ధి చేసినట్లు ఆమె వివరించారు. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు సమగ్ర పరిష్కారాన్ని అందించడం ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ప్రవేహా ఇంటిగ్రేటివ్ అప్రోచ్‌కు భారత ప్రభుత్వం కాపీరైట్ ఇచ్చింది.

ప్రవేహా కేంద్రం ప్రారంభంతో నగర ప్రజలకు ఆధునిక, సమగ్ర వైద్య సేవలు ఒకే చోట అందుబాటులోకి రావడం విశేషంగా భావిస్తున్నారు.

# హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న ప్రియాంక అలా ఐఏఎస్ గారికి శుభాకాంక్షలు తెలిపిన టీజీవో నాయకులు

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:



సోమవారం రోజున హైదరాబాద్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న శ్రీమతి ప్రియాంక అలా ఐఏఎస్ గారిని టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ తరపున ఎంబి కృష్ణ యాదవ్ అధ్యక్షులు. కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జి ఆశన్న. డాక్టర్ సురేందర్. పవన్ కుమార్ రాజేందర్. వెంకట్రాంరెడ్డి గోకుల్ సరస్వతి డాక్టర్ అమరావతి. రాజశేఖర్ తదితరులు మేడం గారికి శుభాకాంక్షలు తెలియజేసి హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగులు ప్రభుత్వ పథకాలు అన్నిటినీ కూడా ప్రజల వద్దకు చేరే వేసే విధంగా పనిచేయాలని చెప్పి మేడం గారు కోరుకున్నారు

# పరీక్షా ఫలితాల కోసం సంవత్సరాల తరబడి వేచి ఉండాలా ?

- **2 వ ఏఎన్ఎం ల కు 100% గ్రాస్ శాలరీ ఇంకెప్పుడు చెల్లిస్తారు**
- **సెకండ్ ఏఎన్ఎంల ధర్నాలో సిపిఐ సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు చాడా వెంకటరెడ్డి.**

బషీర్ బాగ్ వెలుతురు 27 ఏప్రిల్ :



ఉద్యోగాల కొరకు నిర్వహించిన పరీక్షా ఫలితాల కొరకు సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి ఎందుకు ఏర్పడిందని సిపిఐ సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు చాడా వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం పరీక్షా ఫలితాలను విడుదల చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సెకండ్ ఏఎన్ఎంలు చేపట్టిన ధర్నాలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023వ సంవత్సరములో పరీక్ష రాస్తే 2026వ సంవత్సరం వరకు కూడా ఫలితాలు వెల్లడించకపోవడం ఏమిటన్నారు ? గత ప్రభుత్వ కాలంలో పరీక్షల నిర్వహణతో పాటు, ఫలితాలు వెల్లడించడం జాప్యం జరిగేదని ఈ ప్రభుత్వంలో కూడా అలానే జరిగితే రెండిటి మధ్య వ్యత్యాసం ఏముందన్నారు ? రెండు దశాబ్దాలుగా కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న వీరు రెగ్యులర్ కొరకు ఎన్నో వ్యాయాప్రాయాసలు పడి పోటీ పరీక్షల్లో పాల్గొంటే ఫలితాలు విడుదల చేయటం ఆలస్యమైన కారణంగా కేవలం రెండు మూడు సంవత్సరాల మాత్రమే రెగ్యులర్ ఉద్యోగం చేసే దుస్థితి ఏర్పడిందన్నారు. గతంలో జరిగిన సెకండ్ ఏఎన్ఎంల పోరాటానికి కూడా సిపిఐ గా తాము మద్దతు తెలియజేశామని, భవిష్యత్తులో చేసే పోరాటాలకు కూడా సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

ఏఎన్ఎంల డిమాండ్లు అయినా 100% గ్లాస్ శాలరీ, పది లక్షల హెల్త్, 10 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు..

ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ మాట్లాడుతూ. దాదాపు 22 సార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని, ఈరోజు ఫలితాల ప్రకటన వెలువడేంతవరకు వెనక్కి పోయేది లేదని స్పష్టం చేశారు. సెకండ్ ఏఎన్ఎంల చిరకాల వాంఛ రెగ్యులర్ నేనని దాని కొరకు ఎన్ని సంవత్సరాల నుండి పోరాడుతున్న తీరలేదన్నారు. చివరికి పరీక్ష రాసిన తర్వాత కూడా మూడు సంవత్సరాలు ఎదురు చూడటం ఏమిటన్నారు. 2023లో సమ్మె సమయములో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చటానికి కమిటీని రూపొందించారని , ఆ కమిటీ రిపోర్టును కూడా అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం ఇదేవిధంగా మొండిగా వ్యవహరిస్తే ఉద్యమం తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

పది రోజుల్లో ఫలితాలు వెల్లడిస్తాం బోర్డు చైర్మన్ హామీ ఇచ్చారు

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం ఎం.హెచ్.ఎస్.ఆర్.బి. బోర్డు చైర్మన్ గోపి కాంత్ రెడ్డి పది రోజుల్లో ఎంపీహెచ్ఏ ( ఫిమేల్) ప్రొవిజనల్ లిస్ట్ ను విడుదల చేస్తామని ఏఐటీయూసీ నాయకులకు లిఖితపూర్వక హామీ ఇచ్చారు. వారు ఇచ్చిన వినతి పత్రానికి అఫీషియల్ మెయిల్ నుండి ఏఐటియుసి మెయిల్ కు అధికారికంగా ప్రకటన రూపంలో తెలియజేశారు. ఈ సందర్భంగా సెకండ్ ఏఎన్ఎంలు, ఏఐటియుసి నాయకులు బోర్డు చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, కౌన్సిల్ సభ్యులు రాజమౌళి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని శ్యామల, రాష్ట్ర కార్యదర్శులు పి జయమ్మ, హారతి, అశ్విని, రాణి, లత సంతోషిని, ఉపాధ్యక్షులు టి జయమ్మ, ఝాన్సీ రాణి, యాదలక్ష్మి, దేవి, రాణి , కవిత తదితరులు పాల్గొన్నారు.

# నూతన మోటర్ బిగించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్



రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 27:

ఇంద్రపాలనగరం గ్రామంలో గల 11వవార్డ్ లోవడ్డెర ఈదమ్మ గుడి దగ్గర ఉన్న బోరు మోటర్ పూర్తిగా చెడిపోవడంతో ప్రజలకు మంచినీటి సమస్య ఏర్పడకుండా తక్షణమే కొత్త మోటర్ బిగించి మంచినీటి సమస్య లేకుండా చేసిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ఈ కార్యక్రమంలో 11వ వార్డ్ మెంబెర్ వరికుప్పల స్వామి, పంచాయతీ కార్యదర్శి రసూల్, మెకానిక్ నల్ల యాదయ్య, కుంచం శ్రీను, వాటర్ మెన్ మంటి అంజయ్య, సిబ్బంది మంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రం జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించిన బొక్క బాల్ రెడ్డి

రాజేంద్రనగర్ వెలుతురు ఏప్రిల్ 27:

భారత సంస్కృతి, ధర్మ పరిరక్షణకు మార్గదర్శకుడైన మహాయోగి శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రం గారి జయంతి మరియు సమాధి సందర్భంగా ఉప్పర్ పల్లి రాజేందర్ నగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించాము.

ధర్మం, సత్యం, సంస్కృతి కోసం ఆయన చూపిన మార్గంలోనే నడవడం ప్రతి భారతీయుడి బాధ్యత.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొక్క బాల్ రెడ్డి తదితరులు

# బీసీలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేయమంటే కుట్టు మిషన్ల పంపిణీ చేస్తారా ??

- **అగ్రకులాల కేమో ఉన్నత పదవులు, వేల కోట్ల కాంట్రాక్టులు బీసీలకేమో కుట్టు మిషన్ల ఇదెక్కడి అన్యాయం ??**
- **జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:



రాష్ట్ర ప్రభుత్వం బీసీల ఎదుగుదలకు ఆర్థిక స్వయం ప్రతిపత్తిని పెంపొందించాలంటే పారిశ్రామికంగా పెద్ద పెద్ద కంపెనీలు పెట్టి అభివృద్ధి చెందించేందుకు కృషి చేయాలి గాని ఆటోమేటిక్ కుట్టు మిషన్లు పంపిణీ చేస్తే బీసీల స్వయం ప్రతిపత్తి ఆర్థికంగా అభివృద్ధి చెందుతారా ??అని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ప్రశ్నించారు. అగ్రకులాలకేమో వేలకోట్ల కాంట్రాక్టులు ఉన్నత పదవులు ఇస్తూ ఈరోజు బీసీలకు బిచ్చమేసినట్లు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తారా ఇది నిజంగా బీసీలను అవమానించడమేనని అన్నారు నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి ప్రేమ వారి జీవనోపాధి మెరుగు పడాలంటే బీసీ సబ్ ప్లాన్ పెట్టి బీసీల అభివృద్ధి కోసం ఐదు వేల కోట్లు కేటాయించండి అంతేగాని బీసీలకు బిచ్చమేసినట్లు తాయిలాలు ఇస్తే బీసీలు ఎన్నటికీ అభివృద్ధి చెందరని అన్నారు.

# త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలి

- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి గారిని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:



త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి గారిని హైదరాబాదులో ఆయన నివాసంలోకలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీసీలకు రాజకీయంగా ఏమాత్రం ప్రాధాన్యత,పదవులు లేవని అన్ని పదవులు కూడా ఒకే సామాజిక వర్గానికి చెందినవారు అనుభవిస్తున్నారని బీసీలు కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పేరుకే సామాజిక న్యాయం అని చెప్తూ పదవులు ఇచ్చే కాడ మాత్రం ఒకే సామాజిక వర్గానికి ఇస్తున్నారని అన్నారు.సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి గారు స్పందిస్తూఖచ్చితంగా ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీలకు నామినేటెడ్ కార్పొరేషన్ మరియు డైరెక్టర్ పదవుల్లో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారని లింగం గౌడ్ తెలిపారు.

# ప్రపంచ మానసిక అను అంశంపై వ్యాసరచన పోటీల్లో ద్వితీయ స్థానం

- **రామన్నపేట డిగ్రీ కళాశాల బిఏ విద్యార్థి వై. అక్షయ**

రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 27:



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న వై.అక్షయ 'యు అండ్ మి' సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా "విద్యార్థుల మానసిక ఆరోగ్యం పై సోషల్ మీడియా ప్రభావం" అను అంశంపై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ద్వితీయ స్థానం సాధించింది. నిన్న హైదరాబాదులో ఏర్పాటుచేసిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల విద్యా కమిషనర్ దేవసేన చేతుల మీదుగా బహుమతి స్వీకరించడం చాలా ఆనందించదగ్గ విషయమని కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలో విజేతగా రాణించి బహుమతి సాధించడం కళాశాలకు గర్వకారణమని అన్నారు. అదేవిధంగా కళాశాల అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది అక్షయను అభినందించారు.

# అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, పెంక్షన్లు ఇవ్వాలి

- గ్రామాలలోని స్థానిక ప్రజా సమస్యలు పరిష్కరించాలి
- --గుండు వెంకటనర్సు ( సిపిఎం పార్టీ మండల కార్యదర్శి)



**మోత్కూర్, ఏప్రిల్ 27,(వెలుతురు న్యూస్ ):** రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ లు ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున మండలంలోని గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, అర్హులైన పేదలందరికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు, పెంక్షన్లు మంజూరు చెయ్యాలని కోరుతూ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహీశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తహీశీల్దార్ జ్యోతి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ... జిల్లా పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన సమస్యలపై పోరుబాటలో భాగంగా గ్రామాలలో అనేక సమస్యలు గుర్తించామని, ముఖ్యంగా పాటిమట్లలో ప్రధాన రహదారి పక్కన ప్రమాధకరంగా ఉన్న చల్లోనీబావి, కుమ్మరిబావికి రక్షణగోడ నిర్మించాలని, సదర్శపురం పాటిమట్ల మధ్య బృందావన్ కాల్వపై కల్వర్ట్ నిర్మించాలని, స్మశానవాటికలో నీటి విద్యుత్ సౌకర్యం, రైతువేదికలో కనీస వసతులు కల్పించాలని కోరారు. దత్తప్పగూడెం నుండి ముషిపట్ల, అరెగూడెం మీదుగా మోత్కూర్ వరకు బీటి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని, పాలడుగు గ్రామంలో వర్షకాలం జిట్టొనికుంట నీరు కలుషితం అవుతుందని, జిట్టొని కుంట మంచినీటి బావికి రింగులు వేయించాలని కోరారు. నూతనంగా గ్రామపంచాయితీగా ఏర్పడిన రాగిభావి గ్రామంలో సొంత భవనం నిర్మించాలని, రాగిబావి పనకబండ గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాలలో మురుగు కాల్వలు, సీసీ రోడ్లు నిర్మించాలని, అర్హులైన పేదలందరికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పానుగుల రమేష్, కూరపాటి రాములు, రాగిబావి ఉప సర్పంచ్ పానుగుల లక్ష్మి, టౌన్ కమిటీ సభ్యులు మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహా, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు, దడిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**మోత్కూర్, ఏప్రిల్ 27,(వెలుతురు న్యూస్ ):** ప్రత్యేక తెలంగాణ కొరకు కెసిఆర్ నాయకత్వంలో ఏప్రిల్ 27 ,2001 సంవత్సరంలో ఆవిర్భవించిన నాటి తెరాస పార్టీ నేటితో 26 వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ గారి ఆదేశానుసారం మోత్కూర్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను బిఆర్ఎస్ జండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు తీపిరెడ్డి మెగారెడ్డి , కొణతం యాకుబ్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్,



కౌన్సిలర్ నల్ల మధు,రైతుబంధు మాజీ అధ్యక్షులు కొండ సొమ్మల్లు, డి. వి.ఎం. ఎస్.జిల్లా సభ్యులు దాసరి తిరుమలేష్ ,మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, జిల్లా నాయకులు పానుగల్ల విష్ణు,మంచె గోవర్ధన్ , దబ్బటి శైలజ, జిల్లా యువజన నాయకులు కూరెళ్ల పరమేష్, నాయకులు ,అన్నం దాసు విద్యాసాగర్ , చేతరాశి వెంకన్న, చొల్లేటి నరేష్,బోడిగే శ్రీను ,యశ్వంత్ చారి, దబ్బటి రమేష్, నల్ల ప్రభాకర్,మొరిగాల వెంకన్న,మొరిగాల శ్రీను, , జంగా సతీష్, పురుగుల రమేష్,బందెల శ్రీను, కురెల్ల రమేష్, దాసరి నరేష్, కూరెల్ల నాగరాజు, చెడిపల్లి ఆనందు, చుక్క అశోక్, పొన్నెబోయిన మచ్చగిరి,జంగ శివ,కురెళ్ళ సైదులు, వర్రే రాములు ,జటంగి రుశరాములు,బుర్ర వెంకన్న,జగిలపురం ఉప్పలయ్య,దాసరి నవీన్,మర్రి ఆనందం, గంగుల రాములు, తాటి లక్ష్మణ్ , కూరెళ్ళ సురేష్,ఉప్పల రమేష్, కొమ్ము సైదులు,దాసరి ఎలందర్,కందుకూరి అజయ్,అవిశెట్టి మల్లయ్య,కూరెళ్ళ సతీష్, బోడ భాస్కర్,తదితరులు పాల్గొన్నారు

# నిరాధారమైన ఆరోపణలు, విమర్శలు చేస్తే సహించేది లేదు

- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వకొలను సతీష్ బట్

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 27 వెలుతురు**



నిరాధారమైన అర్థం లేని విమర్శలు , ఆరోపణలు చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వకొలను సతీష్ బట్టు అన్నారు. సోమవారం ఆయన యాదగిరిగుట్ట పట్టణంలోని బి ఆర్ ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు నరసింహ గౌడ్ తదితరులు తనను టార్గెట్ చేస్తూ లేనిపోని విమర్శలు, నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తాను ఎవరు వద్ద ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని అటువంటి ఆధారాలు ఏమైనా ఉంటే నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. కాంగ్రెస్ నాయకులు చేసిన సవాల్ ను తాను స్వీకరిస్తున్నానని అన్నారు. 10 వ వార్డులో తన సతీమణిని పోటీ చేయించేందుకు సిద్ధమని కాంగ్రెస్ నాయకులు తిరిగి 10వ వార్డులో ఎన్నికలకు సిద్ధమా అని అన్నారు. సింహద్వారం ముందు చలివేంద్రం షెడ్డు విషయంలో వచ్చిన ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందించి తమ తప్పేమీ లేదని నిరూపించుకోవాలని అన్నారు. చలివేంద్రం ఏర్పాటు కోసం పూర్తిస్థాయిలో పకడ్బందీగా రేకుల షెడ్డు వేస్తారా ? అని ప్రశ్నించారు. దేవస్థానం స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు నాయకులు ప్రయత్నిస్తున్నారు అన్న విషయంలో వాస్తవం లేదా ? అని అన్నారు. దేవస్థానం వారు మున్సిపాలిటీకి తమ స్థలంలో రేకుల షెడ్డు వేయవద్దు అని నోటీసు పంపినా.. రేకుల షెడ్డు వేయడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుండు నరసింహ గౌడ్ తనపై లేనిపోని విమర్శలు ఆరోపణలు చేయడం మానుకోవాలని అన్నారు. మాట్లాడాలంటే తాను కూడా అనేక అంశాలపై మాట్లాడుతానని అప్పుడు కాంగ్రెస్ నాయకులు ఏమీ మాట్లాడలేదని అన్నారు. తనను తీవ్రంగా విమర్శిస్తున్న గుండు నరసింహ గౌడ్ ఒక కో ఆప్షన్ పదవి తెచ్చుకోలేని దుస్థితిలో ఉన్నారని విమర్శించారు. కౌన్సిలర్ గా పోటీ చేస్తానని టికెట్ తనకే ఖాయమని చెప్పిన గుండు నరసింహ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీలోనే విలువ లేదని అన్నారు. కౌన్సిలర్ కోసం తన ఆస్తులను అమ్ముకున్న గుండు నరసింహ గౌడ్ ప్రస్తుతము ఎక్కడ ఉన్నారని ఆయనకు ఆయనే ప్రశ్నించుకోవాలని అన్నారు. తనపై విమర్శలు చేసే ముందు ఆయన గురించి ఆలోచించుకోవాలని అన్నారు. తనపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులకు తాను సవాలు విసురుతున్నారని తాను ఏ ఛాలెంజ్ కైనా సిద్ధమని అన్నారు. తాను బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడిగా కార్యకర్తగా నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతానని స్పష్టం చేశారు. తమ పోరాటాలను జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని అన్నారు. ఇకపై కాంగ్రెస్ నాయకులు ఇలాగే ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని వారికి తగిన విధంగా ప్రజాక్షేత్రంలో బుద్ధి చెబుతామని అన్నారు. సింహద్వారం ముందు వేసిన రేకుల షెడ్డు విషయంలో ఇతర అంశాలపై కాంగ్రెస్ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా ? అని ఆయన ప్రశ్నించారు . అధికారం ఉందని తమపై ఇష్టానుసారంగా విమర్శలు ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. తనపై చేసిన ఆరోపణలకు తగిన ఆధారాలు చూపాలని లేకపోతే వారు తమ ఆరోపణలు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇకపై ఇలాగే కాంగ్రెస్ నాయకులు తనపై ఆరోపణలు విమర్శలు చేస్తే సహించేది లేదని అంతే దీటుగా సమాధానం చెబుతామని అన్నారు. తాము ఒక్కొక్కటి బయటకు తీస్తే కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేరని అన్నారు. విమర్శలు చేసే ముందు ఆలోచించి విమర్శలు చేయాలని కాంగ్రెస్ నాయకులపై బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు గుండు నరసింహ గౌడ్ కు కనీసం ఒక కో ఆప్షన్ ఇచ్చే దిక్కులేదు మీరా మా గురించి మాట్లాడేది అని ఆయన అన్నారు. మరొక నాయకుడు పొంతన లేకుండా మాట్లాడుతున్నాడని ఒకవేళ నేను భరత్ గౌడ్ దగ్గర డబ్బులు తీసుకున్నట్లయితే నేను ఏ ప్రమాణానికి అయినా సిద్ధమని కల్వకులను సతీష్ బట్టు స్పష్టం చేశారు. మరోసారి ఇలాంటి విమర్శలు చేస్తే సహించబోమని ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యాదగిరిగుట్ట పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి , ఆరె శ్రీధర్ గౌడ్ , మోతే నరసింహ , మిట్ట వెంకటేష్ , దండ్ల భానుచందర్, సర్దార్ , చిరంజీవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గుట్టలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

- పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ



**యాదగిరిగుట్ట , ఏప్రిల్ 27 (వెలుతురు):** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పట్టణ సెక్రెటరి జనరల్ పాపట్ల నరహరి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులకు సీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పేరబోయిన సత్యనారాయణ , ఆరే శ్రీధర్ గౌడ్, కల్వకొలను సతీష్ బట్, అంకం నరసింహ, బూడిద సురేందర్, కొన్యాల నరసింహారెడ్డి, గ్యాదపాక క్రాంతి, దండ్ల బాను, కరుణాకర్ మోతే నరసింహ , సిహెచ్ చిరంజీవి, మిట్ట వెంకటేష్ గౌడ్, సర్దార్, పబ్బాల సాయి చందు, ఆకుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సురిగి నరసింహ గౌడ్ ని సన్మానించిన రత్నం ఫౌండేషన్ సభ్యులు

**మునుగోడు వెలుతురు ఏప్రిల్ 27::** సోమవారం రోజున రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత శిక్షణ కార్యక్రమం భాగంలో(IIT JEE/NEET/ EAPCET) మండల కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సురిగి నరసింహ గౌడ్ గారిని రత్నం ఫౌండేషన్ సభ్యులు సన్మానించారు.



# తుమ్మలగూడెం ఐకేపీ కేంద్రంలో దాన్యం కొనుగోలు చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి



**రామన్నపేట , ఏప్రిల్ 27 (వెలుతురు):** గ్రామం తుమ్మలగూడెం దాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలను ప్రారంభించి కొనుగోలు చేయాలని, వెంటనే రైస్ మిల్లు అలాట్మెంట్ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వ యంత్రాంగన్ని డిమాండ్ చేశారు. స్థానిక విద్యుత్ కార్యాలయం ముందు పోసిన 74 దాన్యం కుప్పలను పరిశీలన చేసి అనంతరం మాట్లాడుతూ గ్రామంలో రైతులు పోసిన దాన్యం రాసులకు కాంటా పెట్టక పోవడంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. గత సీజన్లో కూడా ఇక్కడే పోయడం జరిగిందని మార్కెట్ ప్రారంభించి 15రోజులు దాటుతుందని ఇప్పటి వరకు నిర్వాహకులను కేటాయించలేదని అన్నారు. వెంటనే కొనుగోలును ప్రారంభించాలని లేని పక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చెప్పడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి గన్నేబోయిన విజయభాస్కర్, మండల కమిటి సభ్యులు మీర్ ఖాజా అలీ, శాఖ కార్యదర్శి గన్నేబోయిన శ్రీనివాస్, నాయకులు రాదారపు మల్లేష్, బోనగిరి శ్రీనివాస్, అశోక్, సుర సత్తయ్య గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**మునుగోడు, ఏప్రిల్ 27 (వెలుతురు )::** మండలంలోని ఇప్పర్తి గ్రామంలో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును సోమవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.53 వేల చెక్కును గ్రామ సర్పంచ్ చీమల రాజు యాదవ్ ఇరిగి క్రిష్టమ్మకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవసర సమయంలో ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బొజ్జ మల్లయ్య,మద్ది చంద్రారెడ్డి,బొజ్జ మారయ్య,మేకల యాదగిరి,మేకల కృష్ణయ్య, చీమల అంజయ్య,చీమల వెంకటేష్,చీమల శ్రీశైలం, దోటి శంకర్,బూడిద నర్సింహా, మద్ది బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



**రామన్నపేట ఏప్రిల్, 26 (వెలుతురు న్యూస్ ):** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం జెండా ఆవిష్కరణ చేసి పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించడం జరిగింది. వేడుకలను ఉద్దేశించి 27 ఏప్రిల్ 2001 జలదృశ్యంలో పార్టీని స్థాపించి కెసిఆర్ 14 సంవత్సరాల పాటు ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి సాధించిన రాష్ట్రంలో సకలజనులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద కుటుంబాలలో వెలుగును నింపిన నాయకుడు కేసీఆర్ అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య జిల్లా నాయకులు ఎస్కే చాంద్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ ఉప సర్పంచ్ చొప్పరి నరసింహ నాయకులు నోముల యాదగిరి, దుండగుల సమ్మయ్య, నక్క నరేందర్, జాల అమరేందర్ రెడ్డి, జెట్టి శివప్రసాద్, నల్ల సైదులు, ఆవుల శ్రీధర్, చిప్పలపల్లి రవి, గాదె శంకర్, వర్కల రమేష్, ఎండి హరీప్, బైరు హరికృష్ణ, వర్కల మల్లేష్, ఎర్రబోయిన సత్తయ్య, గట్టు ముత్తయ్య, పోషబోయిన నాగరాజు, ఏసబోయిన మల్లేశం తదితరులు పాల్గొనడం జరిగింది.

# గో ఆరాధన ఉద్యమంలో భాగంగా తహసిల్దార్ కు వినతి పత్రం





**రామన్నపేట , ఏప్రిల్ 27 (వెలుతురు న్యూస్ ):** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో గల జగద్గురు శ్రీ ఆది శంకర గోశాల ఆధ్వర్యంలో గోవును జాతీయ గోమాతగా ప్రకటించాలని ఇంద్రపాలనగరం గ్రామం మరియు మండల కేంద్రంలో బైకులతో భారీ ర్యాలీ నిర్వహించి, మండల తహసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి,పోలీసు శాఖ వారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం గోశాల నిర్వాహకులు మండల నరసింహ మాట్లాడుతూ తమ గోషాల తరఫున గోరక్షణా చర్యలు చేపడుతున్నామని,గోరక్షనే తమ ఊపిరని, అక్రమ కబేలాలను మూసివేయాలని.గోమాతకి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చి, మన జాతీయ గోమాతగా ఆమోదించేంతవరకు తమ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందని. గోహత్యను ఆపడానికి అందరం పాత్రదారులం అవుదామని, గోశాలకు సరైన హక్కులను ప్రభుత్వం కల్పించాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి మొగులయ్య, మండల నరసింహ, కె. వెంకటేష్, రాహుల్, మండల కృష్ణ, పూస నవీన్, కాలేరు నాగరాజు, కైరంకొండ సంతోష్ కుమార్, కైరంకొండ రాజేష్ కుమార్, బోయిని శివకుమార్,గుర్రం లక్ష్మణ్ బాబు, నాగరాజు, అవినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్**

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 27 :** గ్రామం ఇంద్రపాలనగరం ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు కొరకు ఉద్యమ పార్టీ గా ఏర్పడి తెలంగాణ సాధించుకున్నాక, రాజకీయ పార్టీ గా మారి రాష్ట్ర రాజకీయాలను శాశించి ప్రజల గుండెలలో చెరగని ముద్ర వేసిన తొలి తెలంగాణా ముఖ్యమంత్రి గా కెసిఆర్ ఎన్నికై చరిత్ర సృష్టించిన బి.ఆర్. ఎస్.పార్టీ ఆవిర్భవించి నేటికి 26 సంవత్సరాలు అవుతున్న శుభ సందర్భంగా,ఇంద్రపాలనగరం బి ఆర్ ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఉప సర్పంచ్ నల్ల జయసుధ స్వామి వార్డ్ మెంబెర్ లు వడ్లకొండ లక్ష్మి, మల్లేశం వరికుప్పల స్వామి, పుట్టల లక్ష్మి ముత్యాలు, సీనియర్ నాయకులు మందడి విధ్యాసాగర్ రెడ్డి మాజీ ఏఎంసి డైరెక్టర్, మండల నాయకులు రాస వెంకటేష్, కార్యదర్శి రవ్వ నర్సింహా, ఈర్లపల్లి మల్లయ్య, మందడి శ్రీధర్ రెడ్డి, సింగణబోయిన సత్యనారాయణ మాజీ పాలసంగం చైర్మన్, సింగణబోయిన దశరథ మాజీ ఏఎంసి డైరెక్టర్,గర్ధాస్ కరుణాకర్ మాజీ ఏఎంసీ డైరెక్టర్, సింగణబోయిన మల్లేశం, కంబాలపల్లి శ్రీశైలం, నీరుడు నరేష్, సింగణబోయిన మల్లేశం ఆర్టీసీ, మంటి బిక్షపతి, ఈర్లపల్లి రమేష్, చిన్నలచ్చి చంద్రయ్య, రాధారపు శ్రీనివాస్, గర్ధాస్ సాయి, గడ్డం సాయి, మట్ట యాదయ్య, చిన్నలచ్చి కిష్టయ్య, నల్ల చంద్రయ్య, గోళ్లేపల్లి యాదయ్య, ఎండీ. ఖలీల్, హన్మంత్, పెండేల సత్తయ్య, గండు స్వామి, కట్ట చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేట పట్టణంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి



**బిల్ కలెక్టర్ అనురాధ కి వినతి పత్రం.**

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 27:** సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా రామన్నపేట పట్టణంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని గ్రామ.పంచాయతీ బిల్ కలెక్టర్ అనురాధ కి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు సిపిఎం పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ మాట్లాడుతూ 619 సర్వే నెంబర్లు లో లోతుకుంట అక్రమ కబ్జాకు గురవుతుందని సిమెంటు ఇటుక తయారీ కోసం కబ్జాన్ ఏర్పాటు చేసుకొని భూమిని చెర పడుతున్నారని. అట్టి భూమిని సర్వే చేసి హద్దురాళ్ళను ఏర్పాటు చేయాలని.7.వార్డులో అసంపూర్తిగా ఉన్న మోరీల ను,నిర్మించాలని.14. వ. వార్డులో కోర్టు కాలనీ.నుండి పెద్ద మోరి వరకు అండర్ గ్రౌండ్ మోరి నిర్మించాలని. అమ్మను బోల్ రూట్ లో మోకాళ్ళ సోమయ్య ఇంటిదగ్గర ప్రమాదకరంగా ఉన్న మోరిని నిర్మించాలని సకరికుంట నుండి హాస్పటల్ మోరి వరకు వరద కాలువ నిర్మించాలని.12.వ. వార్డులో పద్మశాలి కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మించాలని. మాజీ సర్పంచి మొగులయ్య ఇంటిదగ్గర అసంపూర్తిగా ఉన్న మోరిని పునరుద్ధరించాలని వివిధ సమస్యలతో కూడిన వినత్పత్రం. బిల్ కలెక్టర్ అనురాధ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పల్లె సత్యం. వెంకట్ రెడ్డి బావడ్లపెల్లి సత్యం,గంజి అశోక్, బోల్లవెంకటేశ్వర్లు రాసాల రమేశ్,నకిరేకంటి సురేశ్ మునుకుంట్ల రాణి, కుందూరు వెంకటేశ్వర్లు, గొరిగే మల్లేశం, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సడన్ చెకింగ్‌లో బైక్ దొంగల గుట్టు రట్టు



- **నాలుగు మోటార్‌సైకిళ్లు స్వాధీనం...**
- **నలుగురు దొంగల్లో ఇద్దరు అరెస్ట్, ఇద్దరు మైనర్లు అదుపులో...**
- **పొదల్లో దాచిన వాహనాలు వెలికితీత...**

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌ను పట్టణ పోలీసులు పట్టుకున్నారు. సోమవారం ఓల్డ్ RTO చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో రెండు మోటార్‌సైకిళ్లపై అనుమానాస్పదంగా వెళ్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు గమనించారు. వారిని ఆపేందుకు ప్రయత్నించగా, వారు పారిపోవడానికి యత్నించగా వెంటనే పట్టుకున్నారు.
వారిని విచారించగా జంథే అభిషేక్, కాంబ్లే ఆకాష్ మరియు ఇద్దరు మైనర్ బాలురని గుర్తించారు. మోటార్‌సైకిళ్ల పత్రాలపై ప్రశ్నించగా, ఈ నెల 7, 8 తేదీలలో జహీరాబాద్ పట్టణంలోని వివిధ కాలనీల్లో నాలుగు మోటార్‌సైకిళ్లను దొంగిలించినట్లు ఒప్పుకున్నారు.
వారి వద్ద ఉన్న రెండు మోటార్‌సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకోగా, మరిన్ని రెండు వాహనాలను సమీపంలోని ప్రైవేట్ స్థలంలో పొదల్లో దాచినట్లు చెప్పడంతో వాటిని కూడా వెలికితీశారు. దీంతో మొత్తం నాలుగు దొంగిలించిన మోటార్‌సైకిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.
ఈ మేరకు జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, నిందితులను అరెస్ట్ చేసి, స్వాధీనం చేసుకున్న వాహనాల యజమానులకు సమాచారం అందించినట్లు సబ్ ఇన్స్పెక్టర్ కె. వినయ్ కుమార్ తెలిపారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ నర్సిములు, కానిస్టేబుల్స్ అస్లాం, ఓందేవ్, పృథ్వీరాజ్ కీలక పాత్ర పోషించారు.

## నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి



- **పార్లమెంట్ ఇంచార్జ్ జి శుక్లవర్ధన్ రెడ్డి..**

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**

అర్హులైన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, నిరుపేద కుటుంబంలో ఎవరైనా అనారోగ్యానికి గురై వైద్యం సొంత ఖర్చులతో వైద్యం చేసుకొని ఆసుపత్రిలో అయినా ఖర్చుల బిల్లులను ప్రభుత్వానికి అందించిన యెడల రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ నిధులను మంజూరు చేస్తుందని పార్లమెంట్ ఇంచార్జ్ గంకటి శుక్లవర్ధన్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ వార్డుకి చెందిన సింగ విశ్వనాథ్ తండ్రి జగదీష్ తండ్రి సింగ నారాయణకు స్థానిక పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్ సిఫరసుతో మంజూరైనా సీఎం రిలీఫ్ చెక్కును మార్కెట్ కమిటీ డైరెక్ట్ మొహమ్మద్ జాఫర్ తో కలిసి శుక్లవర్ధన్ రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నిరుపేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చెయ్యడంతో పాటు రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. చెక్కును అందుకున్న లబ్ధిదారుడు సింగ విశ్వనాథ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజానర్సింహా, ఎంపీ సురేష్ షేట్కార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## గోమాత రక్షణకు జహీరాబాద్‌లో మహిళల మహా ర్యాలీ



- **గోహత్య నిషేధం, జాతీయ ప్రాణి హోదా కోసం గట్టిగా డిమాండ్...**
- **కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలకు వినతిపత్రాలు సమర్పణకు నిర్ణయం...**
- **వదిలివేసిన పశువుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి....**
- **"ప్రతి పౌరుడి బాధ్యత గో సంరక్షణ" – హాస్బి పూర్ణిమ...**
- **జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**

గో సన్మాన్ ఆహ్వాన్ అభియాన్‌లో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో గో సంరక్షణ కోసం మహిళలు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఆత్మనిర్భార్ మహిళా యోజన జహీరాబాద్ నిర్వాహకులు, విశ్వమాంగల్య మహాసభ జిల్లా కోఆర్డినేటర్ హాస్బి పూర్ణిమ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీకి స్థానిక మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి గోమాత రక్షణపై తమ మద్దతు తెలియజేశారు. ర్యాలీ సందర్భంగా పాల్గొన్న మహిళలు గోమాతను సంరక్షించాల్సిన అవసరాన్ని బలంగా ప్రస్తావిస్తూ, దేశవ్యాప్తంగా గోహత్యను పూర్తిగా నిషేధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోమాతను జాతీయ ప్రాణిగా వెంటనే ప్రకటించాలని కూడా వారు కోరారు. ఈ అంశాలపై కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించేందుకు తహసీల్దార్ల ద్వారా రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్లు మరియు ముఖ్యమంత్రులకు వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించారు.
ఈ సందర్భంగా హాస్బి పూర్ణిమ మాట్లాడుతూ, గో సంరక్షణ కేవలం ఒక ఆధ్యాత్మిక అంశం మాత్రమే కాకుండా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. గోమాతకు ఉన్న ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించి, వాటి సంరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆమె పిలుపునిచ్చారు. అలాగే, ప్రస్తుతం రోడ్లపై వదిలివేయబడుతున్న పశువుల సమస్య తీవ్రంగా మారుతున్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటామని, గో సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం, వదిలివేసిన పశువులను సంరక్షించడం వంటి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. గోవులను నిర్లక్ష్యంగా రోడ్లపై వదిలేయకుండా ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ ర్యాలీ ద్వారా గో సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, అలాగే ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగి విజయవంతంగా ముగిసింది.

# హజ్ యాత్రకు వెళుతున్న జుబేర్‌కు ఘన సన్మానం

- **విజయవంతమైన యాత్ర కోసం తన్వీర్ ఆకాంక్ష**

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**

హజ్ యాత్రకు వెళుతున్న సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు, సామాజిక కార్యకర్త మహమ్మద్ జుబేర్‌ను ఘనంగా సన్మానించారు. ఆయన ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (TGIDC) మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ జుబేర్ నివాసానికి వెళ్లి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా తన్వీర్ పూలమాలలు వేసి, శాలువతో కప్పి జుబేర్‌ను ఘనంగా సత్కరించారు. హజ్ యాత్ర విజయవంతంగా పూర్తవాలని, సుఖసంతోషాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.అనంతరం మాట్లాడుతూ, హజ్ యాత్ర ప్రతి ముస్లిం జీవితంలో అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక ప్రయాణమని ఆయన పేర్కొన్నారు. ఈ యాత్ర ద్వారా మనిషి ఆత్మశుద్ధి సాధించడంతో పాటు నైతిక విలువలను పెంపొందించుకుంటాడని అన్నారు. భక్తి, సహనం, సమానత్వం వంటి గొప్ప సందేశాలను హజ్ యాత్ర ప్రతి యాత్రికుడికి అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాఊఫ్, బిజీ, సందీప్, సాజిత్, నవీద్, మోయిస్ తదితరులు పాల్గొని మహమ్మద్ జుబేర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం సాదాసీదాగా జరిగినప్పటికీ, ఆధ్యాత్మిక భావోద్వేగంతో నిండిన వాతావరణంలో జరిగింది.



## జహీరాబాద్‌లో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **గులాబీ జెండా ఎగరవేత, నాయకుల సందేశాలు...**

జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి మరియు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు ఆదేశాలపై ఈ కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్ వద్ద మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం, బీఆర్ఎస్ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండల అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల అధ్యక్షులు నర్సింలు ఆధ్వర్యంలో గులాబీ జెండాను ఘనంగా ఎగరవేశారు. కార్యక్రమం సందర్భంగా పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ గడ్డపై అవతరించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన శక్తిగా నిలిచిందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలు, రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి లక్ష్యంగా పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. "రైతే రాజు" అనే నినాదంతో దేశ రాజకీయాల్లో సరికొత్త మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ముందుకు సాగుతోందని చెప్పారు. గతంలో అసాధ్యంగా భావించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను సుసాధ్యం చేసి తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను మార్చిన ఘనత బీఆర్ఎస్‌కే చెందుతుందని నాయకులు అన్నారు. అలాగే, పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు, జహీరాబాద్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు యాకూబ్, అబ్దుల్లా, గౌస్ గౌరీ, మజ్జిగ విశ్వేశ్వర్, ప్రవీణ్, జాకీర్, దీపక్, మహిపాల్, పాండు తదితరులు పాల్గొన్నారు. అలాగే నాయకులు పురుషోత్తం రెడ్డి, దత్తాత్రి, నసీర్, చౌహాన్ రవి కుమార్, అక్బర్, మహమ్మద్ అలీ, ముత్యాల శివకుమార్, శివకుమార్ స్వామి, అఫ్సర్ మొహియుద్దీన్, గణేష్, ఆర్ సుభాష్, చంద్రయ్య, ఇస్సాం, హాశం, నరసింహ రెడ్డి, అలీం తదితరులు హాజరయ్యారు. జహీరాబాద్ మండలానికి చెందిన సర్పంచులు దాసరి మచ్చేందర్ (హోతి బి), చల్లా శ్రీనివాస్ రెడ్డి (అల్గోల్), మోహన్ రాథోడ్ (శేఖపూర్ తాండా), శ్రీనివాస్ (బుచినెల్లి), రాథోడ్ భీమ్ రావు నాయక్ (హుగ్గెల్లి తాండా)తో పాటు మాజీ ఎంపీటీసీ రాములు, బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, నవీన్ తేజ, గంట శ్రీనివాస్, విజయ్ రాథోడ్, ప్రసాద్, రాజు, నరేష్, నాగేష్, కమలాకర్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఝరాసంఘం మండలానికి చెందిన నాయకులు నరసింహ గౌడ్, వెంకట్ రెడ్డి, నాగన్న, సయ్యద్, శ్రీనివాస్ రెడ్డి, బాల్ రాజ్, నాగేందర్, శశివర్ధన్ రెడ్డి, రాజు తదితరులు హాజరయ్యారు. మొగుడంపల్లి మండలానికి చెందిన సర్పంచులు నాగిశెట్టి (ఇప్పెపల్లి), సుదర్శన్ రెడ్డి (గుడుపల్లి), మాజీ సర్పంచ్ సురేష్, ఈశ్వర్ రెడ్డి, నరసింహ రెడ్డి, చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.
న్యాల్కల్ మండలానికి చెందిన సర్పంచులు ప్రవీణ్ (హద్నూర్), అశోక్ పాటిల్ (ఇబ్రహీంపూర్), మాజీ సర్పంచ్ మారుతి, నాగేష్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్వీ నాయకులు ఓంకార్ మడవాళ్, ఫయాజ్, ఇక్బాల్, సుధీర్, ముబీన్, ఇంజిమాం, మోహన్ తదితరులు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



## డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ లో ఘనంగా అంతర్జాతీయ విత్తనోత్సవం ఘన విజయం


- **మహిళా రైతులు, జీవ వైవిధ్యానికి బలమైన వేదిక...**
- **45 గ్రామాల నుంచి మహిళా రైతుల భాగస్వామ్యం...**
- **100కు పైగా సంప్రదాయ విత్తనాల ప్రదర్శన...**
- **జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పరిసర ప్రాంతంలో డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ విత్తనోత్సవం ఘనంగా ముగిసింది. ఈ ఉత్సవం గ్రామీణ మహిళా రైతులకు, వ్యవసాయ నిపుణులకు, సంస్థలకు ఒక వేదికగా నిలిచి సంప్రదాయ విత్తనాల పరిరక్షణ, జీవ వైవిధ్యం, సహజ వ్యవసాయ విధానాల ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటి చెప్పింది.
ఈ కార్యక్రమంలో 45 గ్రామాల నుంచి సుమారు 100 మంది మహిళా రైతులు పాల్గొని 100కు పైగా విత్తన రకాలను ప్రదర్శించారు. జొన్నలు, సజ్జలు వంటి మిల్లెట్స్, పప్పుధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు, నూనె గింజలు వంటి అనేక సంప్రదాయ పంటలు ప్రదర్శనలో భాగమయ్యాయి. ఈ విత్తనాల ప్రదర్శన గ్రామీణ వ్యవసాయ జీవ వైవిధ్యాన్ని స్పష్టంగా ప్రతిబింబించింది.
**విత్తనాల సంరక్షణపై అవగాహన:** విత్తన సంరక్షకురాలు లక్ష్మమ్మ మాట్లాడుతూ, విత్తనాల పరిరక్షణ ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. కమ్యూనిటీ సీడ్ బ్యాంకుల ద్వారా గ్రామాల్లో విత్తనాల నిల్వ, మార్పిడి జరుగుతోందని చెప్పారు. DDS ద్వారా నగర ప్రజలకు, 20కు పైగా సంస్థలకు ఉచితంగా విత్తనాలు అందజేస్తున్నామని తెలిపారు.
**జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు:** డా. వరప్రసాద్ (కృషి విజ్ఞాన్ కేంద్రం) మాట్లాడుతూ, జహీరాబాద్ ప్రాంతంలో DDS సహకారంతో మహిళా రైతులు 36 రకాల పంటలను సాగు చేస్తున్నారని తెలిపారు. DDS కార్యక్రమాలకు United Nations Development Programme మద్దతు లభించడం విశేషమని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలోని అనేక కృషి విజ్ఞాన్ కేంద్రాలు DDS నమూనాను అనుసరిస్తున్నాయని వివరించారు.
**రైతుల జ్ఞానానికి ప్రాధాన్యం:** Centre for Sustainable Agriculture ట్రైనింగ్ సెంటర్ అధిపతి గౌరీశంకర్ మాట్లాడుతూ, విత్తనాలపై పీహెచ్డీ చేసినా, నిజమైన జ్ఞానం రైతుల నుంచే లభిస్తుందని అన్నారు. సంప్రదాయ జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందని సూచించారు.
**వ్యవసాయంలో సవాళ్లు:** వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి మాట్లాడుతూ, జహీరాబాద్ ప్రాంతం సమగ్ర వ్యవసాయానికి ప్రసిద్ధి అయినప్పటికీ, పశుసంవర్ధక వ్యవస్థ తగ్గిపోవడం ఒక పెద్ద సమస్యగా మారిందన్నారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు.
**సందర్శకుల స్పందన:**
లావణ్య అనే సందర్శకురాలు మాట్లాడుతూ, ఈ విత్తనోత్సవం తనకు కొత్త అనుభవమని, ప్రతి గ్రామంలో 20కి పైగా పంటలు సాగు చేస్తున్న రైతులను చూసి ఆశ్చర్యపోయానని అన్నారు. సంప్రదాయ పంటల పరిరక్షణకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.
**కమ్యూనిటీ సీడ్ బ్యాంకుల ప్రాధాన్యం:**
DDS ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. దివ్య మాట్లాడుతూ, యువతకు విత్తన సంరక్షణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కమ్యూనిటీ సీడ్ బ్యాంకులు గ్రామాల్లో ఐక్యతను పెంచి, ఆహార భద్రతకు భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు. ఈ అంతర్జాతీయ విత్తనోత్సవం సంప్రదాయ విత్తనాల పరిరక్షణకు, మహిళా రైతుల సాధికారతకు ఒక ప్రేరణగా నిలిచింది. స్థిరమైన వ్యవసాయం, జీవ వైవిధ్య పరిరక్షణ దిశగా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని నిపుణులు అభిప్రాయపడ్డారు.






## నిజామాబాద్–కామారెడ్డి జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్లు, హౌసింగ్ పథకాల పురోగతిపై సమీక్ష




**కామారెడ్డి ప్రతినిధి (వెలుతురు) ఏప్రిల్ 27:**

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు, 2BHK హౌసింగ్ పథకాల పురోగతి పై హైదరాబాద్‌లోని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ భవనంలో సోమవారం నిర్వహించిన కీలక సమీక్ష సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. సమావేశంలో పథకాల అమలు వేగవంతం చేయడం, అర్హులైన పేదలకు గృహాలు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం పేదల గృహ స్వప్నాన్ని సాకారం చేయడంలో కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇండ్లు, 2BHK పథకాలు సామాన్య ప్రజల జీవితాల్లో గొప్ప మార్పును తీసుకువస్తాయని పేర్కొన్నారు.
ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి , సంబంధిత ఎమ్మెల్యేలు, హౌసింగ్ ఎండీ గౌతమ్ , నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## భూలక్ష్మి దేవి జాతరలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పట్టు వస్త్రాల సమర్పణ



**నారాయణఖేడ్ (వెలుతురు) ఏప్రిల్ 27:**

సంగారెడ్డి జిల్లా :నారాయణఖేడ్ మండలం తుర్కాపల్లి గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ భూలక్ష్మి దేవి వార్షిక జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తుర్కాపల్లి మాజీ సర్పంచ్ మరియు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుమ్మరి పరమేశ్ గారి ఆహ్వానం మేరకు నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ భూలక్ష్మి అమ్మవారి దయతో తుర్కాపల్లితో పాటు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో విలసిల్లాలని" ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బి ఆర్ ఎస్ మండల నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతర సందర్భంగా గ్రామంలో కోలాటాలు, భజన కార్యక్రమాలు,నిర్వహించారు.

# డిజిటల్ పాలనే లక్ష్యం

- సింగపూర్‌లో మంత్రులకు ప్రత్యేక శిక్షణ - ముగిసిన ఉన్నత స్థాయి శిక్షణ కార్యక్రమం
- - సింగపూర్ తరహాలో పౌర సేవల్లో సాంకేతిక విప్లవం - 'డిజిటల్ టు ది కోర్' నినాదంతో సమర్ధవంతమైన పాలన
- - సింగ్‌పాస్ తరహాలో సురక్షిత డిజిటల్ గుర్తింపుపై అధ్యయనం - హెల్త్‌హబ్ విధానంతో రోగుల వైద్య చరిత్ర డిజిటలీకరణ - సింగపూర్ సాంకేతిక నిపుణులను సత్కరించిన ఏపీ బృందం
- - స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాల సాధనలో కీలక మార్పులు - శిక్షణ పూర్తి చేసిన మంత్రులకు సర్టిఫికెట్ల అందజేత

**సింగపూర్ వెలుతురు ఏప్రిల్ 27:**




ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలను మరింత వేగవంతం చేసే క్రమంలో సింగపూర్‌లో జరుగుతున్న ఏపీ మంత్రుల ఉన్నత స్థాయి శిక్షణ కార్యక్రమం సోమవారంతో ఘనంగా ముగిసింది. పర్యటనలో భాగంగా ఏడో రోజున సింగపూర్ ప్రభుత్వ డిజిటల్ పరివర్తన, పౌర సేవల్లో ఆధునిక సాంకేతికత వినియోగంపై మంత్రుల బృందం లోతుగా అధ్యయనం చేసింది. రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి, వంగలపూడి అనిత, సత్య కుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్ ఈ బృందంలో ఉండి అక్కడి పరిపాలనలోని మెళకువలను పరిశీలించారు. కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలకు వేగంగా సేవలు అందించేందుకు సాంకేతికతను ఎలా వాడుకోవాలో వారు తెలుసుకున్నారు. సింగపూర్ ప్రభుత్వం సుదీర్ఘ కాలంగా అమలు చేస్తున్న వినూత్న విధానాలు ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి ఎంతగానో తోడ్పడతాయని మంత్రులు విశ్వాసం వ్యక్తం చేశారు. సింగపూర్ ప్రభుత్వం అనుసరిస్తున్న 'డిజిటల్ టు ది కోర్, అండ్ సర్వ్స్ విత్ హార్ట్' అనే నినాదం మంత్రులను అమితంగా ఆకర్షించింది. పాలనలో సాంకేతికతను అంతర్భాగం చేస్తూనే, ప్రజల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించడం అక్కడి ప్రత్యేకత. సింగపూర్ ప్రభుత్వ టెక్నాలజీ విభాగం నిపుణుడు టాన్ ఎంగ్ ఫెంగ్ మంత్రుల బృందానికి అక్కడి డిజిటల్ వ్యూహాల గురించి వివరణ ఇచ్చారు. ప్రధానంగా 'సింగ్‌పాస్' వంటి అత్యంత సురక్షితమైన డిజిటల్ గుర్తింపు కార్డు ద్వారా పౌరులు ప్రభుత్వ సేవలను ఇంట్లో కూర్చునే ఎలా పొందుతున్నారో మంత్రులు ప్రత్యక్షంగా చూశారు. ఈ విధానం వల్ల అవినీతికి తావు లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సేవలు నేరుగా ప్రజలకు అందుతున్నాయి. మన రాష్ట్రంలోనూ ఇదే తరహాలో పారదర్శకమైన సేవలు అందించేందుకు గల అవకాశాలను ఈ సందర్భంగా మంత్రులు చర్చించారు. ఆరోగ్య రంగంలో సింగపూర్ సాధించిన అద్భుత ప్రగతిని మంత్రులు ప్రత్యేకంగా పరిశీలించారు. 'హెల్త్‌హబ్' యాప్ ద్వారా ప్రతి పౌరుడి సమగ్ర వైద్య చరిత్రను డిజిటల్ రూపంలో భద్రపరచడంపై వారు ఆసక్తి కనపరిచారు. ఈ విధానం వల్ల రోగి ఏ ఆసుపత్రికి వెళ్లినా గతంలో చేయించుకున్న పరీక్షల వివరాలు, వాడిన మందుల సమాచారం వైద్యులకు తక్షణమే అందుబాటులోకి వస్తుంది. అత్యవసర సమయాల్లో ఈ సమాచారం ప్రాణాలు కాపాడేందుకు ఎంతో కీలకంగా మారుతోంది. నగర పాలనలో డిజిటల్ పబ్లిక్ సర్వీస్ విధానాలను ఎలా అనుసంధానం చేయాలనే అంశంపై మంత్రులు విస్తృతంగా చర్చించారు. ఏపీలో కూడా ప్రతి ఒక్కరికీ ఒక డిజిటల్ హెల్త్ ఐడీ సృష్టించి, తద్వారా మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ఆలోచనలు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'స్వర్ణాంధ్ర 2047' విజన్ సాధనలో ఈ సింగపూర్ పర్యటన ఒక మైలురాయిగా నిలవనుంది. అక్కడి ఉత్తమ విధానాలను మన రాష్ట్ర పరిస్థితులకు అనుగుణంగా మార్చుకుని అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన, వేగవంతమైన పౌర సేవలు, ఆరోగ్య సమాచార నిర్వహణ వంటి అంశాల్లో విప్లవాత్మక మార్పులు రానున్నాయి. ఏడు రోజుల శిక్షణ ముగిసిన సందర్భంగా సింగపూర్ కోపరేషన్ ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధులు ఏపీ మంత్రులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా తమకు అమూల్యమైన సమాచారాన్ని అందించిన నిపుణుడు టాన్ ఎంగ్ ఫెంగ్‌ను మంత్రులు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ పర్యటన ద్వారా పొందిన జ్ఞానం ఆంధ్రప్రదేశ్‌ను ఆధునిక సాంకేతిక కేంద్రంగా మార్చేందుకు దోహదపడుతుందని మంత్రులు పేర్కొన్నారు.

# కేంద్ర విధానాలతో రైతుల పరిస్థితి ఆగమాగం

- **యూస్ తో ట్రేడ్ అంటే దేశ రైతుల గొంతు కోయడమే.**
- **ఒప్పంద విషయాలు బయటికి వచ్చినందుకే పతనమయిన మొక్కజొన్న, సోయాబీన్ ధరలు**
- **యూఎస్ తో ఒప్పందం కుదిరితే ధరలు మరింత పతనమయ్యే అవకాశం**
- **కేంద్రం ప్రకటించే MSP కి చట్టబద్ధత కల్పించనంత వరకు రైతులు మద్ధతు ధర పొందలేరు.**
- **కేంద్రం రాష్ట్రాలతో చర్చిచకుండా, సహకార సమాఖ్య వ్యవస్థకు విరుద్ధంగా పనిచేస్తుంది.**
- **ఎరువుల సరఫరాలపై స్పష్టత ఇవ్వాలి**
- **వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**




**హైదరాబాద్, వెలుతురు ఏప్రిల్ 27:**
నాగర్‌కర్నూల్ జిల్లాలోని దిండి కట్ట ఖరీఫ్ సీజన్‌కు ముందు దేశవ్యాప్తంగా, రైతులలో తీవ్ర అనిశ్చితి నెలకొన్నది. ప్రతిపాదిత ఇండియా-అమెరికా వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో మార్కెట్ పరిస్థితులు మారిపోతాయనే భయం రైతుల్లో పెరిగింది. వ్యవసాయం దేశంలో సుమారు 45 శాతం ప్రజలకు ఉపాధి కల్పించే కీలక రంగం కావడంతో, ఈ రంగంపై ప్రభావం చూపే నిర్ణయాలు అత్యంత జాగ్రత్తగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే ప్రస్తుతం తీసుకుంటున్న నిర్ణయాల్లో స్పష్టత లేకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. ఖరీఫ్ సీజన్ ముందు సాధారణంగా రైతులు పంటల ఎంపిక, పెట్టుబడుల ప్రణాళిక, మార్కెట్ పరిస్థితుల అంచనాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకునే సమయంలో, ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. వాణిజ్య ఒప్పందం కారణంగా ఏర్పడిన అనిశ్చితి వల్ల రైతులకు ఏ పంట వేయాలి, ఎంత విస్తీర్ణంలో సాగు చేయాలి అనే విషయాల్లో కేంద్రం నుండి మార్గదర్శకాలు అందడం లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా స్పష్టమైన దిశానిర్దేశం లేకపోవడంతో రాష్ట్రాలు సందిగ్ధంలో పడిపోయాయి. ఈ ఒప్పందంకి సంబంధించి బయటికి వస్తున్న విషయాల ప్రభావం ఇప్పటికే మార్కెట్‌లో కనిపించడం ప్రారంభమైంది. మక్కజొన్న ధరలు సుమారు 30 శాతం వరకు పడిపోవడం, సోయాబీన్ , పత్తి ధరలు 20 శాతం వరకు తగ్గడం వంటి పరిణామాలు రైతులకు ముందస్తు హెచ్చరికగా నిలుస్తున్నాయి. దేశంలో మక్కజొన్న ఉత్పత్తి రికార్డు స్థాయిలో చేరుకున్నప్పటికీ, మార్కెట్ లలో రైతులు MSP కంటే తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితికి తీసుకువచ్చారు. ఇది మార్కెట్‌లో ఉన్న అసమతుల్యతను స్పష్టంగా చూపిస్తుంది. వాణిజ్య ఒప్పందం అమల్లోకి వస్తే అమెరికా నుంచి DDGS (పశువుల ఆహారం) మరియు సోయా ఆయిల్ దిగుమతులు పెరిగే అవకాశం ఉంది. దీని వల్ల దేశీయంగా సోయాబీన్ డిమాండ్ తగ్గిపోవడం, మొక్కజొన్న వినియోగం పడిపోవడం జరుగుతుంది. ఈ పరిణామాలు రైతులను పంటలు మార్చుకోవాల్సిన పరిస్థితికి నెడతాయి. ముఖ్యంగా తెలంగాణలో మక్కజొన్న మరియు నూనెగింజల సాగుపై ఆధారపడిన రైతులకు ఇది తీవ్ర నష్టం కలిగించే అంశంగా మారుతుంది. ఇప్పటికే MSP వ్యవస్థ రైతులకు పూర్తిస్థాయి భరోసా ఇవ్వలేకపోతున్నారని కేంద్రంపై విమర్శ ఉంది. కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా MSP ప్రకటిస్తున్నా వాటికి చట్టబద్ధత కల్పించకపోవడంతో ఇప్పటికి రైతులు మార్కెట్ మాయజాలంలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. కేంద్ర MSP ప్రకటించిన పంటలను సమగ్రంగా కొనుగోలు చేయడంలో విఫలమవుతోంది. ముఖ్యంగా మొక్కజొన్న విషయంలో కేంద్రం కొనుగోలు బాధ్యతను నిర్వర్తించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. సోయాబీన్, శనగలు, పెసర్లు వంటి పంటల కొనుగోళ్లలో కూడా పరిమితులు విధించడం వల్ల మిగిలిన పంటల కొనుగోలు బాధ్యత భారం రాష్ట్రాలపై మోపుతున్నది. రైతు ప్రయోజనాలే పరమావధిగా పనిచేసే తెలంగాణ ప్రజా ప్రభుత్వం సోయాబీన్, శనగ వంటి పంటలను కేంద్ర ప్రభుత్వ పరిమితిని మించి కొనుగోలు చేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం అసలే సేకరించని మొక్కజొన్న, జొన్న వంటి పంటలను కూడా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన MSPకి కొనుగోలు చేస్తున్నది. దీంతో ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వంపై 3000 నుండి 5000 కోట్ల రూపాయల వరకు అదనపు ఆర్థిక భారం పడుతోంది. US తో వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించే MSPకు చట్టబద్ధమైన రక్షణ ఉన్నదా?లేదా? వంటి విషయాలకు కేంద్రం ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలి.

ఖరీఫ్ సీజన్‌కు ముందు అత్యంత కీలకమైన అంశమైన ఎరువుల సరఫరా విషయంలో కూడా స్పష్టత లేకపోవడం మరో ప్రధాన సమస్యగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం కేవలం కేటాయింపులు ప్రకటించి చేతులు దులుపుకుంటూ, ఎప్పుడు, ఎంత ఎరువు అందుతుందో స్పష్టత ఇవ్వకపోవడంతో ఏప్రిల్ కు కేటాయించిన ఎరువులు ఇంకా అందలేదు. రానున్న నెలల్లో అయిన కేంద్ర ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టి సరఫరా మెరుగవుతుందని ఆశిస్తున్నాము. లేనిచో ఇటు ప్రభుత్వం, అటు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ అనిశ్చితి కారణంగా రైతులు పెట్టుబడులు పెట్టడంలో వెనుకడుగు వేస్తున్నారు. దీని ప్రభావం ఆహార ఉత్పత్తిపై ప్రత్యక్షంగా పడే ప్రమాదం ఉంది. వ్యవసాయ ప్రణాళికలో ఎరువుల సరఫరా కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, ఈ అంశంలో ఉన్న అస్పష్టత రైతుల ఆర్థిక భద్రతను తీవ్రంగా దెబ్బతీస్తోంది. భారతయూఎస్ ట్రేడ్ ఒప్పందం విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలతో ఎలాంటి సంప్రదింపులు జరపకపోవడం సహకార సమాఖ్య వ్యవస్థకు విరుద్ధంగా ఉంది. రాష్ట్రాలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా, పంటల ప్రణాళికపై ఎలాంటి మార్గదర్శకాలు లేకుండా తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రాల స్వతంత్రతను దెబ్బతీస్తున్నాయి. దీంతో రాష్ట్రాలు తమ పంటల ప్రణాళికను సక్రమంగా రూపొందించలేకపోతున్నాయి, రైతులకు సరైన సలహాలు ఇవ్వలేకపోతున్నాయి. ఇది వ్యవసాయ విధానాల బలహీనతకు దారితీస్తోంది.

ఇంకా ముఖ్యంగా, అమెరికా రైతులు భారీ సబ్సిడీలు పొందుతుండగా, భారత రైతులు చిన్నస్థాయి, అధిక ఖర్చులతో సాగు చేస్తున్న పరిస్థితిలో ఈ వాణిజ్య ఒప్పందం సమాన పోటీని కల్పించదు. ఇది భారత రైతులపై ఆర్థిక ఒత్తిడిని పెంచే విధంగా ఉంటుంది. అంతర్జాతీయ మార్కెట్ పోటీలో నిలబడటానికి అవసరమైన మద్దతు లేకపోవడంతో దేశీయ రైతులు నష్టపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో రైతుల ప్రయోజనాలను కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రైతులకు నష్టం కలిగించే ఈ వాణిజ్య ఒప్పందాన్ని ఉపసంహరించాలి, MSPకు చట్టబద్ధమైన రక్షణ కల్పించాలి, ఎరువుల సరఫరాపై స్పష్టమైన హామీ ఇవ్వాలి, రాష్ట్ర ప్రభుత్వాలతో తక్షణ సంప్రదింపులు జరపాలి, మరియు వ్యవసాయాన్ని ఈ ఒప్పందం నుంచి పూర్తిగా మినహాయించాలి. ఖరీఫ్ సీజన్ ముందు రైతులకు అవసరమైంది స్పష్టత, స్థిరమైన ధరలు, మరియు ప్రభుత్వాల నుండి భరోసా. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా మద్ధతు ఇస్తున్నప్పటికి, కేంద్ర ప్రభుత్వం తీసుకొంటున్న అనిశ్చితి చర్యల వలన, అసంబద్ధ విధానాలతో జరుగుతున్న ధరల పతనం రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తుంది.

ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి, వారి ప్రయోజనాలను కాపాడటానికి కట్టుబడి ఉంది. "రైతు బలహీనపడే విధానం ఏదైనా మేము అంగీకరించము". ఈ సమస్యపై ప్రభుత్వ వైఖరిని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న నేపథ్యంలో, రైతులను బలపరిచే విధానాలే దేశాన్ని ముందుకు తీసుకెళ్తాయని ఈ పరిస్థితి మరింతగా గుర్తు చేస్తోంది.

# అప్రమత్తతే ప్రాణ రక్షణ.










- **సచివాలయంలో అగ్ని భద్రత మాక్ డ్రిల్..**
- **పరికరాల వినియోగంపై అవగాహన పెంపే లక్ష్యం...**
- **ప్రజలే తొలి ప్రతిస్పందకులు కావాలి..**
- **డైరెక్టర్ విక్రమ్ సింగ్ మాన్**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**

అగ్ని ప్రమాద సమయంలో అప్రమత్తతే ప్రాణాలు రక్షిస్తుందని రాష్ట్ర అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ అన్నారు. ఈ మేరకు సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అగ్ని భద్రతపై పూర్తి స్థాయి మాక్ డ్రిల్ నిర్వహించారు. తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ సివిల్ డిఫెన్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదాల సమయంలో ఎలా స్పందించాలన్న అంశంపై సిబ్బందికి ప్రాయోగికంగా అవగాహన కల్పించారు. ఈ మాక్ డ్రిల్‌లో భాగంగా ఫైర్ సిబ్బంది పలు ఫైర్ టెండర్లు, ఆధునిక అగ్నిమాపక పరికరాలు, ఫైర్ ఫైటింగ్ రోబోట్‌ను వినియోగించి అగ్ని ప్రమాదాన్ని ఎలా అదుపులోకి తీసుకురావాలో ప్రదర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడం ఎంత కీలకమో వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ విక్రమ్ సింగ్ మాన్ మాట్లాడుతూ, అగ్ని భద్రత పరికరాలపై ప్రజల్లో మరింత అవగాహన అవసరమని తెలిపారు. చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అగ్నిమాపక పరికరాల సరైన వినియోగం ద్వారా ప్రాణ నష్టం మాత్రమే కాకుండా ఆస్తి నష్టాన్ని కూడా గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారుమాక్ డ్రిల్స్ ద్వారా సాధారణ పౌరులు కూడా అగ్ని ప్రమాదాల సమయంలో తొలి ప్రతిస్పందకులుగా మారి ప్రమాదాన్ని విస్తరించకుండా నిలువరించగలరని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జి.వి. నారాయణ రావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సచివాలయం సీ ఎస్ ఓ దేవీదాస్, ఎస్ పీ ఎఫ్ బృందాలు వివిధ శాఖల సిబ్బంది ఈ మాక్ డ్రిల్‌ను వీక్షించారు. అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత, ముందస్తు సిద్ధత ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైంది.

# పోలీసులకు శుభవార్త చెప్పిన డీజీపీ శివధర్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**



తెలంగాణ పోలీసు శాఖ సిబ్బందికి డీజీపీ బి. శివధర్ రెడ్డి శుభవార్త తెలిపారు. పోలీసుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇకపై ప్రతి పోలీసు ఉద్యోగికి వారి పుట్టినరోజు మరియు వివాహ వార్షికోత్సవం రోజున ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసులు విధుల్లో తీవ్ర ఒత్తిడిలో పనిచేస్తూ వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయించలేకపోతున్నారని గుర్తించిన డీజీపీ, వారి మానసిక ఉల్లాసం, కుటుంబ బంధాలు బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో ముఖ్యమైన సందర్భాలను ఆనందంగా గడిపే అవకాశాన్ని కల్పించడమే లక్ష్యమన్నారు. అత్యవసర పరిస్థితులు మినహా అన్ని యూనిట్ అధికారులు సంబంధిత సిబ్బందికి సెలవులు మంజూరు చేయాలని ఆదేశించారు. సరైన ఆధారాలు, ముందస్తు దరఖాస్తు ఆధారంగా ఈ సెలవులు మంజూరు చేయనున్నట్లు స్పష్టం చేశారు.
డీజీపీ తీసుకున్న ఈ నిర్ణయంపై పోలీసు సిబ్బందిలో ఆనందం వ్యక్తమవుతోంది. తెలంగాణ పోలీసు శాఖలో ఇది మరో సంక్షేమ చర్యగా నిలిచే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# రేవంత్ ప్రజా పాలనలో ఎగుమతుల్లో తెలంగాణ దూకుడు...

- **36% వృద్ధితో గ్లోబల్ మార్కెట్‌లో తెలంగాణ పతాకం**
- **డా. రేఖ బోయలపల్లి వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎగుమతుల రంగంలో గణనీయమైన వృద్ధిని నమోదు చేసిందని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి తెలిపారు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియన్ స్టేట్స్ 24 2025 విడుదల చేసిన హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియా 25 ప్రకారం, 2023 24లో 14,026 మిలియన్ డాలర్లుగా ఉన్న ఎగుమతులు 202425 నాటికి 19,123 మిలియన్ డాలర్లకు పెరిగి దాదాపు 36 శాతం వృద్ధి నమోదైందన్నారు. ఈ పెరుగుదలతో దేశంలో అత్యధిక ఎగుమతులు చేసే రాష్ట్రాల జాబితాలో తెలంగాణ 7వ స్థానాన్ని దక్కించుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని ఆమె పేర్కొన్నారు.తెలంగాణ ఎగుమతుల వృద్ధికి ఐటీ, ఫార్మాస్యూటికల్ రంగాలు ప్రధాన బలంగా నిలుస్తున్నాయని డా. రేఖ బోయలపల్లి అన్నారు. డ్రగ్ ఫార్ములేషన్లు, బల్క్ డ్రగ్స్, APIsతో పాటు సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు, ఐటీ సేవలు భారీగా విదేశాలకు ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో అభివృద్ధి చెందిన ఫార్మా క్లస్టర్లు, ఐటీ హబ్‌లు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా మారాయని చెప్పారు. ఇంజనీరింగ్ సామగ్రి, రసాయనాలు, ఏరోస్పేస్ పరికరాలు, వ్యవసాయ ఉత్పత్తులు కూడా ఎగుమతుల్లో భాగస్వామ్యం కావడం వల్ల రాష్ట్రానికి స్థిరమైన వృద్ధి సాధ్యమైందని వివరించారు.
దేశవ్యాప్తంగా ఎగుమతుల్లో గుజరాత్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా, తెలంగాణ వేగంగా ఎదుగుతూ అగ్ర రాష్ట్రాల సరసన నిలుస్తోందని డా. రేఖ బోయలపల్లి పేర్కొన్నారు. పరిశ్రమలకు అనుకూల విధానాలు, పెట్టుబడులకు ప్రోత్సాహం, ప్రజాకేంద్ర పాలన వల్లే ఈ పురోగతి సాధ్యమైందని ఆమె అభిప్రాయపడ్డారు. ఇదే దిశలో కొనసాగితే భవిష్యత్తులో తెలంగాణ దేశంలో అగ్ర ఎగుమతి రాష్ట్రాల జాబితాలో మరింత ముందుకు వెళ్లే అవకాశముందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.



డా. రేఖ బోయలపల్లి
వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్

# తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతున్న ఎండల తీవ్రత..



- **పలుచోట్ల 45 డిగ్రీలకు చేరుకున్న ఉష్ణోగ్రతలు..**
- **పలు మండలాల్లో తీవ్ర వడగాలులు..**
- **వడగాలులకు ఉక్కిరిబిక్కిరవుతున్న జనం..**
- **ఉ.11 దాటితే బయటకు వెళ్లొద్దంటున్న అధికారులు..**

# మున్సిపల్ కార్మికుల హక్కుల కోసం సిఐటియు ఆందోళన

- PF, ESI వెంటనే చెల్లించాలంటూ కలెక్టర్‌కు వినతి...
- ఎండల దృష్ట్యా ఒక్కపూట పనిదినం అమలు చేయాలని డిమాండ్...
- కార్మికులకు సేఫ్టీ సదుపాయాలు, యూనిఫామ్‌లు కల్పించాలని విజ్ఞప్తి...
- సమస్యలపై తక్షణ చర్యలకు అధికారులకు కలెక్టర్ ఆదేశాలు....



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న పిఎఫ్, ఈఎస్ఐ నిధులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి. సాయిలు మాట్లాడుతూ, కాంట్రాక్ట్ కార్మికులకు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న పిఎఫ్, ఈఎస్ఐ చెల్లింపులు వెంటనే చేయాలని, ఇకపై ప్రతి నెలా సమయానికి చెల్లింపులు జరగాలని అన్నారు. లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేసి, అవసరమైతే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. పిఎఫ్, ఈఎస్ఐ చెల్లింపులు నిలిచిపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరారు.

అలాగే, మున్సిపల్ కార్మికులకు ఇవ్వాల్సిన సబ్బులు, నూనెలు, యూనిఫామ్‌లు, షూస్ వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక్కపూట పనిదినం అమలు చేయాలని కోరారు. ఈ వినతిపై స్పందించిన కలెక్టర్, వెంటనే సంబంధిత అధికారులను వివరాలు సమర్పించాలని ఆదేశిస్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్, నాయకులు లక్ష్మీ, విఠల్, అశోక్, సిద్దమ్మ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**గుండాల వెలుతురు ఏప్రిల్ 27 :**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పార్టీ శ్రేణులు గ్రామ శాఖ అధ్యక్షుడు అనంతల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ నాయకత్వంలో ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజల ఆశయాలను నెరవేర్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల మండలం చేనేత సహకార సంఘం చైర్మన్ దుడక ఉప్పలయ్య,ఉప సర్పంచ్ చొప్పరి సోమయ్య, బూడిద రోజా సోమయ్య, తేరాల మహేందర్, పానుగంటి గణేష్, మాజీ ఉప సర్పంచ్ తోటకూరి శ్రీను, గోల్కొండ బిక్షపతి, కొండబోయిన సోమన్న, గూడపు యాకన్న, గజ్జల్లి నాగరాజు, దుడక లింగమూర్తి, రామచంద్రు, నరేష్, మహేష్, ఉపేందర్, శేఖర్, రాజేందర్, ఉప్పలయ్య, మల్లయ్య, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల బంద్ విజయవంతం..

**వెలుతురు వెలుతురు ఏప్రిల్ 27 :**




రైతులు డీలర్ల ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని నిరసిస్తూ నల్లగొండ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలను బంద్ చేసి జిల్లా వ్యవసాయ కార్యాలయం ముందు నిరసన చేశారు. ఈ సందర్భంగా నల్గొండ మండల అధ్యక్షుడు బండ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పట్ల ప్రభుత్వ చర్యలు కంపెనీలకు కొమ్ముకాసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఎరువుల బస్తాలకు ఇతర ప్రొడక్ట్స్ కు లింకు చేయకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు ఎరువులు స్టాక్ పాయింట్ నుంచి దుకాణానికి సరఫరా అయ్యే రవాణా ఖర్చులను ప్రభుత్వమే భరించాలని బడా కంపెనీల పెత్తనం తగ్గించాలని వారు డిమాండ్ చేశారు యూరియా ఆన్లైన్ విధానం ఎత్తివేయాలని కోరారు ఎరువుల సరఫరా పెంచాలని ఆన్లైన్ సిస్టం తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ చంద్రశేఖర్ కు డీలర్లు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు పట్టణంలోని ఎన్జీ కాలేజీ నుంచి క్లాక్ టవర్ సెంటర్ మీదుగా వ్యవసాయ శాఖ కార్యాలయం కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈరోజు బందు ర్యాలీ కార్యక్రమంలో నల్లగొండ కార్యదర్శి సెక్రెటరీ వాస మధు కోశాధికారి సుంకరి నాగరాజు, సహాయ కార్యదర్శులు చలపతి రావు. కమిటీ సభ్యులు, యాదగిరి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఇడుకుల అనిల్, హరి నారాయణ ,ఉడత వెంకన్న, రవీంద్రబాబు, సంజీవరెడ్డి, విగ్నేష్, ఉమర్, శ్రీనివాస్, సైదులు, చంద్రశేఖర్
సన్నీ ,సైదిరెడ్డి, సాయికుమార్, శ్యామ్ సుందర్ రెడ్డి , తిప్పర్తి మండలం నుంచియాదగిరి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగయ్య , కనగల్ మండలం నుంచి కొమ్మగొని ఉపేందర్, వేముల వెంకన్న, శ్రీను , మాడుగుల పల్లి మండలం నుంచి మేల రాంబాబు, శంకర్ రెడ్డి నార్కెట్ పల్లి మండలం నుంచి మాధవ రెడ్డి , రవీందర్ రెడ్డి , మునుగోడు మండలం నుంచి చంద్రమౌళి, సందీప్, స్వామి, గుర్రంపోడు మండలం నుంచి గోవిందరెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నుండి అద్దంకి జగన్ సస్పెన్షన్

**మునుగోడు, హైదరాబాద్ ఏప్రిల్ 27:**

మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు అద్దంకి జగన్ ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు గ్రామ శాఖ అధ్యక్షుడు ఐతగోని శేఖర్ ప్రకటించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. గ్రామంలో జరిగిన తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో అద్దంకి జగన్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని,పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేస్తూ ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి విజయానికి సహకరించారని ఆరోపించారు.జగన్ వ్యవహరించిన తీరు వల్లనే పార్టీ అభ్యర్థి ఓటమి చెందారని,ఇది పార్టీకి తీవ్ర నష్టం కలిగించిందని పేర్కొన్నారు.దీంతో పార్టీ అభ్యర్థి ఓటమికి ఆయన చర్యలే కారణమయ్యాయని పేర్కొన్నారు.ఎన్నికల అనంతరం కూడా జగన్ తీరు మారలేదని నిరంతరం పార్టీ కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తూ కార్యకర్తల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఐతగొని శేఖర్ విమర్శించారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన నేపథ్యంలో అధిష్టానం ఆదేశాల మేరకు ఆయన పై సస్పెన్షన్ వేటు వేసినట్లు స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించేవారు ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ అద్దంకి వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ ఎల్లంకి యాదగిరి,మాజీ వార్డ్ మెంబర్ ఐతగోని శంకర్,ఐతరాజు శ్రీశైలం, సహదేవులు,బేరి గురుపాదం,చిలక రాజు, దండు మహేష్,దండు రాజు,రొమ్ముల రవి, శిర్గమల హరిబాబు ఐతగోని శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మునుగోడు, ఏప్రిల్ 27 (వెలుతురు ):**



బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం పార్టీ జెండా ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మందుల సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో బిఆర్ఎస్ పార్టీ పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు.ఉద్యమ పార్టీగా ప్రారంభమైన బిఆర్ఎస్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. రైతు సంక్షేమం,పేదల అభ్యున్నతి, గ్రామీణాభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో పార్టీ ప్రభుత్వం విశేష కృషి చేసిందన్నారు.పార్టీ స్థాపక నాయకత్వం చూపిన మార్గంలో ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ మెంబర్లు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. చివరగా, ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

# ఐఅండ్ పీఆర్ కొత్త కమీషనర్ కు టీడబ్ల్యూజేఎఫ్ నేతల అభినందనలు

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**



కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన జి.ముకుందరెడ్డికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు అభినందనలు తెలిపారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, రాష్ట్ర కోకన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సామ్రాట్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ ఎం. రవి కుమార్, కోకన్వీనర్ ఆర్.శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు గోవింద్, రవి కుమార్, బ్రహ్మం తదితరులు సోమవారం మాసాబ్ ట్యాంక్ లోని సమాచార భవన్ లో కమీషనర్ ను కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వెల్లంకి గ్రామంలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**రామన్నపేట వెలుతురు ఏప్రిల్ 27:**



మండలం వెల్లంకి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. అలాగే పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పున్న వెంకటేశం బిఆర్ఎస్ పార్టీ జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, ఎడ్ల సుదర్శన్ రెడ్డి, పాశం సతీష్ రెడ్డి, ఠాకూర్ రమేష్, సింగ్, మిర్యాల జగన్, కొంగరి నిరంజన్, దేశ బోయిన శ్రీధర్, చిందం ఉమాకాంతం, దొండ మల్లారెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిలోఫర్ ఆసుపత్రిలో UDID (Unique Disability ID) ఎవాల్యూషన్ కేంద్రం ప్రారంభం

- దివ్యాంగులకు గౌరవప్రదమైన సేవల దిశగా మరో ముందడుగు
- పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క





**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:**

తెహైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రిలో యూనిక్ డిజేబుల్ ఐడి (UDID) ఎవాల్యూషన్ కేంద్రాన్ని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో SERP సీఈఓ దివ్యదేవరాజన్, ఆసుపత్రి వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ UDID అనేది కేవలం ఒక గుర్తింపు కార్డు మాత్రమే కాదని, అది దివ్యాంగుల గౌరవానికి ప్రతీకగా నిలిచే హక్కు పత్రం అని పేర్కొన్నారు. ప్రతి UDID కార్డు ఒక కొత్త జీవితం వైపు దారి చూపుతుందని, దివ్యాంగుల సామాజిక గుర్తింపును బలపరుస్తుందని తెలిపారు.

దివ్యాంగుల వైకల్యాన్ని ఖచ్చితంగా గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.20 కోట్లు వెచ్చించి ఆధునిక వైద్య పరికరాలను కొనుగోలు చేసి పరీక్షలను నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలో 13 UDID కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, త్వరలో మరిన్ని 7 కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మొత్తం 33 జిల్లాలకు 792 ఆధునిక వైద్య పరికరాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. గతంలో రాష్ట్రంలో వైకల్యాన్ని గుర్తించే సరైన పరికరాలు లేకపోవడం వల్ల అనేక సమస్యలు ఎదురయ్యాయని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆధునిక సదుపాయాలతో ఖచ్చితమైన నిర్ధారణ ప్రక్రియను అందుబాటులోకి తీసుకువచ్చిందని మంత్రి సీతక్క వివరించారు.

# ప్రజావాణికి (65) ఫిర్యాదులు

- ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 27 (వెలుతురు):**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కొంగరకలాన్ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో సోమవారం సమీకృ తజిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (65) ఫిర్యాదు లు అందాయి జిల్లాలోని వివిధ ప్రాం తాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరిం చాలని ఆదేశించారుఅర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు రెవెన్యూశాఖ21ఇతర శాఖలు 44 మొత్తం65 దరఖస్తులు అందాయి అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ జ నాభా గణన 2027 కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొని వారి యొక్కవివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు స్వీయ గణన ఆన్ లైన్ పోర్టల్ (se.census.gov.in) వెబ్ సైట్ ను సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని ఏప్రిల్ 26 నుండి మే10 వరకు జరిగే గణనలో గుర్తించ బడిన ఉద్యోగులు సర్వే నిమిత్తం ఇంటికి వచ్చినపుడు మీ ఐడి వివరాలు తెలియపరచాలని అన్నారుఈసందర్భంగా జిల్లా సెన్సస్ ఇంచార్జి అధికారి శిరీష పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారుఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి రెవెన్యూ కిరణ్మయి లోకల్ బాడీస్ జిల్లా రెవెన్యూ అధికారి సంగీత.వివిధ శాఖల జిల్లా అధికా రులు కలెక్టరేట్ సూపరింటెండెంట్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి గోవధ నిర్మూలించాలి

**కరీంనగర్ ఏప్రిల్ 27 (వెలుతురు):**



గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని, గోవధను నిర్మూలించాలని తిమ్మాపూర్ మండల గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ బాధ్యులు పుల్లూరి రామారావు, చింతం శ్రీనివాస్ కోరారు.గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ పిలుపు మేరకు సోమవారం రోజున తిమ్మాపూర్ మండల శాఖ తరపున గో ఆరాధన ఉద్యమ విజ్ఞాపన పత్రాన్ని ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవును ఆరాధించడం, రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గోరక్షణ గో ఆరాధన, ప్రచార ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కార్యకర్తలు ఓదెలు యాదవ్, రామిడి మహేందర్ రెడ్డి, గొట్టిముక్కల తిరుపతిరెడ్డి ,గడ్డం అరున్, బుర్ర శ్రీనివాస గౌడ్, మహేష్ ,చింతల సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పెట్రోల్ కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

వేచి ఉన్నా ట్యాంకులు నిండటం లేదని జనం ఆవేదన చెందుతున్నారు. కేవలం పెట్రోల్ మాత్రమే కాకుండా సిఎన్జి స్టేషన్ల వద్ద కూడా ఆటోలు, క్యాబ్ డ్రైవర్లు క్యూ కట్టడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. జిల్లాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 12 బంకులు ఇంధనం లేక మూతపడ్డాయి. దీనివల్ల రవాణా రంగం పూర్తిగా స్తంభించింది. లారీలు, ట్రాక్టర్లు రోడ్డు పక్కనే ఆగిపోయాయి. ముఖ్యంగా ప్రస్తుతం పంట కోతల సమయం కావడంతో రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. వరి కోత యంత్రాలు, మొక్కజొన్న నూర్పిడి యంత్రాలకు డీజిల్ దొరక్కపోవడంతో వ్యవసాయ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. పొలాల్లో ఉన్న పంటను ఇంటికి చేర్చుకోవడంలో జాప్యం జరుగుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. క్రషర్ మిల్లులు, ఇతర పారిశ్రామిక అవసరాలకు డీజిల్ అందకపోవడంతో ఆర్థిక కార్యకలాపాలు నెమ్మదించాయి. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు క్షేత్రస్థాయిలో బంకులు మూతపడుతుంటే, మరోవైపు పౌర సరఫరాల శాఖ అధికారులు భిన్నమైన ప్రకటనలు చేస్తున్నారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సరిపడా ఉన్నాయని వారు స్పష్టం చేశారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తప్పుడు వార్తలను నమ్మవద్దని కోరుతున్నారు. గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలో ప్రతిరోజూ 9,574 కిలో లీటర్ల పెట్రోల్, 14,457 కిలో లీటర్ల డీజిల్ సరఫరా జరుగుతోందని అధికారులు వెల్లడించారు. మొత్తం కలిపి 24,000 కిలో లీటర్లకు పైగా ఇంధనం పంపిణీ చేస్తున్నట్లు వారు వివరించారు. అలాగే వంట గ్యాస్ సరఫరాలోనూ ఎలాంటి ఆటంకాలు లేవని, ప్రతిరోజూ 2.22 లక్షల ఎల్‌పిజి సిలిండర్లు డెలివరీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సరఫరా గొలుసులో తలెత్తిన చిన్నపాటి సమస్యలను పరిష్కరిస్తున్నామని అధికారులు భరోసా ఇస్తున్నారు. ఇంధన కొరతపై ప్రభుత్వం స్పందిస్తూ వినియోగదారులు సహకరించాలని విన్నవించింది. ఇంధనం దొరకదని ముందుగానే నిల్వ చేసుకోవడం వల్ల కృత్రిమ కొరత ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. పెట్రోల్ బంకుల్లో ఇంధనం లేకపోయినా లేదా ఎవరైనా అక్రమంగా నిల్వ చేసినట్లు తెలిసినా పౌర సరఫరాల శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1967 కు ఫిర్యాదు చేయాలని సూచించింది. పౌర సరఫరాల శాఖ ప్రత్యేక బృందాలు బంకులను తనిఖీ చేస్తున్నాయని, విక్రయాల్లో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం ప్రకటించింది. సామాన్యులకు, రైతులకు ఇబ్బంది కలగకుండా ఇంధన లోడ్లను వేగంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆయిల్ కంపెనీలను ఆదేశించింది. రాబోయే రెండు రోజుల్లో పరిస్థితి పూర్తిగా చక్కబడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లు మరింత వేగవంతం చేసే దిశగా

హైదరాబాద్, వెలుతురు ఏప్రిల్ 27:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మరింత వేగవంతంగా , పారదర్శకంగా అమలు చేయడానికి అధికార వికేంద్రీకరణ చేసి జిల్లా కలెక్టర్లకు మరిన్ని బాధ్యతలు అప్పగిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా హౌసింగ్ అధికారులతో ప్రతి వారం సమీక్షించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుని, ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా చూడటానికి ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు వెల్లడించారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై సోమవారం నాడు హైదరాబాద్ లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల జిల్లాల ఇన్ ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా హౌసింగ్ , రెవెన్యూ అంశాలపై లోతైన సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు ప్రస్తావించిన అంశాలపై అక్కడికక్కడే స్పందించి తగిన ఆదేశాలు ఇచ్చారు ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం నిరంతరం ప్రక్రియ. గతంలో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోని వారు , ఇప్పుడు దరఖాస్తుకున్నా కూడా అర్హత ఉంటే , ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేస్తామని తెలిపారు. సమావేశాలలో పలువురు ప్రజాప్రతినిధులు ఇచ్చిన సూచనలను, సలహాలను కూడా పరిగణనలోనికి తీసుకుంటామని తెలిపారు. ప్రజాప్రతినిధులు కూడా మరింతగా విస్తృతంగా భాగస్వామ్యులు కావాలన్నారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేశామని, ఆయా లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్లను నిర్మించుకునేలా ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. వివిధ కారణాలతో ఇండ్లు నిర్మించుకోలేని వారు, తమకు ఇల్లు అవసరం లేదని తెలియచేస్తే వారి స్థానంలో మరొకరికి కేటాయించాలని మంత్రిగారు సూచించారు. ఇంటి బేస్ మెంట్ నిర్మాణం పూర్తి అయిన తరువాత లక్ష రూపాయలు మంజురు చేశాక, వివిధ సాంకేతిక కారణాలతో బిల్లులు రానివారికి తక్షణమే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. పేదవారి అభివృద్ధి సంక్షేమం విషయంలో అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. ఆనాటి ప్రభుత్వం అక్కడక్కడా నిర్మించి, అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేయాలని, అలాగే మంచినీరు, కరెంటు, డ్రైనేజి వంటి మౌలిక వసతులను కల్పించాలని ఇండ్లు ఏ స్థాయిలో ఉన్నా తక్షణమే లబ్ధిదారులకు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో స్థలాల కొరతను దృష్టిలో పెట్టుకుని 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా జి ప్లస్ వన్ పద్ధతిలో ఇండ్లను నిర్మించుకునేలా వెసులుబాటు కల్పించామని చెప్పారు.

# నేడే గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన

-విశాఖపట్నం వెలుతురు ఏప్రిల్ 27:

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, సాంకేతిక చరిత్రలో నేడు ఒక సువర్ణ అధ్యాయం లిఖితం కానుంది. విశాఖపట్నం నగరాన్ని ఆసియా ఖండంలోనే అత్యంత శక్తివంతమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కేంద్రంగా మార్చే దిశగా గూగుల్ సంస్థ భారీ డేటా సెంటర్ నిర్మాణానికి శ్రీకారం చుడుతోంది. ఈ మెగా ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నేడు అధికారికంగా శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ. 1,35,000 కోట్ల భారీ వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ కేంద్రం, రాష్ట్రానికి సరికొత్త సాంకేతిక వెలుగులను పంచనుంది. విశాఖను ప్రపంచ పటంలో ఒక విశిష్ట స్థానంలో నిలబెట్టాలనే ప్రభుత్వ లక్ష్యం ఈ ప్రాజెక్టుతో సాకారం కానుంది. కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా, ఇది ఒక సరికొత్త డిజిటల్ విప్లవానికి నాంది పలుకుతోంది. సాంకేతిక దిగ్గజం గూగుల్ ఏర్పాటు చేస్తున్న ఈ 'హైపర్‌స్కేల్ డేటా సెంటర్' ఏకంగా 1,000 మెగావాట్ల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. నగర శివార్లలోని తార్లువడ, అదివివరం, రాంబిల్లి వంటి ప్రాంతాల్లో విస్తరించి ఉన్న భూముల్లో ఈ కేంద్రం కొలువుదీరనుంది. అదాని కనెక్స్, ఎయిర్‌టెల్ ఎన్‌ఎక్స్‌ట్రా వంటి అగ్రశ్రేణి సంస్థలు కూడా ఈ భారీ చొరవలో గూగుల్ సంస్థతో చేతులు కలిపాయి. విశాఖపట్నం తీర ప్రాంత భౌగోళిక అనుకూలతలను ప్రభుత్వం సమర్థవంతంగా వాడుకుంటోంది. సముద్ర గర్భం గుండా వెళ్లే అత్యాధునిక కేబుల్ అనుసంధానం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో డేటా మార్పిడి ప్రక్రియను ఈ కేంద్రం వేగవంతం చేయనుంది. దీనివల్ల క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ సేవలు ప్రపంచవ్యాప్తంగా మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయి. విశాఖ ఇకపై కేవలం 'సిటీ ఆఫ్ డెస్టినీ' మాత్రమే కాదు, గ్లోబల్ 'డేటా సిటీ'గా రూపాంతరం చెందుతోంది. ఉపాధి కల్పన విషయంలో ఈ డేటా సెంటర్ ఒక పెను మార్పును తీసుకురానుంది. ఏఐ, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఆర్కిటెక్చర్ వంటి అత్యున్నత సాంకేతిక విభాగాల్లో స్థానిక యువతకు వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. అధిక వేతనాలతో కూడిన కొలువులు రావడం వల్ల మేధోవలసలు తగ్గి, రాష్ట్రంలోనే నైపుణ్యం గల మానవ వనరులు పెరుగుతాయి. కేవలం గూగుల్ మాత్రమే కాకుండా, దీనికి అనుబంధంగా పనిచేసే వందలాది స్టార్టప్ కంపెనీలు, సెమీకండక్టర్ సంస్థలు కూడా విశాఖ వైపు చూస్తున్నాయి. ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు, స్థానిక విద్యా సంస్థలు పరిశోధన రంగంలో కొత్త పుంతలు తొక్కేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడనుంది. హరిత శక్తిని వినియోగించుకుంటూ పర్యావరణ హితంగా ఈ కేంద్రాన్ని నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించడం మరో విశేషం. భవిష్యత్తులో దేశ ఆర్థిక వృద్ధికి విశాఖపట్నం ఒక బలమైన చోదక శక్తిగా మారనుంది.

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 27:



హైదరాబాద్‌లో రాష్ట్ర శాసన మండలిలో గవర్నర్ కోటాలో నియమితులైన ఇద్దరు ప్రముఖులు ఎమ్మెల్సీలుగా బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాం, మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్‌లు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. శాసన మండలి భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార వేడుక సాదాసీదాగా జరిగినప్పటికీ రాజకీయంగా విశేష ప్రాధాన్యం దక్కించుకుంది.

**గవర్నర్ కోటాలో నియామకం**

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆమోదం తెలపగా, సాధారణ పరిపాలన శాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఆదివారం వెలువడిన ఈ నోటిఫికేషన్ అనంతరం సోమవారం ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ మేధావిగా గుర్తింపు పొందారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర విశేషంగా నిలిచింది. అదే విధంగా మహమ్మద్ అజారుద్దీన్ జాతీయ స్థాయి క్రికెటర్‌గా గుర్తింపు పొందడమే కాకుండా రాజకీయాల్లో కూడా చురుకుగా వ్యవహరిస్తున్నారు. ఈ ఇద్దరినీ మండలిలోకి తీసుకోవడం ద్వారా విభిన్న వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలన్న ప్రభుత్వ ఉద్దేశం స్పష్టమవుతోంది.

**రాజకీయ ప్రాధాన్యం**

ఈ నియామకాలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారి తీసాయి. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ నాయకుడిగా పేరుగాంచిన కోదండరాం నియామకం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీతో ఆయన సమీపత పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో మైనార్టీ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో అజారుద్దీన్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఆయనకు ఉన్న ప్రజాదరణ, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రభావం దృష్ట్యా కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**అజారుద్దీన్ స్పందన**

ప్రమాణ స్వీకారం అనంతరం మహమ్మద్ అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ తన నియామకంపై ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీగా తనను ప్రతిపాదించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, రాష్ట్ర మంత్రివర్గానికి, పీసీసీ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆ దిశగా మరింత కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు. మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు.

**రాజకీయాల్లో ఎత్తుపల్లాలు సహజం**

రాజకీయ జీవితంపై స్పందిస్తూ అజారుద్దీన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "రాజకీయాల్లో, వ్యక్తిగత జీవితంలో ఎత్తుపల్లాలు సహజం. వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాల్సిందే" అని అన్నారు. గతంలో ఎదురైన అనుభవాలు తనకు మరింత దృఢత్వాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సంబంధించిన విమర్శలపై స్పందిస్తూ మంత్రి పదవి కేవలం ముస్లింల ఓట్ల కోసం ఇచ్చారనే ఆరోపణలను ఖండించారు. ఆ వ్యాఖ్యల్లో నిజం లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొదటినుంచీ మైనార్టీలకు ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు.

**కోదండరాం ప్రాధాన్యం**

ప్రొఫెసర్ కోదండరాం నియామకం కూడా విశేష చర్చకు దారి తీసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన చేపట్టిన పాత్ర ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చింది. మేధావిగా, ఉద్యమకారుడిగా ఆయనకు ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన అనుభవం ఉపయోగపడుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా విధాన పరమైన చర్చల్లో కోదండరాం పాత్ర కీలకంగా ఉండే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**ప్రభుత్వ లక్ష్యం**

గవర్నర్ కోటాలో ఈ నియామకాల ద్వారా విభిన్న వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలుస్తోంది. ఉద్యమ నాయకులు, మైనార్టీ వర్గాల ప్రతినిధులు మండలిలో ఉండడం ద్వారా చట్టాల రూపకల్పనలో సమగ్రత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా మండలిలో చర్చలు సాగాలని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ నేపథ్యంలో కొత్తగా ప్రమాణం చేసిన ఇద్దరు సభ్యుల పాత్ర కీలకంగా మారనుంది. మొత్తంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌ల నియామకం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా భావించవచ్చు. ప్రమాణ స్వీకారం కార్యక్రమం ద్వారా వారు అధికారికంగా బాధ్యతలు చేపట్టడం, భవిష్యత్తులో మండలి కార్యకలాపాల్లో వారి పాత్రపై ఆసక్తి నెలకొంది. మైనార్టీల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధి వంటి అంశాల్లో కొత్త ఎమ్మెల్సీలు తమ ముద్ర వేయగలరా అన్నది రాబోయే రోజుల్లో స్పష్టమవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయంగా ఎంతవరకు ప్రభావం చూపుతుందన్నది కూడా గమనించాల్సిన అంశంగా మారింది.

# బీజేపీలోకి ఏడుగురు ఆప్ ఎంపీలు

న్యూఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 27:

దేశ రాజధాని ఢిల్లీ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు భారతీయ జనతా పార్టీలో అధికారికంగా విలీనమయ్యారు. ఈ కీలక పరిణామానికి రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ పచ్చజెండా ఊపారు. ఏడుగురు ఎంపీలు సమర్పించిన విలీన ప్రతిపాదనను ఆమోదిస్తూ రాజ్యసభ సచివాలయం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఎగువ సభలో బీజేపీ బలం గతంలో ఉన్న 106 నుంచి ఏకంగా 113 స్థానాలకు చేరుకుంది. మరోవైపు పది మంది ఎంపీలతో బలంగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ బలం కేవలం మూడు సీట్లకు పడిపోయింది. పార్లమెంటు రికార్డుల్లోనూ, అధికారిక వెబ్‌సైట్‌లోనూ బీజేపీ సభ్యుల జాబితాలోకి ఈ కొత్త ఎంపీల పేర్లు చేరాయి. ఏప్రిల్ 24వ తేదీన మొదలైన ఈ రాజకీయ పరిణామం ఛైర్మన్ నిర్ణయంతో ఇప్పుడు తుది అంకానికి చేరుకుంది. బీజేపీలోకి చేరిన వారిలో ఆప్ కీలక నేతలు రాఘవ్ చడ్డా, సందీప్ పాఠక్, అశోక్ కుమార్ మిట్టల్, హర్భజన్ సింగ్, స్వాతీ మాలీవాల్, రాజేందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీ ఉన్నారు. ఈ చేరికను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్వాగతించారు. ఏడుగురు ఎంపీలు ఎప్పుడూ సభ మర్యాదలు అతిక్రమించలేదని, క్రమశిక్షణ గల సభ్యులుగా పేరు తెచ్చుకున్నారని ఆయన కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి వారు తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదని రిజిజు పేర్కొన్నారు. విపక్ష కూటమి అయిన 'ఇండి' వైఖరి నచ్చకే వీరు బయటకు వచ్చారని ఆయన విమర్శించారు. ఏడుగురు ఎంపీలు కలిసికట్టుగా నిర్ణయం తీసుకోవడం వల్ల ఫిరాయింపు నిరోధక చట్టం కింద అనర్హత వేటు పడే అవకాశం లేదని న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆప్ నుంచి బయటకు వచ్చే సమయంలో రాఘవ్ చడ్డా చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలను బట్టబయలు చేశాయి. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని పార్టీ తన నైతిక విలువలను కోల్పోయిందని, అవినీతికి వ్యతిరేకంగా సాగించిన పోరాటం నీరుగారిపోయిందని ఆయన ఆరోపించారు. తాను తప్పుడు పార్టీలో ఉన్న సరైన వ్యక్తినని పేర్కొంటూ బీజేపీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడైనట్లు వెల్లడించారు. వ్యక్తిగత నిర్ణయాలకే ఆప్‌లో ప్రాధాన్యత పెరిగిందని, ప్రజాస్వామ్యానికి తావు లేదని ఆయన విమర్శించారు. అయితే ఈ పరిణామాలపై ఆప్ అధిష్టానం తీవ్రంగా స్పందించింది. పార్టీకి ద్రోహం చేసిన ఏడుగురు ఎంపీల సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ సంజయ్ సింగ్ పిటిషన్ దాఖలు చేసినా ప్రయోజనం లేకపోయింది. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఈ ఎంపీలను 'ద్రోహులు'గా అభివర్ణిస్తూ, బీజేపీ తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని చిన్న పార్టీలను విచ్ఛిన్నం చేస్తోందని మండిపడ్డారు. ప్రస్తుతం రాజ్యసభలో ఆప్ తరపున కేవలం సంజయ్ సింగ్, ఎన్ డీ గుప్తా, బల్బీర్ సింగ్ సీచేవాల్ మాత్రమే మిగిలారు. ఏడుగురు ఎంపీల విలీనంతో బీజేపీకి ఎగువ సభలో బిల్లుల ఆమోదం విషయంలో మరింత బలం చేకూరనుంది. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం ఏదైనా పార్టీలోని మూడింట రెండు వంతుల సభ్యులు వేరే పార్టీలో విలీనమైతే వారిపై అనర్హత వేటు వేయడం సాధ్యం కాదు. ఈ నిబంధనే రాఘవ్ చడ్డా బృందానికి రక్షణ కవచంగా మారింది. ఈ పరిణామం రాబోయే రోజుల్లో పంజాబ్, ఢిల్లీ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఆప్ తన కోటను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుండగా, బీజేపీ మాత్రం జాతీయ స్థాయిలో తన ప్రాబల్యాన్ని పెంచుకుంటూ పోతోంది. సభ్యుల మార్పుతో రాజ్యసభలో పార్టీల బలాబలాలు మారిపోవడమే కాకుండా, విపక్షాల ఐక్యతపై కూడా దెబ్బ పడింది.

# ఆయిల్ కంపెనీలు నిరంతరం పని చేయాలి

అమరావతి వెలుతురు ఏప్రిల్ 27:

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతపై వచ్చిన వార్తల నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యవసర సమీక్ష నిర్వహించారు. కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించి ప్రజల్లో ఆందోళన కలిగించే ప్రయత్నాలు చేస్తే వాటిని ఏ మాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ముఖ్యంగా బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెట్రో ఉత్పత్తుల సరఫరా, నిల్వలు, పంపిణీ వ్యవస్థపై సమగ్రంగా చర్చించేందుకు ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా సరఫరా లోపాలు ఉన్నాయా, రవాణాలో ఆటంకాలు ఉన్నాయా అనే అంశాలపై సమగ్రంగా నివేదికలు సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పెట్రోల్, డీజిల్ వంటి అత్యవసర ఇంధనాల విషయంలో ఏ చిన్న అంతరాయం వచ్చినా ప్రజల దైనందిన జీవితంపై ప్రభావం పడుతుందని తెలిపారు. కాబట్టి సరఫరా వ్యవస్థ ఎప్పటికప్పుడు సజావుగా కొనసాగేందుకు ఆయిల్ కంపెనీలు నిరంతరం పని చేయాలని సూచించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మూడు గంటలకు ఒకసారి పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. జిల్లాల వారీగా నిల్వలు, సరఫరా స్థితి, వినియోగం వంటి వివరాలను సేకరించి కేంద్ర నియంత్రణ వ్యవస్థకు అందించాలని సూచించారు. దీనివల్ల ఎక్కడైనా కొరత ఏర్పడే అవకాశం ఉంటే ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల వద్ద ఎక్కువగా వాహనాలు క్యూలో నిలుస్తున్నాయనే వార్తలపై కూడా ముఖ్యమంత్రి స్పందించారు. ఇలాంటి పరిస్థితులు ప్రజల్లో భయాందోళనలు పెంచే అవకాశముందని తెలిపారు. కాబట్టి అధికారులు వెంటనే అక్కడికి చేరుకుని సరఫరా పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మీడియా మరియు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై కూడా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. అసత్య సమాచారం ప్రచారం వల్ల ప్రజల్లో గందరగోళం నెలకొనే ప్రమాదం ఉందని, అందువల్ల నిజమైన సమాచారాన్ని వెంటనే ప్రజలకు అందించాలని ఆదేశించారు. అవసరమైతే అధికారిక ప్రకటనలు విడుదల చేసి అపోహలను నివారించాలని చెప్పారు. బ్లాక్ మార్కెటింగ్‌ను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పెట్రోల్, డీజిల్‌ను నిల్వచేసి అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. అలాగే పెట్రో ఉత్పత్తుల రవాణా వ్యవస్థను కూడా బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రవాణా సమయంలో ఎక్కడైనా ఆలస్యం జరుగుతుంటే వెంటనే పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. డిపోలు నుంచి బంకులకు సరఫరా వేగంగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో పాల్గొన్న అధికారులు రాష్ట్రంలో మొత్తం పరిస్థితి అదుపులోనే ఉందని ముఖ్యమంత్రికి వివరించారు. కొంత ప్రాంతాల్లో తాత్కాలికంగా సరఫరా లోపాలు కనిపించినప్పటికీ వాటిని త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. సాయంత్రానికి మెజార్టీ ప్రాంతాల్లో సాధారణ స్థితి నెలకొంటుందని తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కూడా అధికారులు స్పష్టం చేశారు. సరిపడా నిల్వలు రాష్ట్రంలో ఉన్నాయని, సరఫరా నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. అవసరానికి మించిన కొనుగోళ్లు చేయకుండా సహకరించాలని ప్రజలను కోరారు. రాష్ట్రప్రభుత్వం పరిస్థితిని సమగ్రంగా పర్యవేక్షిస్తూ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతోంది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి జూపల్లి

కొల్లాపూర్, వెలుతురు ఏప్రిల్ 27:

రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న పంటను తరలించేందుకు లారీల కొరత ఉందని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి జూపల్లి.. మార్క్‌ఫెడ్ డీఎంతో ఫోన్‌లో మాట్లాడారు. మొక్కజొన్న కొనుగోలు చేసిన వెంటనే రవాణా జరిగేలా చూడాలని, లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చిన వెంటనే తూకం వేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. రైతులు తమ పంటను నిబంధనల ప్రకారం నిర్ణీత తేమ శాతం, నాణ్యత ప్రమాణాలతో కేంద్రాలకు తీసుకురావాలని మంత్రి సూచించారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పెద్దకొత్తపల్లిలో కేంద్రం ఏర్పాటుతో పరిసర గ్రామాల రైతులకు రవాణా ఖర్చులు తగ్గి, సమయం ఆదా అవుతుందని, దళారుల బెడద లేకుండా రైతులకు మెరుగైన మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, పీఏసీఎస్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పనుల పురోగతిపై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సమీక్ష హిమాయత్ నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో జరుతున్న సమీక్షలో పాల్గొన్న ఎంపీలు నగేష్, గడ్డం వంశీ, ఎమ్మెల్సీలు దండే విఠల్, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు ప్రేమ్‌సాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, పాయల శంకర్, వెడ్మ బొజ్జు, పాల్వాయి హరీశ్ బాబు, రెవిన్యూ శాఖ స్పెషల్ సెక్రటరీ లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత, నిర్మల్ కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, ఇతర అధికారులు

# భారత్ ఫ్యూచర్ సిటీ కేంద్రంగా హైస్పీడ్ రైల్ కారిడార్ హబ్

- భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా కార్యాచరణ
- హైదరాబాద్ దక్షిణాది రాష్ట్రాలకు సెంటర్ పాయింట్..
- పెట్టుబడులు పెట్టేందుకు హైదరాబాద్ అత్యంత అనువైన ప్లేస్
- అందుకు అనుగుణంగా రాష్ట్ర రవాణా ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేస్తున్నాం
- హైదరాబాద్ నుండి ముంబై,చెన్నై, బెంగళూరు హై స్పీడ్ రైలు కనెక్టివిటీ కారిడార్ పై ప్రత్యేక దృష్టి సారించాం
- హైదరాబాద్ - పూణే - ముంబై కారిడార్ డిపిఆర్ ఇప్పటికే పూర్తి, చెన్నై వయా అమరావతి,బెంగళూరు సర్వే జరుగుతోంది
- 3ట్రిలియన్ ఎకానమీ లక్ష్యంగా.. పటిష్టమైన ఎకనామిక్ గ్రోత్ కారిడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకున్నది
- కేంద్ర,రాష్ట్ర అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి ఈ బృహత్తర ప్రాజెక్టులు పూర్తికి కృషి చేయాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున పూర్తి సహాయ,సహకారాలు అందిస్తాం..
- - హై స్పీడ్ రైలు కారిడార్ల సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్ (సెక్రటేరియట్) వెలుతురు ఏప్రిల్ 27:**





హై స్పీడ్ రైల్వే కారిడార్లపై సోమవారం డా.బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని పలు వ్యూహాత్మక కారిడార్ల పురోగతిని సమగ్రంగా పరిశీలించారు.
ఈ సమావేశంలో నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పోరేషన్ లిమిటెడ్ అధికారి ఇందుధర శాస్త్రి, సిపిఎం ముంబై యు.పి సింహా,రజనీష్ సరోజ్,ఆర్&బి స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ప్రత్యేక కార్యదర్శి ప్రావిణ్య, ఈఎన్సీలు మోహన్ నాయక్, జయ భారతి, సీఈ (RSW) వనజతో పాటు పలువురు సీఈలు, రైల్వే అధికారులు, ఎన్ హెచ్ ఎస్ ఆర్ సీ ఎల్ (NHSRCL), హెచ్ ఎండీఏ రవీందర్ రెడ్డి, ఎంఏయూడీ, హెచ్ఎంఆర్ఎల్ సిపిఎం ఆనంద్ మోహన్ పలువురు అధికారులు పాల్గొన్నారు.
రాష్ట్ర భవిష్యత్ రవాణాకు కీలకమైన హై స్పీడ్ కారిడార్లు
- హైదరాబాద్ - పూణే - ముంబై కారిడార్
- భారత్ ఫ్యూచర్ సిటీ - చెన్నై వయా అమరావతి కారిడార్
- భారత్ ఫ్యూచర్ సిటీ - బెంగళూరు కారిడార్

ఇందులో ఇప్పటికే డీపీఆర్ పూర్తయిన హైదరాబాద్-పూణే-ముంబై హై స్పీడ్ రైల్వే కారిడార్‌పై అధికారుల పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను మంత్రి సమగ్రంగా పరిశీలించారు. ప్రాజెక్ట్ అమలు దశలను వేగవంతం చేయాలని సూచించారు. మొత్తం 761 కి.మీ గల హైదరాబాద్ ముంబై కారిడార్ లో మొత్తం స్టేషన్లు 12 అందులో 10 ఎలివేటెడ్,2 అండర్గ్రౌండ్ ఉండనున్నాయి. వికారాబాద్ దగ్గర 4.6 కి.మీ టన్నెల్ నిర్మించే అంశంపై ముఖ్యమంత్రి తో చర్చిస్తానని మంత్రి అధికారులతో అన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే నాన్ స్టాప్ గా 2 గంటల 55 నిమిషాల్లో చేరొచ్చని అధికారులు వివరించారు. 12 స్టేషన్లో ఆగితే గంటకు 330కి.మీ స్పీడ్ తో 3గంటల 21నిమిషాల్లో గమ్యస్థానం చేరుకునేలా ప్లాన్ చేసినట్టు తెలిపారు.

**భారత్ ఫ్యూచర్ సిటీ - అమరావతి - చెన్నై**

కారిడార్ పై ప్రత్యేకంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి సముఖంగా ఉందని అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,పలువురు అధికారులు ఈ ప్రాజెక్టులో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భారత్ ఫ్యూచర్ సిటీ బెంగళూరు కారిడార్ లో మన్ననూర్ సోమశిల ప్రాంతాలను కలుపుతూ కారిడార్ డిజైన్ ను PPT ద్వారా మంత్రికి అధికారులు వివరించారు. ఈ కారిడార్లు రాష్ట్ర ఎకనమిక్ గ్రోత్ కారిడార్లుగా అభివర్ణించిన మంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన కీలక చర్యలపై చర్చిస్తామని తెలిపారు.

**జూన్ 2న టిమ్స్ సనత్ నగర్ ప్రారంభం**

హై స్పీడ్ రైల్వేతో పాటు రాష్ట్రంలో కొనసాగుతున్న రోడ్లు, వంతెనలు, ROBలు, హైకోర్టు భవనం, టిమ్స్ హాస్పిటల్స్ పనుల పురోగతిపై కూడా మంత్రి సమీక్ష నిర్వహించారు. పనులు సమయానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్‌ను ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించినట్లు మంత్రి వెల్లడించారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేలా టిమ్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు. మెడికల్ & హెల్త్ శాఖతో సమన్వయం చేసుకొని అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి అధికారులను స్పష్టంగా ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పనుల పురోగతిని తెలుసుకుని,రిపోర్ట్ తయారు చేయాలని స్పెషల్ సెక్రెటరీకి మంత్రి సూచించారు. వరంగల్ హాస్పిటల్ పనులపై ఆరా తీసిన మంత్రి పనుల పురోగతి పై అధికారుల బృందం క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,స్పెషల్ సెక్రెటరీ ప్రావీణ్య,ఈఎన్సి లు మోహన్ నాయక్,జయ భారతి,సి.ఈ లు శ్రీనివాస్ రెడ్డి,బి.వి రావు,ధర్మారెడ్డి,రాజేందర్ పలువురు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 27 :**

భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్. ( రిజిస్టర్ నెంబర్ జి.445) యూనియన్ లో వివిధ కార్మిక సంఘాల నుండి సుమారు 25 మంది కార్మికులు సీనియర్ కార్మిక నాయకులు జి. రాందాస్ ఆధ్వర్యంలో సోమవారం చేరడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఎంప్లాయిస్ కమిటీ ను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా గొంటి సురేంద్ర ప్రసాద్ , ప్రధాన కార్యదర్శిగా లావుడియా. ఫకీర్ దాస్ లు ఎన్నికయినట్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నే శశి కుమార్ ప్రకటించారు. వీరితోపాటు జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రంలో బి ఎం ఎస్ రాష్ట్ర సంఘటన మంత్రి జె. రామ్మోహన్ జీ, ఎన్ పి డి సి ఎల్ కంపెనీ అధ్యక్షులు శ్రీ రావుల రమణ రెడ్డి, బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, బిఎం ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రవణ్, ప్రధాన కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ మరియు 100 కార్మికులు పాల్గొన్నారు



గోంటి సురేంద్ర ప్రసాద్
అధ్యక్షులు



లావుద్య ఫకీర్ దాస్
జిల్లా కార్యదర్శి

## కపిల్ బాల కుటీర్ ఆశ్రమంలో విద్యార్థులకు కరాటే పోటీలు...







**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 27 :**

ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరీంనగర్ గాయత్రి నగర్ లో ఉన్న కపిల్ బాల కుటీర్ ఆశ్రమంలో విద్యార్థుల కోసం కరాటే పోటీలు నిర్వహించారు.ఈ కరాటే పోటీ పరీక్షలలో సుమారు 52 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కరాటే లోని వివిద స్థాయి బెల్టులు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సీనియర్ వైద్యులు డా.రఘురామన్, శిశు మందిర్ ప్రధాన ఆచార్యులు రణధీర్, కపిల్ బాల కుటీర్ చైర్మెన్, ట్రస్టీ బల్మూరి కర్ణాకర్ రావు, వైస్ ప్రెసిడెంట్ రాజా రెడ్డి మరియు ఒకినావా కరాటే సంస్థల చీఫ్ ఎగ్జామినర్ కే. వసంత్ కుమార్ పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొని పోటీ పరీక్షలో ఉత్తీర్ణులైన బాల బాలికలకు కరాటే బెల్ట్ , సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కరాటే వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ రక్షణతో పాటు వ్యక్తిగత వికాసం, మానసిక పరిపూర్ణత సిద్ధిస్తాయన్నారు. కరాటే కేవలం పోరాటం కాదని, ఆయుధాలు లేకుండా కేవలం శరీర బలంతో ఆత్మ రక్షణ చేసుకోవడం, శారీరక దృఢత్వం , క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మానసిక ఏకాగ్రతను పెంచే ఒక అద్భుతమైన విద్యా అని వారు ఈ సందర్భంగా చెప్పారు.

## ఇంధన సరఫరాపై అదనపు కలెక్టర్ సమీక్ష

**మేడ్చల్ , హైదరాబాద్ ఏప్రిల్ 27:**

మేడ్చల్మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి . విజయేందర్ రెడ్డి గారి అధ్యక్షతన ఇంధన సరఫరాపై ఆయిల్ కంపెనీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.
**ముఖ్యాంశాలు**:
పానిక్ కొనుగోళ్ల వల్ల అమ్మకాలు రెట్టింపు అయ్యాయి. కొన్ని బంకుల్లో తాత్కాలిక కొరత ఏర్పడింది. IOCL, BPCL, HPCL సంస్థలు సరఫరా పెంచాయి. డిపోలు అర్ధరాత్రి 12 వరకు పనిచేస్తున్నాయి. నేటి సాయంత్రానికి 8090% బంకులకు స్టాక్ చేరుతుంది. మిగతావి రేపటి ఉదయానికి పూర్తవుతాయి. జిల్లాలో తగినంత నిల్వలు ఉన్నాయని, ప్రజలు పానిక్ కొనుగోళ్లు చేయవద్దని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. బంకుల వద్ద రద్దీ నియంత్రణకు పోలీసుల సహకారం తీసుకుంటామని తెలిపారు.
12 రోజుల్లో పరిస్థితి సాధారణ స్థితికి వస్తుందని అధికారులు తెలిపారు.



## మేడ్చల్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC)ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ ఏప్రిల్ 27 (వెలుతురు):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సోమవారం మేడ్చల్ పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, వైద్య సేవలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడతూ ప్రతిరోజూ ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు, మెడిసిన్ స్టోరేజ్ ఏరియాను తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడ ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు. ముఖ్యంగా ట్యాబ్లెట్ల ఎక్స్‌పైరీ డేట్లను (గడువు ముగిసే తేదీలను) స్వయంగా తనిఖీ చేసి, నాణ్యమైన మందులు మాత్రమే పంపిణీ చేయాలని స్పష్టం చేశారు, ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి వారికి కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మరియు సిబ్బందికి ఉపయోగపడే విధంగా అదనపు వాష్‌రూమ్ (Washroom) సౌకర్యం కల్పించాలని సిబ్బంది కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రతిపాదనలు పంపాలని, త్వరలోనే వాష్‌రూమ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డిప్యూటీ తహసీల్దార్ అనూష, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మహిళల భద్రతే అభివృద్ధికి పునాది

- ఐసీసీసీ వేదికగా మహిళలు, పిల్లల రక్షణపై స్పష్టమైన సందేశం
- భద్రత ఉన్న దేశాల్లోనే వేగంగా అభివృద్ధి జరుగుతుందని వ్యాఖ్య
- స్వాతంత్ర్యం వెంటనే మహిళలకు ఓటు హక్కు ఇచ్చిన దేశం భారత్ అని గుర్తింపు
- నెహ్రూ కాలం నుంచే మహిళలకు సమాన హక్కుల కల్పనపై ప్రస్తావన
- షీ టీమ్స్, స్టాండ్ విత్ హర్, స్పందనతో మహిళలకు భరోసా
- స్వయం సహాయక సంఘాలకు భారీ రుణాలు, ఆర్థిక సాధికారతపై దృష్టి
- ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు ఆర్థిక ఉపశమనం
- డ్రగ్స్‌పై ఈగల్ ఫోర్స్‌తో కఠిన చర్యలు
- పాఠశాల స్థాయి నుంచే డ్రగ్స్ అవగాహన అవసరం
- మహిళల భద్రతను తెలంగాణకు గుర్తింపుగా తీర్చిదిద్దే లక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ , ఏప్రిల్ 27 (వెలుతురు ):**



మహిళలు, పిల్లల భద్రతే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి Anumula Revanth Reddy స్పష్టం చేశారు. ఐసీసీసీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, అభివృద్ధి చెందిన దేశాలు మహిళల రక్షణను ప్రభుత్వాల ప్రధాన బాధ్యతగా తీసుకుంటాయని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులకు భద్రత కల్పించే దేశాల్లోనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని అన్నారు. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన వెంటనే మహిళలకు ఓటు హక్కు కల్పించడం గొప్ప నిర్ణయమని సీఎం గుర్తుచేశారు. ఇతర దేశాలతో పోలిస్తే ఇది ముందడుగు అని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలను సమాన భాగస్వాములుగా చూడాలని తొలి ప్రధాని Jawaharlal Nehru తీసుకున్న నిర్ణయాలను ఆయన ప్రస్తావించారు. మహిళలకు ఉన్నత పదవుల్లో అవకాశాలు కల్పించడం, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇవ్వడం వంటి అంశాల్లో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందని సీఎం తెలిపారు. షీ టీమ్స్ ద్వారా వేధింపులను అరికడుతూ, "స్టాండ్ విత్ హర్" కార్యక్రమంతో బాధితులకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. అలాగే "స్పందన" పేరుతో 24 గంటల సేవలు అందిస్తూ మహిళలకు తక్షణ సహాయం, మానసిక భరోసా కల్పిస్తున్నామని వివరించారు. సమస్య వచ్చిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే నివారించడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరుతో కేటాయించడం ద్వారా కుటుంబాల్లో మహిళల స్థానం బలోపేతం చేస్తున్నామని చెప్పారు. 67 లక్షల స్వయం సహాయక సంఘాలకు రూ.60 వేల కోట్ల బ్యాంకు రుణాలు అందజేశామని వెల్లడించారు. అదేవిధంగా కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు పెద్ద ఉపశమనం కలిగించిందని సీఎం అన్నారు. 28 నెలల్లో ఇందుకోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేసినప్పటికీ, మహిళలు అదే స్థాయిలో ఆర్థికంగా లాభపడ్డారని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాలకు బస్సులు కొనిచ్చి ఆర్టీసీకి లీజు ఇచ్చినట్టు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు వంటి రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచుతున్నామని చెప్పారు.
విద్యా రంగంలో కూడా మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల యూనిఫామ్‌ల తయారీ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించినట్టు చెప్పారు. హైటెక్ సిటీ సమీపంలో మహిళా శక్తి స్టాల్స్ ఏర్పాటు చేసి, ఈకామర్స్ సంస్థలతో ఒప్పందాల ద్వారా మహిళల ఉత్పత్తులకు మార్కెట్ కల్పిస్తున్నామని పేర్కొన్నారు. డ్రగ్స్ సమస్యపై సీఎం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వల్ల యువత దారి తప్పుతోందని, మహిళలు, పిల్లలపై నేరాలకు ఇది ప్రధాన కారణమవుతోందని అన్నారు. ఈ సమస్యను అరికట్టేందుకు ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎవరైనా పెద్దలు, ప్రజాప్రతినిధులు, సెలబ్రిటీలు అయినా చట్టం ముందు సమానమని హెచ్చరించారు. డ్రగ్స్ నియంత్రణలో సమాజం మొత్తం బాధ్యత వహించాలని సీఎం పిలుపునిచ్చారు. పీస్ కమిటీలను విస్తరించి, పాఠశాల స్థాయిలోనే డ్రగ్స్‌పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన వారికి పునరావాస కేంద్రాలను పెంచుతున్నామని తెలిపారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7231/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com


GOVERNMENT OF TELANGANA
గవర్నర్ కోటాలో
ఎమ్మెల్సీలుగా (MLC) నియమితులైన
ప్రొఫెసర్ కోదండరామ్ గారికి &
మహమ్మద్ అజారుద్దీన్ గారికి
హృదయపూర్వక
శుభాకాంక్షలు
శ్రీ హర్కర వేణుగోపాల్ రావు
ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ & పబ్లిక్ రిలేషన్స్) తెలంగాణ ప్రభుత్వం